ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 81 పేజీలు: 12 వెల: 6.50

అంబర్ కోటను సందర్శించిన జెడి వాన్స్ ఫ్యామిలీ

పార్లమెంటే సుప్రీం: ధన్‌ఖడ్ వ్యాఖ్యల దుమారం

9లో



# కాశ్మీర్‌లో పర్యాటకులపై 'ఉగ్ర' దాడి

## అనంత్‌నాగ్ జిల్లా పహల్‌గాంవ్‌లో 27 మందిమృతి మరో 20 మందికి గాయాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 22 :** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు.. ప్రముఖ టూరిస్ట్ స్పాట్ పహల్‌గాంవ్ పర్యాటకులను టార్గెట్ చేస్తూ కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 27 మందికిపైగా చనిపోయారు.మరో 20 మందిపరిస్థితి విషమంగా ఉంది. జమ్ముకాశ్మీర్‌లో ఇటీవలికాలంలో జరిగిన అతిపెద్ద ఉగ్రకాల్పుల ఘటన ఇదేనని సిఎం ఓమర్ అబ్దుల్లా అన్నారు. ఈసంఖ్య మరింతగాపెరగవచ్చని అంచనా. మృతుల్లో ఒడిశా, కర్ణాటకనుంచి వచ్చిన యాత్రీకులు కూడా ఉన్నారు. అంతేకాకుండా అమర్‌నాథ్ యాత్ర కావడంతో దేశంలోని పలు రాష్ట్రాలనుంచి వచ్చిన యాత్రీకులున్నారు. ఒడిశా, తమిళనాడు, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వచ్చిన యాత్రీకులు బైసారన్‌ప్రాంతంలో ఉన్నట్లు అంచనా. మరో 20 మందికి పైగా గాయాలయ్యాయి. మొత్తం 27మంది మృతి చెందారని తెలుస్తోంది. గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మిని స్విట్జర్లాండ్‌గా పేర్కొంటున్న పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని ఉగ్రమూకలు లక్ష్యంచేసుకున్నాయి. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి భారీగా భద్రతా బలగాలు చేరుకున్నాయి. కాల్పులు జరిపిన ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలప్రాంతంలో బైసరన్‌ప్రాంతంలో ఉన్న సుమారు 40 మంది పర్యాటకులను అటవీ ప్రాంతంనుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. ఆ తర్వాత విచక్షణరారహితంగా >>2



మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు వేంకటేశ్వరస్వామి ప్రతిమను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# అమిత్‌షాతో చంద్రబాబు భేటీ

## బిజెపి రాజ్యసభ సీటు తమిళనాడు అన్నామలైకి ఖరారు?

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సమగ్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉందని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి రాష్ట్రం చేపట్టిన ప్రతి కార్యచరణకు కేంద్రం మద్దతుగా నిలుస్తోందన్నారు.విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన చంద్రబాబు మంగళవారం ఢిల్లీలో పర్యటించారు.కేంద్ర అంతరంగిక (హోమ్) శాఖ మంత్రి అమిత్‌షాను ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు అమిత్‌షా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంటకుపైగానే అమిత్ షాతో చంద్రబాబు మాట్లాడారు. >>2

# కసిరెడ్డిపై సిట్ విచారణ పూర్తి

## రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరచనున్న సిట్



**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిపై సిట్ విచారణ ముగిసింది.సిట్ కార్యాలయంలో దాదాపు 12 గంటల పాటు విచారణ సాగింది. ఈ కేసుకు సంబంధించి సిట్ సేకరించిన ఆధారాలను చూపించి రాజ్ కసరెడ్డిని అధికారులు ప్రశ్నించారు. కొన్ని అంశాలు తనకు తెలియదని, సంబంధం లేదని కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి నుంచి సిట్ బృందం కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం రాజ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కసిరెడ్డిని విజయవాడకోర్టులో సిట్‌అధికారులు హాజరు పర్చనున్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ >>2

# నేడు టెన్త్ ఫలితాలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను నేడు ఉదయం విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. టెన్త్ రెగ్యులర్‌తో పాటు సార్వత్రిక విద్యాపీఠం పది, ఇంటర్మీడియట్ ఫలితాలు కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇక, ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 6.19 లక్షల మంది విద్యార్థులు >>2

# సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టు



**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ హయాంలో ముంబయి నటిపై నమోదైన అక్రమ కేసులో సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులును సిఐడీ పోలీసులు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో అరెస్ట్ చేశారు. జగన్ హయాంలో పిఎస్సార్ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. జగన్‌కు ఆయన అత్యంత సన్నిహితుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న ఆంజనేయులును హైదరాబాద్ నుంచి ఎపి సిఐడి కార్యాలయానికి తరలించారు. ముంబయి నటి కేసులో ఆయన్ను సిఐడి పూర్తి స్థాయిలో విచారించనుంది.
పిఎస్ఆర్‌తో పాటు పలు కీలకపత్రాలను సిఐడి పోలీసులు వెంట తీసుకొచ్చారు. ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న కేఆర్ సూర్యనారాయణను తుపాకితో బెదిరించారని పిఎస్ఆర్ ఆంజనేయులుపై గుంటూరు సిఐడి పిఎస్‌లో మరో కేసు నమోదయ్యింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని పిఎస్ఆర్ ఇంటి వద్ద సోమవారం సిఐడి పోలీసులు పరిశీలించారు. దీన్ని గమనించిన పిఎస్ఆర్ బేగంపేటలోని ఆయన >>2

# డిస్కంల ఆర్థిక పరిపుష్టికి సంస్కరణలు తప్పనిసరి

## కేంద్ర విద్యుత్‌మంత్రి శ్రీపాద యశోనాయిక్



మంగళవారం విజయవాడలో జరిగిన నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రమంత్రి శ్రీపాద యశో నాయిక్

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్లో విద్యుత్ రంగ సంస్కరణలపై వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్‌శాఖ మంత్రుల నాలుగవ సమావేశం మంగళవారం విజయవాడలోని ఓ సభా ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయిక్ అధ్యక్షత వహించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విద్యుత్ శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, సుస్థిరాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగంలో కీలక సంస్కరణల అమలుకు నాంది పలికినట్లు స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయిక్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక స్థితి, యాజమాన్య, నిర్వహణ సమస్యలను అధిగమించడానికి సమన్వయంతో సంస్కరణలు చేపట్టడం ఆవశ్యకమని అన్నారు. దీనికోసం రెగ్యులేటరీ సంస్కరణలు, రుణ పునః రూపకల్పన, పునరుత్పాదక విద్యుత్‌ఇంటిగ్రేషన్, విద్యుత్ స్టోరేజి పరిష్కారాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ >>2

# ద్వితీయ విఘ్నం అధిగమించిన ఇస్రో

## అంతరిక్షంలో రెండోసారి ఉపగ్రహాల అనుసంధానం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** అంతరిక్షంలో రెండోసారి స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం విజయవంతంగా పూర్తయింది. ఇస్రో శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి ఈ ఉపగ్రహాలను ఒకచోటికి చేర్చారు. గతంలో ఇటువంటి డాకింగ్, అన్‌డాకింగ్ ప్రక్రియను సక్సెస్ చేసిన శాస్త్రవేత్తలు మళ్లీ కార్యక్రమాన్ని చేపట్టారు. పవర్ ట్రాన్స్‌ఫర్ కూడా ఈ ప్రక్రియలో విజయవంతంగా నిర్వహించారు. రెండవ ప్రదర్శన అనంతరం కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలను, ప్రత్యేకించి ఛైర్మన్ వి.నారాయణన్‌ను అభినందించారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా డిసెంబర్ 30న రెండు స్పేడెక్స్ జంట ఉపగ్రహాలను ప్రయోగించిన ఇస్రో వాటిని కొంచెం దూరంగా విడిచిపెట్టి అనంతరం దగ్గరకుచేర్చే ప్రక్రియ అనుసంధానాన్ని విజయవంతం చేసింది.
జనవరి 16న ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఆ తర్వాత మార్చి 13న దగ్గరగా ఉన్న ఉపగ్రహాలను మళ్లీ దూరం జరిపారు. ప్రస్తుతం రాబోయే రెండు వారాల్లో మరిన్ని కీలక ప్రయోగాలను భూకేంద్రాల నుంచి చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కేంద్ర యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్స్ డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

# విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళిక

## హోం మంత్రి అనిత ఆదేశాలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** వడదెబ్బ కారణంగా ఏ ఒక్క ప్రాణం పోకూడదు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్లే ఎపికి విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్షను నిర్వహించారు. వడగాల్పులు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై ఈ సమీక్షలో హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ వాతావరణ మార్పులకు తగ్గట్లు అధికార యంత్రాంగంసంసిద్ధంగా ఉండాలి. ప్రణాళికతో సమయం నిర్దేశించుకుని ముందు కెళ్లాలి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా ఉండే అవకాశంఉంది. గతేడాది నంద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నట్లు సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ మంత్రికి తెలిపారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళుతున్నట్లు సిడిఎంఎ డైరెక్టర్ సంపత్‌తెలిపారు,.రాబోయే రోజుల్లో




వడగాల్పులకు గల అవకాశాలపై హోంమంత్రి ఆరాతీసారు.సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు తెలిపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పాఠశాలల్లో నీటితో పాటు, ఎన్జీవో,విరాళాల ద్వారా మజ్జిగ పంపిణీకి ఏర్పాటు చేశామన్నారు. వడగాల్పుల ద్వారా వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం 5,145 పడకలను, 768 అంబులెన్సులు, సిద్ధం >>2




మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌తో చంద్రబాబు భేటీ దృశ్యం

# కేంద్ర న్యాయశాఖ మంత్రితో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. కర్నూలులో ఏపీ హైకోర్టు అంశంపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో అమరావతి రాజధానిని అత్యాధునీకంగా అభివృద్ధి చేసే క్రమంలో నూతన హైకోర్టు భవనాల నిర్మాణం, డిజైనింగ్ తదితరంశాలపై సీఎం, కేంద్రమంత్రి మధ్య ప్రస్తావనకు వచ్చింది. కర్నూలు ప్రాంతంలో న్యాయవిశ్వవిద్యాలయం గురించి చర్చించారు. ఈ సందర్భంలోనే ఒక ఆస్తికర సంఘటన చోటు చేసుకుంది. కేంద్ర మంత్రి ఇంటి లోపల హాల్‌లో అందమైన సైకిల్ బొమ్మను ఎంపీ అప్పలనాయుడు గమనించారు. ఈ సమయంలో తమ తెలుగుదేశం పార్టీ సింబల్‌ను చూసి సంతోషంతో, చంద్రబాబు సమక్షంలోనే మంత్రితో ఉల్లాసంగా ఈ విధంగా అన్నారు, "సార్, మీ ఇంటి హాల్‌లో మా పార్టీ సింబల్ అయిన సైకిల్ బొమ్మ పెట్టుకున్నం దుకు ధన్యవాదాలు!" అని సరదాగా వ్యాఖ్యానించి అందరినీ నవ్వించారు. అప్పుడు రామ్మోహన్ నాయుడు ఒక ఆసక్తికరమైన విషయం వెల్లడించారు. "అప్పలనాయుడు, మీకు తెలుసా? మేఘవాల్ ఒకప్పుడు పార్లమెంటుకు సైకిల్‌పైనే వెళ్లే వారు!" అని చెప్పారు. ఈ మాట వినగానే సీఎం చంద్రబాబు ఎంపీ అప్పలనాయుడు పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. "అవును, మీరు చెప్పింది నిజమే! మన అప్పలనాయుడు కూడా తన ప్రమాణ స్వీకారం రోజు నుంచి ఈ రోజు వరకు సైకిల్‌పైనే పార్లమెంటుకు వెళ్తున్నారు. కాలుష్య నియంత్రణ గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందనీయం. అప్పలనాయుడు ఒక నిజమైన సమాజ సేవకుడు!" అని ప్రశంసించారు. ఈ మాటలు అక్కడున్న వారందరినీ ఆలోచింపజేశాయి. మే 2న ప్రధాని మోడీ అమరావతి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అమిత్ షాతో చంద్రబాబు చర్చించనున్నారు.

## కేంద్ర జల్‌శక్తి మంత్రితో చంద్రబాబు చర్చలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో సిఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. అట్లాంటా నుంచి ఢిల్లీ సోమవారం అర్థరాత్రి కుటుంబసభ్యులతో కలిసి ఆయన ఢిల్లీ చేరుకున్నారు. రాత్రి ఆయన కుటుంబసభ్యులతో కలిసి తమకు కేటాయించిన నివాసంలో బసచేసారు. మంగళవారం ఉదయం నుంచి రాష్ట్ర సమస్యలపై పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఢిల్లీలలో తొలుత కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ క్రమంలో బనకచర్ల, పోలవరం ప్రాజెక్టులపై చర్చించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణాలవలన రాష్ట్రంలో అన్ని ప్రాంతా లకు సాగు, మంచినీరు సమస్య తీరుతుందని చంద్రబాబుకేంద్రమంత్రి పాటిల్‌కి వివరించారు.

# కసిరెడ్డిపై సిట్ విచారణ పూర్తి

>> కసిరెడ్డి కీలక సూత్రధారిగా సిట్ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలుమార్లు రాజ్‌కు నోటీసులు ఇచ్చినప్పటికీ దుమ్మాకొట్టేశారు. సిట్ అధికారులకు సహకరించకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో అతడిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిన్న శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కసిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈరోజు తెల్లవారుజామున నాలుగు గంటల వరకు కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. మద్యం కుంభకోణానికి సంబంధించి వివిధ రూపాల్లో రాజ్‌ను విచారించారు. విచారణలో భాగంగా సాంకేతికపరమైన అంశాలతో పాటు మద్యం లావాదేవీలపై కూడా, డిస్టర్లీ కంపెనీలకు అనుమతులు ఏ విధంగా ఇచ్చారు అనే దానిపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు. కొన్ని మంతనాలు చేసినట్టు కసిరెడ్డి ఒప్పుకున్నప్పటికీ మరికొన్నింటిలో తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొంత మంది నుంచి సేకరించిన స్టేట్‌మెంట్ల ఆధారంగా మరికొన్ని ప్రశ్నలు సంధించినప్పటికీ కసిరెడ్డి తనకు తెలియదు అనే సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మరోసారి ఈరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో విడతగా విచారణ జరిపారు. పదే పదే అనేక అంశాలు ప్రస్తావించినప్పటికీ కూడా కసిరెడ్డి పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు.

# మరో 3వేలు పెరిగిన పసిడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** భారత్‌లో బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇదంతా ట్రంప్ సుంకాల ప్రభావమేనని తెలుస్తోంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లు సవరణ ఫలితాలు కూడా బులియన్‌పై ప్రభావంచూపుతున్నాయి. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులన్నింటినీ విత్‌డ్రాచేసి బులియన్‌పైనే పెడుతుండటంతో ఒక్కసారిగా ధరలు పెరిగాయి. సోమవారం సాయంత్రం దేశ చరిత్రలో తొలిసారి లక్ష రూపాయలు దాటిన పదిగ్రాముల మేలిమి పసిడిధరలు తాజాగా మరో మూడువేలు పెరిగింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి రూ.1.03,016కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్స్ బంగారంధర 31.10 గ్రాములు బరువున్న బంగారం 3467 డాలర్లకు చేరింది. ఇక మల్టీకమోడిటీ ఎక్స్ఛేంజిలో కూడా పదిగ్రాముల పసిడి ధర లక్షరూపాయలకు చేరువయింది. నాలుగోట్రేడింగ్ సెషన్‌లోకూడా పసిడిధర పెరిగింది. జూన్‌నెల కాంట్రాక్టుధర మంగళవారం ఇంట్రాడేలో రూ.1899 పెరిగి రూ.99,178కి చేరుకున్నది. ఆ తర్వాత రూ.98,880కితగ్గింది. ఆగస్టు కాంట్రాక్టుధర రూ.99,800వద్దకొనసాగుతుండగా అక్టోబరు కాంట్రాక్టు గోల్డ్ మాత్రం ఏకంగా రూ.3వేలు పెరిగి లక్ష మార్కును దాటేసింది. పదిగ్రాముల 24 కేరట్ల బంగారంపై 3 వేలు పెరిగితే 22 కేరట్ల బంగారంపై 2750వరకూ పెరిగింది. సహజంగా అక్షయతృతీయకు ఎంతోకొంత బంగారం కొనుగోలు చేయడం ఆనవాయితీ. కానీ బంగారంధరలు రికార్డుస్థాయికి పెరగడంతో బయ్యర్లు వెనకడుగువేస్తున్నారు. బంగారం వర్తకుల్లోకూడా ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కొనుగోళ్లు తగ్గే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఒకవేళ ఇదేస్థాయిలో ధరలు కొనసాగితే ఆమేర అమ్మకాలపై కొంతమేర ప్రభావంపడే అవకాశం ఉందని నిపుణుల అంచనా. వడ్డీరేట్లసవరణ వల్లనేకాకుండా ఇటీవలే ఫెడ్‌రిజర్వు జెరోమ్‌పావెల్ ట్రంప్ విధిస్తున్న సుంకాలపై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. ఈ సుంకాల విధింపు, ట్రేడ్‌వార్‌లు అమెరికా ఆర్థికవ్యవస్థ పతనానికి దారితీస్తా యని, భవిష్యత్తులో మరింత చిక్కులను ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారుకూడా. భవిష్యత్తులో మరింతగాపెట్టుబడులు విత్‌డ్రా అవుతాయని, దీనివల్ల అనేక పరిశ్రమలు కూడా దారిమళ్లే ప్రమాదం లేకపోలేదని కూడా అమెరికాకు హెచ్చరికలుజారీచేసారు. దీనితో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల భద్రతకోసం అమెరికా పెట్టుబడులన్నింటినీ ఇతర మార్గాలకు మళ్లించారు. వీటిలో సురక్షిత మార్గంగా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. అందువల్లనే భారీ పెట్టుబడులు రావడంతో పసిడిధరలు కూడా చరిత్రలోనే కనీవినీ ఎరుగని స్థాయికి పెరిగిపోయాయి.


కాల్పులు జరిగిన ప్రాంతంలో భర్త మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య

# పర్యాటకులపై 'ఉగ్ర' దాడి

>> కాల్పులు జరిపారు. పహల్‌గామ్‌లో అమర్‌నాథ్ యాత్రికుల బేస్ క్యాంప్ ఉంటుంది. ఇప్పటికే అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యింది. ఇదే సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడం తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డ ఓ మహిళా టూరిస్ట్ సమాచారం ఇవ్వడంతో కాల్పుల ఘటన గురించి అధికారులకు సమాచారంఅందింది. ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకు లతో పాటు స్థానికులకు కూడా గాయాలైనట్టు తెలుస్తోంది. అయితే ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. జమ్ముకశ్మీర్ లోని కొన్ని ప్రాంతాల్లో అసలు ఉగ్రవాదుల జాడ ఉండదు. పహల్‌గాంవ్ కూడా అందులో ఒకటి. ఇక్కడికి దేశ విదేశాల నుంచి టూరిస్టులు తరలివస్తుంటారు. మార్చిలో భారీగా మంచు కురియడంతో ఆ ప్రాంతానికికి భారీగా టూరిస్టులు తరలివచ్చారు. ట్రెక్కింగ్ వెళ్లిన టూరిస్టు లను టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. పహల్గాం ఆసుపత్రిలో తొమ్మిది మంది బాధితులు చేరారు. 38 రోజులపాటు కొనసాగే అమర్‌నాథ్‌యాత్ర జులై 3నుంచి ప్రారంభం కానున్నది. దేశవ్యాప్తంగా లక్షలమంది యాత్రీకులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కిలోమీటర్లమేర ఉండదా 14కిలోమీటర్లు మార్గం గండేర్బాల్ జిల్లామీదుగానే ఉంటుంది. ఈ క్రమంలోనే పర్యాటకులపై ఉగ్రవాదులు దాడికి దిగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కాల్పుల శబ్దాలు వినిపించడంతో వెంటనే భద్రతా బలగాలు ఆప్రాంతానికి చేరుకున్నాయి. గాయపడిన వారిని హెలికాప్టర్‌ద్వారా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు విదేశీయులుకూడా ఉన్నారు. పహల్‌గాంవ్ సంఘటనపై ప్రధానిమోడీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. అందుకు భారీ మూల్యం తప్పదని, ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా తీవ్రంగా అణిచివేస్తామని ప్రకటించారు. నిందితులను చట్టంముందుకు తీసుకురాక తప్పదని చెప్పారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే శ్రీనగర్‌కువెళ్లి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించడంతో అమిత్‌షా ప్రత్యేక విమానంలో శ్రీనగర్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ ఈ ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులను ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. అమాయక పౌరులను టార్గెట్‌గా చేసుకుని వారిపై కాల్పులు జరపడం ఎంతమాత్రం తగదని యాత్రీకులే లక్ష్యంగా దాడులుచేయడం క్షమించరాని నేరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢసంతాపం తెలిపారు. జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెంటనే సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని అక్కడి అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఇదిలా ఉంటే కర్ణాటక ప్రభుత్వం ఒక పోలీస్ అధికారుల బృందాన్ని పహల్‌గాంవ్‌కు పంపించి కాల్పుల్లో మృతిచెందిన కర్ణాటక యాత్రీకులను తీసుకువచ్చేందుకు పంపించింది. లోక్‌సభలో విపక్షనేత రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీతోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలు కూడా ఈ కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండించారు.

# అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

>> వచ్చే నెల2న ప్రధాని ఎపి రాజధాని అమరావతికి రానున్న నేపథ్యంలో చేస్తున్న ముమ్మర ఏర్పాట్లు, బందోబస్తు, అవసరాన్ని రోడ్‌షోకు సంబంధించిన అంశాలు వివరించారు. ఎపి నుంచి రాజ్యసభకు జరగనున్న ఎన్నికలల్లో ఎన్‌డిఎ కూటమి తరపున బిజెపి అభ్యర్థిని నిలబెట్టే అంశంపై కుడా అమిత్‌షా చంద్రబాబుతో మాట్లాడినట్లు సమాచారం తమిళనాడుకు చెందిన అన్నామలైను ఎపి నుంచి అసెంబ్లీకి పోటీ పెట్టాలనే అంశంపై సిఎం, అమిత్‌షా మధ్య కీలక చర్చ వచ్చిందంటున్నారు. ఇందుకు కూటమి సమిష్టి నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి వారు వచ్చారంటున్నారు. అమిత్‌షాతో సిఎం చంద్రబాబు ఎపి అభివృద్ధికి ఎన్నికల్లో నిర్దేశించిన 10 సూత్రాలకు అనుగుణంగా అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలకు సహకారం విభజన హామీలకు అనుగుణంగా నిధుల విడుదల, అమరావతికి మరిన్ని నిధుల విడుదల చేయడం ద్వారా నిర్మాణానికి అండ. అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పోలవరానికి నిధులు కేటాయింపు తదితరంశాలపై వినతిపత్రం ఇచ్చారంటున్నారు. అమిత్‌షా నుంచి సిఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. ఆయనకు శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికగా అందజేసారు అనంతరం మీడియాతో సిఎం చంద్రబాబు మాట్లాడారు.. రాజధాని నగరం అమరావతి, పోలవరం ప్రాజెక్ట్. విశాఖ స్టీల్స్ తదితరంశాల్లో కేంద్రం మంచి సాయం అందిస్తుందన్నారు. ఇక తాజా ఆర్థిక ప్రణాళికలోను ఎపికి భారీగానే నిధులు కేటాయించారు. వికసిత్ భారత్ 2047 గమ్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2025-26 బడ్జెట్, ఎపికి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు. ఇప్పటికే ప్రపంచమంతా మన దేశం వైపు చూస్తోందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపికి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ఏఐ, గ్రీన్ ఎనర్జీ వంటి వినూత్నమైన పాలసీలతో మోడీ ప్రభుత్వం ముందుకెళుతోంది. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని తెలుగుకవి గురజాడ అప్పారావు చెప్పిన సూక్తిని బడ్జెట్ తొలి వ్యాఖ్యాల్లో ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అమరావతికి ఈ ఏడాదిలోనే రూ. 15 వేల కోట్లు కేటాయించబోతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇచ్చి కేంద్రం ఆదుకుంటుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు ప్రకటించిన కేంద్రం ఈ బడ్జెట్‌లో రూ. 5,936 కోట్లు కేటాయించింది. విశాఖ స్టీల్‌ను ఆదుకునేందుకు బడ్జెట్‌కు ముందే కేంద్రం రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఈ బడ్జెట్ లో రూ. 3,295 కోట్లు కేటాయించారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, విశాఖచెన్నై కారిడార్ కు రూ.285 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు ప్రకటించారు. గత విధ్వంస పాలనతో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కుపోయింది. విభజనతోనే కాదు... గత ప్రభుత్వ విధ్వంసంతో ఎపి దెబ్బతింది. సంపద దోచుకునేవాళ్లు కాదు... పంచేవాళ్లు కావాలి. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాము. 10నెలల్లో దగ్గర రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళుతున్నాము. దావోస్ పర్యటన విజయవంతమైంది. పలు అంతర్జాతీయ పరిశ్రమలు ఎపికి రాబోతున్నాయి. ఉద్యో, ఉపాధి కల్పన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ప్రజలకు అందిస్తున్నాము. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, అగ్రికల్చర్, జీరో పావర్టీ, ఎంఎస్‌ఎంఇల విషయంలో కేంద్రం ఆలోచనలకు తగ్గట్టు ఎపి అనుసరిస్తోంది. కొందరు రాజకీయ లబ్ధి కోసం బడ్జెట్‌లో ఎపికి చేసిన కేటాయింపులపై విమర్శలు చేస్తున్నారు. బడ్జెట్‌లో ఎపి పేరు ప్రస్తావనపై మాట్లాడుతున్నారు. కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించి ఆదుకోవడం ముఖ్యం కానీ ప్రతిసారీ పేరు చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్రం ఇచ్చే చేయూతతో దేశంలోనే ఎపిని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఢిల్లీ మన రాజధాని. మనందరి ఆత్మ గౌరవం. మన దేశానికి వచ్చే విదేశీయులు ముందుగా వచ్చేది ఢిల్లీకే. గత పదేళ్లుగా పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రపంచంలోనే అత్యధిక వెదర్ పొల్యూషన్, పొలిటికల్ పొల్యూషన్ ఢిల్లీలోనే ఉంది. చేసిన పనులు ఫలితాలు ఇవ్వకపోవడంతో కేజ్రీవాల్ ఏవేవో చెప్పి ప్రజల్ని పొల్యూట్ చేయాలని చూస్తున్నారు. ఢిల్లీ గల్లీల్లో మురికినీరు, మంచినీరు కలిసిపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారు. ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తోంది. యమునా నది మొత్తంగా కలుషితమైంది. వాయు కాలుష్యం అయితే భరించలేని స్థితిలో ఉంది. ఢిల్లీకి ఎవరూ వచ్చేందుకు ఇష్టపడటం లేదు. బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కనుక ప్రజలు ఆవ్‌ఆద్మీకి అధికారం అందించారన్నారు. ప్రధాని మోడీ సహకారంతో ఈ నగరం అత్యంత అభివృద్ధి సాధిస్తుందన్నారుజ సీఎం చంద్రబాబు అన్నారు. రెండు నెలల బిజెపి పాలనలో ఢిల్లీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటుకంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి ఎంపీలు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాలు

>> హాజరయ్యారు. విద్యార్థులు తమ ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. అలాగే మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009 ద్వారా కూడా తెలుసుకోవచ్చు. దీనికోసం ముందుగా ఈ నెంబర్ మీ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి. వాట్సాప్ ఓపెన్ చేసి ఈ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపించాలి. వెంటనే మీకు సర్వీసెస్ ఎంపిక చేసుకోమని వస్తుంది. అందులో ఎడ్యుకేషన్ సర్వీసెస్ క్లిక్ చేస్తే పదో తరగతి ఫలితాల లింక్ కన్పిస్తుంది. ఇది క్లిక్ చేసి మీ పుట్టిన తేదీ, హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే, ఫలితాలు పీడీఎఫ్ రూపంలో వస్తాయి.

## వారం - వర్జ్యం

తేది : 23-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.దశమి సా.4.37
ధనిష్ఠ మ.12.03
వర్జ్యం సా.6.52-8.22
దు.ఉ.11.41-మ.12.31
శుభసమయం : ఉ.9.30-10.15,సా.5.00-6.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాంచారం అందుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృషభం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురువుతాయి.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకాలు పెడతాయి. ఋణబాధలు తప్పవు. శుభవార్తలు వింటారు.

**సింహం:** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కారించు కుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**కన్య:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**తుల:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** ఆర్థిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. మిత్రులని కలిసి కీలక సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మకరం:** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. జీవితభాగస్వామి నుండి ధన లాభం పొందుతారు.

**కుంభం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు.

**మీనం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణా లలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ముందస్తు ప్రణాళిక

>> చేయడమే కాకుండా వైద్యులకు తగు శిక్షణనిచ్చి అప్రమత్తంగా ఉంచినట్లు వైద్యశాఖ అధికారి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 నగరాలలో వడగాల్పుల అప్రమత్తత దిశగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. వడాల్పులతో మృతి చెందిన వారికి రూ.4 లక్షల పరిహారంముందస్తు వర్షాలు వస్తే జలవనరుల శాఖ అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి అనిత. ప్రజా క్షేమం కోసం అధికారులంతా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో డ్రైనేజ్ వ్యవస్థ, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టకపోవడమే విపత్తులకు కారణమన్నారు. గ్రామస్థాయిలో ఆపదమిత్రలను సంసిద్ధంగా ఉంచాలని ఎస్టీఆర్‌ఎఫ్, ఫైర్ విభాగానికి ఆదేశాలు జారీచేశారు. ప్రమాదాలు సంభవించినపుడు గోల్డెన్ అవర్‌లో వీలైనన్ని ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రాణాలు కాపాడడం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టే ఫైర్, ఎస్డీఆర్‌ఎఫ్ విభాగాలకు ఆర్థిక సాయం పెంపుపై చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి, ఏపీఎస్డీఎంఏ ఎండీ రోణంకి కూర్మనాథ్, కార్మిక శాఖ అడిషనల్ సెక్రటరీ గంధం చంద్రుడు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ (సీడీఎంఏ) పి.సంపత్, అగ్నిమాపక సంస్థ ఆర్‌ఎఫ్‌ఓ జిలాని, ఏపీఎస్డీఆర్‌ఎఫ్ ఐజీ రాజకుమారి, ఎన్టీఆర్ కమిషనరేట్ డిసిపి కెజివి సరిత, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్పొరేషన్ ఇడి నాగరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

**టిడిపి ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదు**

టిడిపి ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. తాము కూడా చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నామని అప్పుడు కూడా తమపై కేసులు నమోదయ్యాయని చెప్పారు. తమవల్ల ఏ ఆఫీసర్ కూడా ఇబ్బంది పడిన పరిస్థితి లేదన్నారు. తప్పుడు పనులు చేయడం వల్ల అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్‌ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. తప్పుచేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. గతప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రితో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందే. గత ప్రభుత్వంలో తప్పుచేసిన వారి పట్ల చట్టపరంగానే వెళ్తున్నాం. వారి సర్కార్‌లో పనిచేసిన ఆఫీసర్‌ల అరెస్ట్‌లపై వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మివంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారు టిడిపి సర్కార్‌లో పనిచేసిన అధికారులు ఏనాడూ ఇబ్బంది పడలేదని అనిత వివరించారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారేకానీ అధికారుల అరెస్ట్ జరగలేదని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా జనంలోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞాపన మేరకే డోర్ డెలివరీ హత్య కేసులో పునర్ విచారణ జరుగుతోందని అనిత స్పష్టం చేశారు.

# సంస్కరణలు తప్పనిసరి

>> కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా టారిఫ్‌ల సమీక్ష తోపాటు ఎపిటిఇఎల్ లాంటి సంస్థలను శక్తివంతం చేయడం, టారిఫ్ ఆర్డర్లు, నెట్ మీటరింగ్ విధానాలను సరళీకృతం చేయడం లాంటి చర్యలను చేపట్టడం ద్వారా డిస్కంలను నష్టాల బారి నుంచి గట్టెక్కించవచ్చని సూచించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ విస్తరణకు రూపొందించాలని పేర్కొన్నారు. స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని పేర్కొన్నారు. రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరా లాల్ నగర్ మాట్లాడుతూ రాజస్థాన్‌లో పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా 202526 నాటికి 36,700 మెగావాట్ల రూఫ్ టాప్ సోలార్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 77 లక్షల మందికి పైగా వినియోగదారులకు నెలకు 150 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

మహారాష్ట్ర మంత్రి మేఘన సకోరే బోర్డికర్ మాట్లాడుతూ మహావితరణ సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థిరమైన పరిష్కారాలకు మద్దతు ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి అరవింద్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ కు తగిన విద్యుత్ పంపిణి వ్యవస్థను నిర్మించాలంటే పెద్ద మొత్తంలో పెట్టుబడులు అవసరమని ఇందుకు తక్కువ వడ్డీరేట్లతో ఋణం అవసరమని పేర్కొన్నారు. అధిక ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని, బొగ్గు కేటాయింపులను ఆచరణాత్మక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగానికి అవసరమైన ఆర్థిక స్థిరత్వం కోసం వ్యయాధారిత టారిఫ్ విధానం అనివార్యమని స్పష్టం చేశారు. అదే విధంగా ఆర్థిక భారం తగ్గించేందుకు డిస్కంలు చేసిన అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీసీఎల్ (మధ్యప్రదేశ్) ఎండీ అవినాష్ లావానియా, ఎఐడిఎ (ఆల్ ఇండియా డిస్కమ్స్ అసోషియేషన్) మరియు మాజీ ఇంధన శాఖ కార్యదర్శి, భారత ప్రభుత్వం డీజీ అలోక్ కుమార్, కేంద్ర ఇంధన శాఖ సంచాలకులు ప్రణవ్ తయల్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలీ షా, ప్రైవేట్ కార్యదర్శి మహేశ్ జివాడే, జేఎస్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ . శశాంక్ మిశ్రా, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, ఎపి సిపిడిసిఎల్ సిఎండి ఏకేవీ భాస్కర్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇతర ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

**విద్యుత్ రంగం బలోపేతానికి తక్షణ ఆర్థిక సాయం అవసరం**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రాన్ని కోరారు. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయక్ కు మెమోరాండాన్ని అందజేశారు. ఎపి పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం కేంద్రం అందించాలని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్‌ను జాతీయ గ్రిడ్‌కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్.పీ కుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్‌పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ ఛార్జీల నుండి మినహాయించాలని కేంద్ర మంత్రి నాయక్‌కు మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్.. వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

# ఆంజనేయులు అరెస్టు

>> వియ్యంకుడి ఇంటికెళ్లారు. ఉదయం 5 గంటలకు ఆంజనేయులును సిఐడి అరెస్టు చేసింది. అక్కడి నుంచి మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌కు పిఎస్‌ఆర్‌ను తీసుకెళ్లి సోదాలు నిర్వహించారు. తదనంతరం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు సీతారామాంజనేయులును ఏపీకి తరలించారు. ఈ కేసులో ఆయన్ను పూర్తి స్థాయిలో సీఐడీ విచారించనుంది. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేశారు. విజయవాడ మాజీ సిపి కాంతిరాణాటాటా, ఐపిఎస్ విశాల్ గున్నితో పాటు ఆంజనేయులు సస్పెన్షన్‌లో ఉన్నారు.

**సస్పెండ్ అయినా వారితోనే దోస్తీ:**

సస్పెన్షన్‌లో ఉన్నా వైఎస్సార్సీ అంటకాగుతున్నారని ఆంజనేయులుపై ఆరోపణలున్నాయి. జగన్ పాలనలో జరిగిన కుంభకోణాల్లో నిందితులు తప్పించుకునే విధంగా పిఎస్సార్ సలహాలు ఇస్తున్నారనే ప్రచారం పోలీసు శాఖలోనే బలంగా వినిపిస్తోంది. వైఎస్సార్సీ ప్రభుత్వ అక్రమాల నిందితులు నోటీసులకు ఎలా సమాధానం ఇవ్వాలి, విచారణ నుంచి ఎలా తప్పించుకోవాలి, పరారీలో ఉంటే ఆచూకీ దొరక్కుండా ఎలా జాగ్రత్తపడాలి లాంటి సలహాలు, సూచనలు ఇస్తూ ఆంజనేయులు తన స్వామిభక్తి చాటుకుంటూ వస్తున్నారని ఇటీవల పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. ఈ తప్పుడు కేసులో తనతోపాటు తన తల్లిదండ్రులను జైలు పాల్జేశారని ముంబయి నటి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పోలీసులపై, కుక్కల విద్యాసాగర్‌పై 2024 ఆగస్టులో ఫిర్యాదు చేశారు. నటి ఫిర్యాదుపై విద్యాసాగర్‌తో పాటు ముగ్గురు ఐపిఎస్‌లపై విజయవాడలో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఏ1గా విద్యాసాగర్, ఏ2గా పి. సీతారామాంజనేయులు (పిఎస్‌ఆర్), ఏ3గా కాంతిరాణా, ఏ4గా వెస్ట్‌జోన్ పూర్వ ఎసిపి హనుమంతురావు, ఏ5గా ఇబ్రహీంపట్నం పూర్వ సిఐ సత్యనారాయణ, ఏ6గా విశాల్‌గున్నీ పేర్లను పోలీసులు చేర్చారు. విద్యాసాగర్‌తో అధికారులు పి. సీతారామాంజనేయులు, కాంతి రాణా, విశాల్‌గున్నీ వైస్సార్సీ నేత కుక్కల విద్యాసాగర్‌తో కుమ్మక్కై కాదంబరీ జెత్వానీని అక్రమంగా అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. తన ఆస్తిపై జత్వానీ తప్పుడు ఒప్పంద పత్రాన్ని సృష్టించి, ఇతరులకు విక్రయించినట్లు 2024 ఫిబ్రవరి 2న ఇబ్రహీంపట్నం ఠాణాలో విద్యాసాగర్ ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు పెట్టారు. అయితే ఈ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అంతా సీతారామాంజనేయులుగా తేలింది. ముఖ్య నేత చెప్పగానే రంగంలోకి దిగిన పిఎస్‌ఆర్, కాదంబరిపై ఏ కేసు పెట్టాలి, ఎలా అరెస్టు చేయాలి, ఎవరెవరిని భాగస్వాములను చేయాలో ఆయనే చూసుకున్నారు. దీంతో పీఎస్‌ఆర్‌తో పాటు కాంతిరాణా, విశాల్ గున్నీ, స్థానిక దర్యాప్తు అధికారి వరకూ అందరిపైనా ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంది.

VJA 3RD PAGE.qxd:23-04Pg3exHMNWJQEKTR.qxd 01/01/01 10:23 AM Page 1



# అమెరికాలో క్లౌడ్ కంప్యూటింగ్ రంగంలో విప్లవాత్మక కృషిచేసిన సాయిరోహిత్

**పుత్తూరు రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణానికి చెందిన గర్వకారణమైన సంఘటన మన ఊరికి చెందిన సాయిరోహిత్ తుమ్మరకోటి, మాజీ ఎంపీడీవో తుమ్మరకోటి కుప్పారావు మనవడు, అమెరికాలో క్లౌడ్ కంప్యూటరింగ్, హెల్త్‌కేర్ టెక్నాలజీ రంగాల్లో చేసిన విశేష కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఒక ప్రముఖ ఐటీ నిపుణుడిగా, రచయితగా పేరుగాంచిన సాయిరోహిత్ రచించిన పీఈజీపి క్లౌడ్ 3, మోడరన్ ఎంటర్‌ప్రైజస్ సెల్యూషన్ గైడ్ అనే పుస్తకాన్ని టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ, కింగ్స్‌విల్ వంటి విశ్వ విద్యాలయాలు తమ గ్రంథాలయాల్లో చేర్చాయి. ఈ పుస్తకం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణులకు మార్గదర్శకంగా ఉపయోగపడుతోంది. ప్రస్తుతం సాయిరోహిత్ హెచ్‌సీప హెల్త్‌కేర్‌లో కన్సల్టెంట్ అప్లికేషన్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన అభివృద్ధి చేసిన వన్‌కాలజీ, గ్రిల్ అప్లికేషన్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు సహాయపడుతోంది. అలాగే కోవిడ్–19 సమయంలో లక్షల మందికి సేవలందించిన వ్యాక్సిన్ ట్రాకర్, ప్రొవైడర్ లైఫ్ సైకిల్ మేనేజ్‌మెంట్(పీఎల్‌ఎం)క్లెయిమ్ ఆటోమేషన్ వంటి అత్యాధునిక పరిష్కారాల్లో ఆయన కీలకపాత్ర పోషించారు. అమెరికాలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసిన సాయిరోహిత్, అనేక అంతర్జాతీయ పరిశోధనా వ్యాసాలు ప్రచురించడంతో పాటు పేటెంట్లు కూడా దాఖలు చేశారు. ఆధునిక క్లౌడ్ వేదికల రూపకల్పన ద్వారా ఆరోగ్య సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచడమే ఆయన పరిశోధనల ప్రధాన లక్ష్యం. పుత్తూరు పట్టణానికి చెందిన యువతగా సాయిరోహిత్ అందుకున్న ఈ గౌరవం, మన ఊరి పేరు ప్రపంచ వ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడంలో ఒక గొప్ప ఘనత, ఆయన విజయాలు స్థానిక యువతకు ప్రేరణగా నిలుస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. పుత్తూరు ప్రజల తరపున సాయిరోహిత్ తుమ్మరకోటికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ మరిన్ని విజయాలను కోరి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్‌తో సిఎం చంద్రబాబు భేటీ



**విజయవాడ,ఏప్రిల్ 22.ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌ను కలిసారు. రాష్ట్రానికి సంబంధించి పలు వాణిజ్య అంశాలను ఆయన బేటీలో ప్రస్తావించారు. జీఎస్టీ వృద్ధి రేటు అంశాలను వివరించారు. రాష్ట్ర వాణిజ్య అవసరాలను వివరిస్తూ కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వినతి పత్రం పెంచారు. వాణిజ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు ప్రాజెక్టు ఏర్పాట్లు. పోర్టుల నుంచిజాతీయ రహదారుల అనుసంధానం, విమానాల కాంబో సర్వీసులు, ఇతరంశాలను వివరించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి దగ్గర సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. భేటీలో కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు. చంద్రశేఖర్ గారు, ఎంపీలు. పాల్గొన్నారు.

# గోవిందనిలయంలో స్తంభించిన లిఫ్ట్

## - లోపలే ఉండిపోయిన భక్తులు



**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి** ఏడుకొండల వెంకన్న దర్శనార్థం వచ్చిన తమిళనాడు భక్తులు తిరుమలలో గోవిందనిలయం విశ్రాంతి భవనంలో గదిని పొందారు. మంగళవారం ఉదయం భక్తులు గదినుండి స్వామివారి దర్శనానికి వెళ్ళి తిరిగి రెండో అంతస్థులో గదికి చేరుకనేందుకు విశ్రాంతి భవనంలోని లిఫ్ట్‌ను ఎక్కారు. లిఫ్ట్ ఒక్కసారిగా ఆగిపోయింది. లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య కారణంగా మధ్యలోనే ఆగిపోవడంతో భక్తులు ఎటూ బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. దాదాపు పదినిమిషాలుపాటు లిఫ్ట్‌లోనే భక్తులు ప్రాణాలు బిక్కుబిక్కుమంటూ గడిపారు. కొంతసమయం తరువాత అక్కడే ఉన్న సిబ్బంది స్పందించి అతికష్టంపై లిఫ్ట్ తలుపులు తెరిచారు. ఒక్కసారిగా భక్తులు ప్రమాదం నుండి బయటపడ్డారు. సాంకేతిక సమస్య వల్ల లిఫ్ట్ ఆగిపోయినా ఆ విశ్రాంతి భవనం సిబ్బంది పట్టించుకోలేదని భక్తులు అసహనం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని వసతికల్పన విభాగం అధికారులకు ఫిర్యాదు చేశారు. లిఫ్ట్‌నుండి బయటకు వచ్చిన భక్తులు ఊపిరిపీల్చుకున్నారు.

# ఎపిఎంఎస్ఎంఇ ఆధ్వర్యంలో వర్క్‌షాప్

## - ఇంటికో వ్యాపారవేత్తను రూపొందించాలన్న సిఎం ఆశయానికి ముందడుగు




**సమావేశంలో మాట్లాడుతున్న ఎపి ఎంఎస్ఎంఇ గౌరవాధ్యక్షుడు బాయన వెంకటరావు**

**విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** నేడు విజయవాడలో ఆటోనగర్‌లో ఏపిఎంఎంఇ ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీస్, ఫైనాన్సింగ్, సబ్సిడీ, మరియు ఆపర్చుటునిటీస్ అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు ఏపి ఎంఎస్ఎంఇ గౌరవాధ్యక్షులు బాయన వెంకటరావు తెలిపారు. మంగళవారం విజయవాడలోని ఏపి ఎంఎస్ఎంఇ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్త వుండాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, గౌరవ అతిథిగా తమ్మిరెడ్డి శివ శంకర్ రావు, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ లు పాల్గొంటారన్నారు. సంస్థ సిఇఓ డా శేఖర్ బాబు గడ్డం, ఐఎఫ్ఎస్ ముఖ్య అంశాలను ప్రస్తావిస్తారన్నారు. సాంకేతిక అంశాలపై బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్ ఎండి ముమ్మడి శేషశాయి, జిఎం ముమ్మడి పవన్ కుమార్‌లు ప్రసంగిస్తారన్నారు. హైదరాబాద్‌లోని బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో బ్యాంకర్లు, నూతన వ్యాపారం చేయాలనుకునే ఆసక్తి కలవారు పాల్గొని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎంఎస్ఎంఇ ప్రెసిడెంట్ డి దుర్గాప్రసాద్, సంస్థ ఇసిఎం గద్దె సాంబశివరావు, బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్ ఎండి ముమ్మడి శేషసాయి పాల్గొన్నారు.

# గోడలు కూలి ఇద్దరు కూలీలు మృతి

**గూడూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా గూడూరు మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో చికెన్ వలి అనే వ్యక్తికి సంబంధించిన స్థలంలో చేపట్టిన గోడ నిర్మాణంలో భాగంగా మంగళవారం పునాదులు తీస్తుండగా ఆకస్మాత్తుగా మట్టి గోడలు విరిగి కింద పడడంతో పని నిమగ్నంలో ఉన్న గౌండ సోమన్న (38),బోయ మద్దు (25) అనే ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. వీరికి చికిత్స నిమ్మత్తం వెంటనే మండలంలోని పెంచికలపాడులో ఉన్న విశ్వభారతి ఆసుప్రత్తికి తరలించగా అప్పటికే వారు మృతి చెందారని అక్కడి డాక్టర్లు దృవీకరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే గూడూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఆ తరువాత మృత దేహాలకు పోస్టు మార్టం నిమ్మత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో మరణించిన గౌండ సోమన్నకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

అలాగే బోయ మధుకు భార్య ఉంది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తమ వారు ఇంటి నిర్మాణంలో మృతి చెందిన కుటుంబాలకు పెద్దదిక్కు లేకుండా పోయిందని వారికి ఇక దిక్కెవ్వరని కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యంతమయ్యారు.

ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే చంద్రన్న భీమా కింద ఆర్థిక సహాయంను అందించాలని బాదిత కుటుంబాలు,గ్రామ పెద్దలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తిరుమలలో యువకుడు ఆత్మహత్య

**తిరుమల,ఏప్రిల్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** ఏ కారణాలో తెలియదు. ఎక్కడ నుండి వచ్చాడో చిరునామా లేదు. ఓ యువకుడు( 26)తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో గుడ్డతో ఉరిపోసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. మంగళవారం మద్యాహ్నం ఈ సం ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యాన వనంలో పల యువ కుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మృతుని వద్ద ఎలాంటి ఆదారాలు గానీ లేవు. మృతుడు టీచొక్కా, ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. కుటుంబకలహాలుగానీ, ప్రేమవిఫలంతో గానీ దారుణానికి పాల్పడివుండ వచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# నేటినుండి గోవిందరాజస్వామి ఆలయంలో భాష్యకార్ల ఉత్సవం

**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయంలో బుధవారం నుండి మేనెల 2వతేదీ వరకు భాష్యకార్ల (శ్రీరామాను జాచార్యులు) ఉత్సవాలు జరుగు తాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 7.30గంటలకు భాష్యకార్లును బంగారు తిరుచ్చిపై ఆలయ చిన్నమాఢవీధి ఉత్సవం, సాయంత్రం 6.30గంటల నుండి పెద్దమాఢ ఉత్సవం నిర్వహిస్తారు. ఉదయం



ఊరేగింపు అనంతరం ఆలయంలో తిరుమ ంజనం, సాత్తు మొర ఆస్థానం జరుగుతుంది. మే 1వతేదీ భోగితేరు, 2న సాత్తుమొర నిర్వహిస్తారు. ఆలయంలో మేనెల 3వతేదీ గంధపొడి ఉత్స వం ఘనంగా జరిపిస్తారు.

# పరిశోధనా ఫలాలు రైతులకు అందాలి

## - జాతీయ సదస్సులో భారతీయ పరిశోధన మండలి డిప్యూటి డైరెక్టర్



**తిరుపతి విద్య ఏప్రిల్ 22 ప్రభాత వార్త** క్షేత్రస్థాయిలో వ్యవసాయ పరిశోధనా ఫలితాలు త్వరితగతన రైతులకు అం దించేలా చర్యలు చేపట్టాలని భార తీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్ బీర్ సింగ్ సూచించారు. ఎన్జీరంగా ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రెండు రోజులపాటు పీజీ విద్యార్థులకోసం బ్రిడ్జింగ్ సైన్స్ సస్టైనబులిటీ ఫుడ్ సెక్యూరిటీ అనే అంశంపై జరిగే జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన సంస్థలు, వ్యవసాయ విశ్వ విద్యాలయాల మధ్య సమన్వయంతో వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను అధికమించడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ పరిశోధనలలో రైతుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పరిశోధనా ప్రణాళికలలో వారి అనుభవాలను పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. వనరులకు అనుగుణంగా పరిశోధనలు సాగిస్తూ ఫలితాలను రైతులకు శీఘ్రంగా చేరవేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలన్నారు. అనంతరం మహారాష్ట్ర వసంతరావు నాయక్ మారట్వాడ కృషి విద్యాపీఠ్ వీసీ ప్రొఫెసర్ ఇంద్రామణి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను వ్యవసాయ పరిశోధనలతో అనుసంధానించడం ద్వారా వ్యవసాయ పరిశోధనలకు వెచ్చించే సమయాన్ని తగ్గించి తద్వారా మరిన్ని సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు చూపచ్చు అని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తి, నాణ్యమైన పోషక ఆహార ఉత్పత్తులు అందించడం, వాతావరణ మార్పుల ఆధారిత పరిశోధన వంటి మెరుగైన ఫలితాలు పొందవచ్చన్నారు. ఎన్జీరంగా వర్సిటీ వీసీ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ జాతీయ కాన్ఫరెన్స్ లలో పాల్గొనడం ద్వారా వ్యవసాయ విద్యార్థులు వివిధ పరిశోధనా సంస్థలు విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధన అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ రంగ సవాళ్లను సమగ్రంగా అధ్యయనం చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సదస్సులో తంజావూరు నిఫ్టీ ఇన్ డైరెక్టర్ డాక్టర్ బి పలని ముత్తు, పీజీ డీన్ డాక్టర్ ఏవి రమణ, కళాశాల అసోసియేట్ డాక్టర్ ఎంవీ రమణ, డాక్టర్ డి సుబ్రహ్మణ్యం, ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ హరికిషన్ సుదిని, డాక్టర్ మనీష్ కే పాండే, ఏడీఆర్ డాక్టర్ సుమతి, డాక్టర్ రమణ మూర్తి, అధ్యాపకులు, పలు వర్సిటీల నుంచి 762 మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జువ్వలదిన్నెలో అనధికారికంగా లేఔట్లు

## - అక్రమంగా గ్రావెల్ తరలింపు



**బిట్రగుంట (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలో పుట్టగొడుగులుగా అనధికార లేఔట్లు వెలుస్తున్నాయి. ఈ లేఔట్లకు అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నా ఎటువంటి చర్యలు లేకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మట్టి తరలింపులో అధికార పార్టీ నాయకులతో పాటు స్థానిక అధికారులకు వాటాలు అందుతున్నాయానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక అధికారులకు జేబులు నిండటంతో అక్రమ లేఔట్లను ప్రోత్సహిస్తూ వారి అరాచకాలను చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న స్థానిక రెవెన్యూ అధికారులు గతంలో అనేక లేఔట్లకు పర్మిషన్ లేదని జెసిపి తో ధ్వంసం చేసి మరి ఇప్పుడు ఎందుకు మోనం వహిస్తున్నారో అర్థం కావటంలేదు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ లేఔట్లను ఆపి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నటువంటి స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

# ఎఐతో భవిష్యత్తు తరాలకు సంస్కృత జ్ఞానం



**తిరుపతి విద్య, ఏప్రిల్ 22 ప్రభాతవార్త** ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ద్వారా భవిష్యత్తు తరాలకు సంస్కృత జ్ఞానాన్ని అందించవచ్చునని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. జాతీయ సంస్కృత వర్సిటీ, సీడ్యాక్ సంస్థ సంయుక్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును వర్సిటీలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటర్ డిసిప్లీనరీ రీసెర్చ్ ఎస్ఈపీ2020 ప్రకారం నూతన ఆవిష్కరణలవైపు విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. చెన్నై ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి వర్చువల్ విధానం ద్వారా సదస్సునుద్దేశించి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను సంస్కృత శాస్త్రాలతో సమన్వయం చేసి సరికొత్త లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రాలలో కృత్రిమ మేధస్సు వినియోగంతో పాటు సంస్కృతంలో ఏఐ ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సీడ్యాక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ సంస్కృత వ్యాకరణం, పదనిర్మాణం వంటి అంశాల్లో కృత్రిమ మేధ వినియోగంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కేవీ నారాయణరావు, విభాగాధిపతి కే గణపతి భట్, తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ కృష్ణ ప్రపూర్ణ, డాక్టర్ కాళిదాసు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ చంద్రశేఖరం, ప్రొఫెసర్ శ్రీధర్, డాక్టర్ మేరి సుజాత, నాగలక్ష్మీ, ప్రసన్న, సంకీర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమిష్టి కృషితో బ్రహ్మోత్సవాలు :ఆర్డీఓ నాగ అనూషా

**పెంచలకోన (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** అన్నిశాఖల సమిష్టి కృషితో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగా అనూషా కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం కోనలోని కాకతీయ కమ్మ సత్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ అనుషా మాట్లాడుతూ పెంచలకోన బ్రహ్మోత్సవాలు ఎంతో పవిత్రమైనవని ఈ బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరైతారని వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసి వారికి సులభతరంగా దర్శనం అయ్యేలా చూడాలని కోరారు. ఈ మేరకు రాష్ట దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణలు పలు సూచనలు చేసినట్లు ఆమె తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటి సమస్య లేకుండా చేయడం, పరిసరాలు పరిశుభ్రంగా వుంచడం, ఉత్సవాలలో నిరంతం విద్యుత్ సరఫరా వుండేలా చూడటం, భక్తులకు అవసరమైన వైద్యసేవలు అందించడం, భక్తులు తోపులాట లేకుండా క్యూలైన్ల ఏర్పాటు తదిర విషయాలపై ఆమె శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. దీంతో పాటు ఆదూరుపల్లి నుండి పెంచలకోన వరకు వున్న రోడ్డుకు తాత్కాలిక మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. కోనలో ఇటీవల చిరుతల సంచారం వున్నట్లు సమాచారం వుందని, అడవి జంతువుల వల్ల భక్తులకు ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలలో 6 రోజులు గోనుపల్లిలోని మద్యం దుకాణాన్ని మూసి వేసి డ్రై డేగా చేయాలని ఆమె ఏక్సైజ్ అధికారులకు సూచించారు. భక్తుల రవాణాకు సంబందించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజా రావాణా సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసి వారికి సూచించారు. ఈ సందర్భంగా పలు శాఖలకు సంబందించిన వారు శాఖల వారిగా వారు చేపట్టే చర్యలను ఆర్డీఓకు వివరించారు. నేడు జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణాయాలపై మే నెల మొదటి వారంలో మారో మారు సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, రాపూరు తహశీల్దార్ లక్ష్మీ నరాపఉన్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpeta, Vijayawada-520002 (AP)

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

**NIT No. 03/PROC/MAU61-USI0HB(OTH)/137/2025-CETTDt.22.04.2025.**
**Name of Work:** "APCRDA-H&B- AP Secretariat- Preparatory works for Hon'ble PM visit- Providing BT Layer Renewal to the East side and South side Roads (AP Secretariat-Helipad-N9 Road) at AP Secretariat, Velagapudi"- **Est. Cost -20.00 Lakhs**
The bid can be downloaded on AP e-procurement portal from **23.04.2025 to 26.04.2025** up to **14.00** Hrs. Due date for submission of Bid **26.04.2025** up to **15.00** Hrs, Technical bid opening **26.04.2025 @ 16.00** Hrs. For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

**NIT No. 02/ MAU61-USI0HB(OTH)/104/2025-CETT Dt.22.04.2025.**
**Name of Work:**"Providing Glass Partition and supply of Work stations, Chairs, Storage Units and other miscellaneous works to the Waiting Hall at Chamber of Hon'bleMinister for BC Welfare, EWS Welfare, Handlooms and Textiles In front of RoomNo. 131, Ground Floor in Building 4 , A.P Secretariat, Velagapudi"- **Est. Cost -10.10 Lakhs**
The bid can be downloaded on AP e-procurement portal from **23.04.2025** to **01.05.2025** up to **14.00** Hrs. Due date for submission of Bid **01.05.2025** up to **15.00** Hrs, Technical bid opening **01.05.2025 @ 16.00** Hrs. For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- **Commissioner**, **APCRDA**, Vijayawada

**బహిరంగ ప్రకటన**

**జస్టిస్ (రిటైర్డ్) R.M. లోథా కమిటీ**
**(PACL లిమిటెడ్ యొక్క విషయంలో)**

**PACL లిమిటెడ్ యొక్క పెట్టుబడిదారులు/దరఖాస్తుదారులకు చెల్లింపు యొక్క స్టేటస్**

1. ది జస్టిస్ (రిటైర్డ్) R.M. లోథా కమిటీ, ఫిబ్రవరి 08, 2019 తేదీ ప్రెస్ రిలీజ్ ప్రకారం, PACL లిమిటెడ్ యొక్క పెట్టుబడిదారులను రిఫండ్ నిమిత్తం దరఖాస్తులు ఆన్‌లైన్ దాఖలుకు పిలుపునివ్వడమైనది. ఆ కమిటీ పెట్టుబడిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను దశలవారీగా, స్లాబ్ వారీగా ప్రోసెసింగ్ చేస్తోంది మరియు ప్రస్తుతం రూ. 20,000/– వరకు క్లైమ్ సొమ్ము దరఖాస్తులు ప్రోసెస్డ్ చేయడం జరిగింది మరియు అర్హత గల క్లైమ్ దరఖాస్తుల విషయంలో చెల్లింపుల ఫలితం నిర్వర్తించబడింది. పెట్టుబడిదారులచే అప్‌లోడెడ్ అయిన డాక్యుమెంట్‌లను వారి దరఖాస్తులతో సహా మరియు ఆ ప్రకారం చెల్లింపు మొత్తం గణించి రూఢీ చేసిన తర్వాత చెల్లింపులు ప్రాసెస్ చేయటం జరిగింది.
2. పెట్టుబడిదారులకు రూ. 19,000 వరకు క్లైమ్‌లు కలిగిన వారికి మరియు ఎవరి దరఖాస్తులైతే కొరతలతో ఉన్న వాటికి ఆ దరఖాస్తులు కూడా ప్రోసెస్ అయ్యే విధంగా వారి దరఖాస్తులలో స్టేటస్/కొరత చెక్ చేసుకొనే అవకాశం ఇచ్చి, ఆ దరఖాస్తులు ప్రాసెస్ అవడానికి వీలుగా ఎప్పటికప్పుడు, ది కమిటీ పెట్టుబడిదారుల కొరతలను మంచిగా సరిచేసుకొనేటట్లు చేస్తోంది. ఆఖరిగా అటువంటి అవకాశం జూన్ 13, 2024 వరకు ఇవ్వబడింది. ప్రస్తుతం, కొరతలను క్లైమ్ దరఖాస్తులలో సరిదిద్దుకొనే సౌకర్యం అందుబాటులో లేదు మరియు ఈ విషయంలో పెట్టుబడిదారులు, కమిటీ నుండి తదుపరి ప్రకటన కొరకు వేచి ఉండవచ్చు.
3. మార్చి 31, 2025 నాటికి కమిటీ 22,16,132 అర్హత గల దరఖాస్తుల (రూ. 20,000/– వరకు క్లైమ్స్‌తో) యొక్క విషయంలో రూ. 1163.03 కోట్లు మొత్తం సొమ్ము రిఫండ్స్ విజయవంతం చేయగలిగింది.

**ముంబై**
**ఏప్రిల్ 17, 2025** **నోడల్ అధికారి–కం–సెక్రటరీ**
CBC 15204/11/0009/2526

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**T. ప్రకటన నం.లు C/E.29/Elec/M/SC/08/PA/OT/2025-26 తేది: 21.04.2025** PUB/0413
భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారులు, క్రింది పని నిమిత్తం **12.05.2025**న **15.00** గం. వరకు ఇ–టెండర్ కోరుతున్నారు.
క్ర.సం.: 01 ఇ–టెండర్ నం.: ఇ–టెండర్ నం. C/E.29/ Elec/M/SC/08/PA/OT/2025-26 ఇ–టెండర్ నం. E-M-SC-08-OT-2025-26 **పని యొక్క పేరు:** సికింద్రాబాద్ డివిజన్, విద్యుత్ నిర్వహణ విభాగం–SC డివిజన్ (ఫేజ్–II) యొక్క SC-BZA మరియు KZJ-BPQ సెక్షన్‌లో ABS స్టేషన్‌ల వద్ద స్టేషన్ లైటింగ్ మరియు ముఖతలం యొక్క అభివృది – విద్యుత్ సంబంధిత ఏర్పాట్లు. **టెండర్ విలువ** (రూ): 12,13,61,017.00/-. **బయానా** (రూ): 7,56,800.00. **CTF:** 0.00. **పూర్తి చేయు కాలం:** 6 నెలలు
**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (M)/సికింద్రాబాద్**

**ఇ-టెండర్ ప్రకటన నం. 14-2025 తేది : 21.04.2025** PUB/0414
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీర్/సమన్వయం/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ–టెండర్‌లు కోరుతున్నారు. ముగింపు తేదీ, సమయం: 16.05.2025 15.00గం. వద్ద.
క్ర.సం.: 01. టెండర్ నం.: Engg-GTL-Coord-1822. పని యొక్క వివరణ : గుంతకల్ డివిజన్: DLS/గుంతకల్: ప్రస్తుతం వున్న HR బే, TM బే, మరియు TG బేలో ఫ్లోరింగ్ యొక్క అభివృద్ధి కొరకు ప్రతిపాదన. ప్రకటిత విలువ (రూ)లో: 2,83,29,772.39. బయానా : రూ. 2,91,700.00.
క్ర.సం.: 02. టెండర్ నం.: Engg-GTL-Central-1823. పని యొక్క వివరణ : గుంతకల్ డివిజన్: వివిధ స్టేషన్‌లు (ఫేజ్–II) వద్ద 14.00 కిమీ సరిహద్దు పొడవు కొరకు ఆపై మరియు 130Kmph స్పీడ్ కొరకు ట్రాక్ వెంబడి సరిహద్దుగోడ ఏర్పాటు (Two ప్యాకెట్). ప్రకటిత విలువ (రూ)లో: 13,92,29,998.32. బయానా (రూ) లో: 8,46,200.00.
క్ర.సం.: 03. టెండర్ నం.: Engg-GTL-North-1824. పని యొక్క వివరణ : గుంతకల్ డివిజన్: గూటీ–వాడీ సెక్షన్ (DEN/నార్త్/GTL): (ADEN/నార్త్) (ఫేజ్–II) 6.12కిమీ కొరకు 130Kmph మరియు పై స్పీడ్ కొరకు ట్రాక్ వెంబడి ప్రా. సరిహద్దుగోడ. ప్రకటిత విలువ (రూ)లో: 6,11,42,178.78. బయానా (రూ)లో: 4,55,700.00.
క్ర.సం.: 04. టెండర్ నం.: Engg-GTL-North-1825. పని యొక్క వివరణ : గుంతకల్ డివిజన్: గూటీ–వాడీ సెక్షన్ (DEN/నార్త్/GTL): (ADEN/AD) (ఫేజ్–II) 23.00 కిమీ కొరకు ఆపై మరియు 130Kmph స్పీడ్ కొరకు ట్రాక్ వెంబడి ప్రా. సరిహద్దుగోడ. (Two ప్యాకెట్). ప్రకటిత విలువ (రూ)లో: 22,88,34,165.72, బయానా (రూ)లో: 12,94,200.00.
క్ర.సం.: 05. టెండర్ నం.: Engg-GTL-North-1826. పని యొక్క వివరణ : గుంతకల్ డివిజన్: గూటీ–వాడీ సెక్షన్ (DEN/నార్త్/GTL): (ADEN/RC) (ఫేజ్–II) 16.60 కిమీ కొరకు ఆపై మరియు 130Kmph స్పీడ్ కొరకు ట్రాక్ వెంబడి ప్రా. సరిహద్దుగోడ. (Two ప్యాకెట్). ప్రకటిత విలువ (రూ)లో: 16,48,04,499.53. బయానా : రూ. 9,74,000.00.
ఏ సవరణ అయినా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును.
**డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/గుంతకల్.**

**ఇ-టెండర్ ప్రకటన నం. B/E.EGS/01/2025-26 తేది: 16.04.2025** PUB/0415
భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారులు క్రింది పనులకు క్రింద పేర్కొన్న తేదిన 15.00 గం. వరకు ఇ–టెండర్ కోరుతున్నారు.
క్ర.సం.: 01 **టెండర్ నం.:** B/E.29/I/EGS/02/25-26 తేది: 16.04.2025 **పని యొక్క పేరు:** BZA డివిజన్: 1) RJY: RJY స్టేషన్ వద్ద సత్వర నీటి ఏర్పాటు నెలకొల్పుట 2) GDR: GDR స్టేషన్ వద్ద సత్వర నీటి ఏర్పాటు నెలకొల్పుట–ఎలక్ట్రికల్ మరియు పంపింగ్ ఏర్పాట్లు. **టెండర్ విలువ** (రూ): 2,48,93,417.20. **బయానా/బిడ్ సెక్యూరిటీ** (రూ): 2,74,500. **టెండర్ డాక్యుమెంట్ ధర** (రూ): నిల్. **పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **ముగింపు తేది:** 08.05.2025.
క్ర.సం.: 2 **టెండర్ నం.:** B/E.29/I/EGS/03/25-26 తేది: 16.04.2025 **పని యొక్క పేరు:** BZA డివిజన్: BZA డివిజన్‌లో ఇన్వర్టర్ టైప్ 5 స్టార్ రేటెడ్ విద్యుత్ సామర్థ్యం గల AC యూనిట్‌లను కాలం చెల్లిన మరియు నాన్–ఇన్వర్టర్ టైప్ AC యూనిట్‌ల స్థానంలో బదులుగా స్థాపించుట. **టెండర్ విలువ** (రూ): 50,73,438.08. **బయానా/బిడ్ సెక్యూరిటీ** (రూ): 1,01,500. **టెండర్ డాక్యుమెంట్ ధర** (రూ): నిల్. **పూర్తి చేయు కాలం:** 6 నెలలు **ముగింపు యొక్క తేది:** 08.05.2025
కాగోరు టెండర్‌దారులు టెండర్ ముగింపు యొక్క తేదీకి ముందే ఏ టెండర్‌కైనా ఏవైనా మార్పులు/సవరణ గమనించటానికి వెబ్‌సైట్ **"www.ireps.gov.in"** వీక్షించవలసినదిగా సూచించడమైనది.
**డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ**

**టెండర్ ప్రకటన నం. B-E 29-TRD-TNDR-03-2025-26 తేది: 17.04.2025** PUB/0418
టెండర్ నం.: B-E29-TRD-TNDR-03-2025- 26 పని యొక్క వివరణ: విజయవాడ డివిజన్–డిపాజిట్ పని క్రింద RPDC లిమిటెడ్ కొరకు BZA డివిజన్ యొక్క రైల్వే స్టేషన్ TETTU నుండి టేకింగ్–ఆఫ్ రామయ్యపట్నం వద్ద గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ కొరకు రైల్ మౌలిక సదుపాయాల ప్రతిపాదన దాని సంబంధిత ప్రతిపాదిత కొత్త లైన్ యొక్క విద్యుద్దీకరణ. సుమారు విలువ (రూ): 2,01,94,691.15. బిడ్ సెక్యూరిటీ: (బయానా) (రూ): 2,51,000/-. పూర్తి చేయు కాలం: 12 నెలలు. ముగింపు తేది: 12.05.2025 15.00 గం. వద్ద.
క్ర.సం.1 టెండర్ కొరకు ధర (రూ): నిల్
**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TrD/విజయవాడ**

**టెండర్ ప్రకటన నం. 01-Mech-FIAT-TPTY-25-26, తేది : 17.04.2025** PUB/0419
భారత రాష్ట్రపతి తరపున DY.CME/CRS/TPTY క్రింద ఇవ్వడ పేర్కొన్న టెండర్ నం: ఎదురుగా ఇ–టెండర్లను, పేర్కొనబడినట్లుగా ముగింపు తేదీన 11.00గం. వరకు ఇ–టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు వారి ఒరిజినల్/సవరింపు బిడ్స్ ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండర్‌కు సంబంధించి మేన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు. అటువంటి మేన్యువల్ ఆఫర్ అందినప్పటికీ పట్టించుకోబడదు.
క్ర.సం.: 01. పని యొక్క వివరణ : టెండర్ నం.: 01-Mech-FIAT-TPTY-25-26- తేది: **17.04.2025.** తిరుపతి క్యారేజ్ మరమ్మతు షాప్ వద్ద SS-I, SS-II, & SS-III షెడ్యూల్‌కు హాజరు నిమిత్తం FIAT/LHB బోగీల యొక్క "స్ట్రిప్పింగ్, క్లీనింగ్, అసెంబ్లింగ్ మరియు పెయింటింగ్". సుమారు ధర (రూ) :1,41,35,393.6/- బిడ్ సెక్యూరిటీ (రూ) : 2,02,200/-. పూర్తి చేయు కాలం : 12 నెలలు. ముగింపు తేది: 08.05.2025, 13.00గం.
వెబ్‌సైట్ ముఖ్యాంశాలు : www.ireps.gov.in టెండర్ యొక్క పూర్తి వివరాలు చూడటానికి నోటీస్ బోర్డ్ లోకేషన్: చీఫ్ వర్క్స్ షాప్ మేనేజర్, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి వారి కార్యాలయం.
**డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ CRS, తిరుపతి.**
A0523
తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

వార్త

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.

-వివేకానందుడు

# కాలుష్య భారతం!

కాలుష్య నివారణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాలకులు కాలుష్య నివారణకు రూపొందిస్తున్న నిబంధనలను, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేకవ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికి పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్య మేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించేఅంశం. ప్రధానంగా నగరాల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. కేవలం వాయుకాలుష్యం కారణంగా పాఠశాలలకు ఏకంగా సెలవులు ప్రకటించాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోనే కాదు అనేక నగరాలలో కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నదని వార్తలు కలవరపరుస్తున్నాయి. కోల్‌కతా, ముంబాయి, నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలోనూ వాయు నాణ్యత క్షీణిస్తున్నది. పర్యావరణం నీటి, గాలి నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ, తదితర అంశాలపై దేశంలోనే ప్రముఖ నగరాల్లో జరిపిన సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదనే విషయం వెలుగు చూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయు కాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళి కణాలు అధికంగా ఉన్నట్లు బయటపడ్డాయి. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం ఒక క్రమబద్ధ ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటున్నా పెరిగిపోతున్న కాలనీలఅవసరాలు తీర్చలేకపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. 2019లో భారత్ ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాలు ముప్పును ఇరవై నుండి ముప్పై శాతంమేర తగ్గించడానికి జాతీయ వాయు శుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీమరో ముప్పై నగరాలకు విస్తరించారు. 2025–26 నాటికి సూక్ష్మ కణాలను నలభైశాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఏడువేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించినా పెద్దగా మార్పురాలేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో నిబంధనలను పట్టించుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా కూడా కాలుష్యం పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నది.


ప్రపంచ వాయుస్థితి నివేదిక ప్రకారం 2021లో ప్రపంచ వ్యాప్తంగా ఎనభైఒక్క లక్షల మంది కేవలం వాయుకాలుష్యం వల్లనే అసువులు కోల్పోయారు. మరణించిన వారిలో దాదాపు ఇరవైశాతం మంది భారతీయులే ఉన్నారు. భారతదేశంలో ప్రతిరోజూ నాలుగువందల అరవైనాలుగు మంది పసిపిల్లలు వాయుకాలుష్యానికి బలైపోతున్నారని ఆ నివేదిక వెల్లడించింది. అంతర్జాతీయంగా ముఖ్యంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టింది. అడవుల సంరక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రత్యేక దృష్టిసారిస్తున్నది. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించి పొగను వదులుతున్నవారి సంఖ్య కోట్లసంఖ్యలో ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలను విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అయినా యేడాది యేడాదికి కాలుష్యం పెరిగిపోతూనే ఉన్నది. వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆసిడ్, దుమ్ముధూళి అదుపు తప్పుతున్నది. పెట్రోలు, డీజిల్ లాంటి ఇంధనాల్లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. ఈకల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలోవెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. గతంలో ఒక విశ్వవిద్యాలయ పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాలకంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడైంది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా అధికంగా ఉండి శ్వాసకోస సమస్యల నుండి కేన్సర్‌దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి భావిభారత బాలబాలికల బతుకు దీపాలను కాలుష్యం చిధిమేస్తున్నట్లు బయటపడుతుంది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ పక్షవాతానికి, ఊపిరితిత్తులకు కేన్సర్‌కు మూలమవుతుందనే విషయం ఆ పరిశోధనల్లో బయటపడింది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించడమేకాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణంపట్ల అన్ని వర్గాల ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రయత్నం చేయాలి.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

తన కోపాన్ని అదుపులో పెట్టుకోలేనివాడు తన మనస్సును శరీరాన్ని కూడా అదుపు చేయలేడు.



బైరన్

# ప్రజావాక్కు



### మాట తప్పటం సరికాదు

ఎమ్.పి.లు అందరు లక్షాధికారులు. కోటీశ్వరులు వారికి జీతాలు కూడా లక్షల్లోఇస్తుంటారు. వాటిని తరచూ పెంచుతుంటారు. వారికి సకల సదుపాయాలు కల్పిస్తారు. రాజభోగాలు అందిస్తారు. వారికి ఏచిన్న కష్టం రాకుండా చూస్తారు. అదే పేదవారికి సాయం చేయడానికి పాలకులకి మనసు రాదు. పది రూపాయలు ఇవ్వాలంటే పదిసార్లు ఆలోచిస్తారు. ఎన్నో ఆంక్షలుపెడతారు. సవాలక్ష కారణాలు చూపుతారు. ఎలాగోలా ఎగొట్టాలనిచూస్తారు. వారి ఖాతాల్లో 15 లక్షలు జమ చేయడం, పెన్షన్లను నాలుగువేలకు పెంచుతామనటం అంతా ఒట్టిదే. ఇచ్చిన మాట తప్పటం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఎస్జిటీలను నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మోడల్ ప్రైమరీ స్కూల్‌లలో ప్రధానోపాధ్యాయులుగా సెకండరీ గ్రేడ్‌టీచర్లను మాత్రమే నియమించాలి. 6,7,8 తరగతుల ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌లను నియమించాలి. ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు ప్రతిపాదించిన ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిప్రకారమే పోస్టులు కేటాయింపును మోడల్ ప్రైమరీ, బేసిక్, ప్రైమరీ ఫౌండేషన్ స్కూళ్లకు వర్తింపజేయాలి. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:40 ఉండేలా స్కూల్ అసిస్టెంట్‌లను నియమించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### అవకాశవాదులు

కొందరు రాజకీయ నాయకులకి సిద్ధాంతాలు, నైతిక విలువలు అనేవి ఉండవు. గాలిఎటువైపు వీస్తే అటువైపు వెళతారు. పదవుల కోసం ఎవరితోనైనా స్నేహం చేస్తారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో కలిసి పనిచేస్తారు. వారి సాయంతో అధికారంలోకి వస్తారు. పదవులు పొందుతారు. ఆనకవారి అడుగులకి మడుగులొత్తుతు ఇంద్రుడని చంద్రుడని పొగడుతారు. బాకాలు ఊదుతూ వారి వెంట తిరుగుతారు. నీరున్న చెరువులోకి కప్పలు సిరిసంపదలు ఉన్నవారి వద్దకు బంధువులు చేరినట్లు ఎవరి వేవ్ ఉంటే వారితో జతకడతారు. రాజకీయాలు ఇలాంటి వారికె అనుకూలంగా ఉంటున్నాయి.

-మిథునం, హైదరాబాద్

### జీవ వైవిధ్యాన్ని కాపాడుదాం

ఆధునిక నిర్మాణాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో చాలా పక్షిజాతులు నశిస్తున్నాయి. అందులో పిచ్చుకలు అంతరించిపోయే పక్షి జాతుల్లో మొదటివరుసలో ఉన్నాయి. నగరీ కరణ, పల్లెల్లో కూడా మారుతున్న జీవన శైలి, పర్యావరణం వల్ల అంతటా ఈ ప్రమాదం ముంచుకు వస్తోంది. దానికి తోడు వాతావరణంలో మార్పులు, విపరీతమైన ఎండలు, తగ్గుతున్న హరితంవల్ల కూడా అవి అంతరించిపోయే దశ వేగవంతంగా తయారైంది. జీవవైవిధ్యం కోల్పోవడం మరిన్ని కొత్త ప్రకృతి పరమైన ఉపద్రవాలకు కారణభూతమోతుంది. ఉదాహరణకు కొన్ని పక్షులు కీటకాల సంతతిని అదుపులో ఉంచుతాయి. తద్వారా పంటల పెరుగుదలకు ఊతమిస్తాయి. ఒకపక్షిజాతిలేదా జంతుజాతి నశిస్తే, దానితోపాటు పర్యావరణ సమతుల్యత అదుపు తప్పుతుంది. మరిన్ని విపరిణామాల్ని మానవాళినెత్తిపై రుద్దుతుంది. కాబట్టిసమాజం అలాంటి విపత్తురాకుండా జాగ్రత్త వహించాలి.

- డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### విలువల పతనం

బిజెపి నాయకులకి కావలసింది అధికారం దాని కోసం వారు ఏమయినాచేస్తారు. అడ్డదారుల్లో వెళతారు. అక్రమాలకు పాల్పడ తారు. ఎవరు ఏమనుకున్నా లెక్క చేయరు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేయడానికి వెనుకాడరు. అనేక రాష్ట్రాలలో వారు నడిపిన రాజకీయాలు గమనిస్తే వారికి అధికార దాహం ఎంతలా ఉందో అర్థం అవుతుంది. పార్టీల మధ్య చీలికలు తెచ్చి లబ్ధిపొందటంలో వారిని మించిన వారు మరొకరు లేరు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### రుణాలు మంజూరు చేయాలి

ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకం యువకులకు ఒక వెలుగు రేఖ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒక ఆశారేఖ ఒకవైపు కోటి మంది మహిళలను రుణాలు మంజూరు చేస్తూ యువకులకు రుణాలు మంజూరు చేస్తూ రాష్ట్రం సిద్ధించిన జూన్ 2న కొత్త ప్రయానంలోకి యువకులను తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతున్నది. యువకులకు వివిధ అవకాశాలు వ్యాపారాలకు అధిపతులు చేసే ప్రయత్నం ఈ పథకం ద్వారా సాగుతుంది. దీనిప్రధాన ఉద్దేశం వినియోగాన్నిపెంచడం ద్వారా ఉత్పత్తికి అవకాశం కల్పించడమే. ఒకవైపు మహిళలకు రుణాల పంపిణీయువతి యువకులకు రుణాలపంపిణీ చేయడం ద్వారా యువ, మహిళ వికాసానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భవిష్యత్తు పునరుత్పాదక వనరులదేనా?

**పారిశ్రామిక కాలుష్యాన్ని నియంత్రించడానికి కఠినమైన నిబంధనలు రూపొందించడమేకాదు! వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. నీటి సంరక్షణ పద్ధతులను అవలంబించాలి. కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి. 'చిన్న చిన్న రాళ్లే పెద్ద కొండను చేస్తాయి' అన్నట్లుగా ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేస్తే గొప్ప మార్పును తీసుకురావచ్చు. స్థిరమైన శక్తి వనరులను అభివృద్ధి చేయడం, శక్తి సామర్థ్యాన్ని పెంచడం, సహజ వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగించి మన భూమిని కాపాడుకోవచ్చు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించగలం. 'మనం మారితేనే యుగం మారుతుంది' అని గుర్తుంచుకోవాలి. 'చేయి కలిపితేనే విజయం'. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే స్వచ్ఛమైన శక్తి రంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించగలం.**

డి జె మోహన రావు

తల్లిని మించిన దైవం లేదు, భూమిని మించిన స్వర్గం లేదు. మన జీవనాధారమైన ఈ భూమిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం. తల్లి భూమిని కాపాడుకుంటేనే మనం సుఖంగా ఉండగలం. మన భూమి ఆరోగ్యం, మన శక్తి భవిష్యత్తు పరస్పరం ముడిపడి ఉన్నాయి. పునరుత్పాదక వనరులు అనగా సహజంగా తిరిగి నింపబడే శక్తి వనరులు. వీటిలో సౌరశక్తి (సూర్యకాంతి నుండి లభించే శక్తి), పవనశక్తి (గాలినుండి లభించేశక్తి), జలవిద్యుత్ (నీటి ప్రవాహం నుండి లభించేశక్తి), బయోమాస్ (సేంద్రియ పదార్థాల నుండి లభించేశక్తి), భూఉష్ణశక్తి (భూమి అంతర్గత వేడి నుండి లభించేశక్తి) ముఖ్యమైనవి. ఈ వనరులు శిలాజ ఇంధనాల (బొగ్గు, చమురు, సహజ వాయువు) వలె కాకుండా వినియోగించిన తర్వాతకూడా తిరిగి ఉత్పత్తి అవుతాయి. కాబట్టి ఇవి పర్యావరణానికి తక్కువ హాని కలిగిస్తాయి. దీర్ఘకాలికంగా స్థిరమైన శక్తిని అందిస్తాయి. మన దేశంలో పునరుత్పాదక వనరుల శాతం, భవిష్యత్తు ప్రణాళికలు పరిశీలిస్తే, ప్రస్తుతం భారతదేశంలో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలోపునరుత్పాదక వనరుల వాటా గణనీయంగా పెరుగుతోంది. 2024నాటికి ఇది సుమారుగా 42శాతానికి చేరుకుంది (ఇందులో పెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి). అయితే సౌర, పవన శక్తి వంటి ఇతర పునరుత్పాదక వనరుల వాటా ఇంకా తక్కువగా ఉంది. కానీ వేగంగా పెరుగుతోంది. భారతదేశం 2030నాటికి తన విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదక వనరుల వాటాను 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. అవి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టడానికి ఆర్థిక ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తోంది. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి అనుకూలమైన విధానాలను రూపొందిస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల నుండి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను సరఫరా చేయడానికి అవసరమైన గ్రిడ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోంది. కొత్త, మెరుగైన పునరుత్పాదక ఇంధన సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇస్తోంది. "నేడు నాటిన విత్తనం రేపటి ఫలం' అన్నట్లుగా పునరుత్పాదక ఇంధన రంగంలో మనం చేసే పెట్టుబడులు భవిష్యత్తులోస్వచ్ఛమైన శక్తిని, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిస్తాయి. పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను పెంచడం, సౌర, పవన, జల, బయోమాస్ వంటి స్వచ్ఛమైన ఇంధన వనరుల అభివృద్ధి వినియోగాన్ని ప్రోత్సహించడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పర్యావరణానికి హాని కలిగించని నేల ఆరోగ్యాన్ని కాపాడే వ్యవసాయ విధానాలను అవలంబించడం, హరిత రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పర్యావరణానికి హాని కలిగించని నేల ఆరోగ్యాన్ని కాపాడే వ్యవసాయ విధానాలను అవలంబించడం, ఎలక్ట్రిక్ వాహనాలు, ప్రజా రవాణా వ్యవస్థలను ప్రోత్సహించడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించడం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం, వ్యర్థాలను తగ్గించడం, వస్తువులను తిరిగి ఉపయోగించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా సహజ వనరులపై ఒత్తిడిని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ సాంకేతికతల్లో పెట్టుబడులను ఆకర్షించడం, పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడులను పెంచడం, సౌర, పవన, జల, బయోమాస్ వంటి స్వచ్ఛమైన ఇంధన వన



రుల అభివృద్ధి, వినియోగాన్ని ప్రోత్సహించడం. కాలుష్యాన్ని తగ్గించే వనరులను సమర్థవంతంగా ఉపయోగించే కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడం, అమలు చేయడం, లాంటి లక్ష్యాలున్నాయి. 2025 నాటికి ఈ దినోత్సవ లక్ష్యాలు మరింత నిర్దిష్టమైన చర్యలపై దృష్టిసారిస్తున్నాయి. ఇందులో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం, అటవీ నిర్మూలనను అరికట్టడం, నీటి వనరులను సంరక్షించడం, జీవవైవిధ్యాన్ని కాపాడటం వంటి అంశాలున్నాయి. దేశం తన జిడిపిలో సుమారు 2.5శాతం పర్యావరణ క్షీణతవల్ల నష్టపోతోందని అంచనా. పునరుత్పాదక ఇంధన వనరులలో పెట్టుబడులు పెట్టడం, స్థిరమైనపద్ధతులను అవలంబించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మనం ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించగలం. అయితే సౌర, పవనశక్తి వంటి వనరులు వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. నిరంతరాయంగా విద్యుత్‌సరఫరాను నిర్ధారించడం ఒక సవాలు. పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల కోసం తగినంత భూమిని గుర్తించడం, సేకరించడం కష్టంగా ఉంది. ఉత్పత్తి అయిన పునరుత్పాదక శక్తిని నిల్వ చేయడానికి సమర్థవంతమైన సరసమైన సాంకేతికతలను అభివృద్ధి చేయడం మరో సవాలు. పేదరికం నిరక్షరాస్యత వల్ల ప్రజల్లో పర్యావరణ స్పృహ తక్కువగా ఉండటం ఒక ప్రధాన సమస్య. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కావడంతో, పర్యావరణ నిబంధనలను అమలు చేయడంలో ఆర్థికాభివృద్ధిని కొనసాగించడంలో సమతుల్యతను సాధించడం కష్టంగా మారుతోంది. అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం కేటాయించే నిధులు, సాంకేతిక పరిజ్ఞానం కూడా పరిమితంగా ఉన్నాయి. "ఒకవైపు ఏరు, ఒకవైపు పులి' లా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేయడం ఒక క్లిష్టమైనపని. దేశంలో సుమారుగా 17శాతం అటవీ ప్రాంతం ఉంది. అయితే పెరుగుతున్న జనాభా, అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా ఈ శాతం తగ్గుముఖం పడుతోంది. "చెట్టు లేని చోట గాలి లేదు, నీరు లేదు, సుఖం లేదు" అని గుర్తించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచంలోని అత్యంత కాలుష్యపూరితమైన 30 నగరాల్లో 21 భారతదేశంలోనే ఉన్నాయి. "పొగలేని ఊరు, రోగం లేని మనిషి అరుదు" అనే సామెత ప్రస్తుత పరిస్థితికి అద్దంపడుతోంది. నీటి కొరత దేశంలో ఒకతీవ్రమైన సమస్యగా మారుతోంది. నీతిఆయోగ్ నివేదిక 2030నాటికి దేశంలోని అనేక ప్రాంతాలుతీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటాయి అని తెలిపింది. ఈ సవాళ్లను అధిగమించడానికి సమగ్రమైన వ్యూహాలను అమలు అవసరం. "నీరు లేని జీవితం నిస్సారం" అని గ్రహించాలి. "ఆదాయం కంటే ఆరోగ్యం మిన్న' అన్నట్లుగా పర్యావరణాన్ని కాపాడుకోవడం ఆర్థికంగా కూడా లాభదాయకం. పునరుత్పాదక శక్తిని సమర్థవంతంగా అనుసంధానించడానికి స్మార్ట్ గ్రిడ్ సాంకేతికతలను అభివృద్ధి చేయాలి. గ్రిడ్‌పై ఒత్తిడిని తగ్గించేందుకు చిన్నతరహా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ప్రోత్సహించాలి. బ్యాటరీ, ఇతర శక్తినిల్వ సాంకేతికతలలో పెట్టుబడులు పెట్టాలి. ఇతర దేశాల సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవాలి. వీటికి సమగ్రమైన, దీర్ఘకాలిక పరిష్కారాలను అమలుచేయడం అవసరం. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి సౌర, పవన, జల విద్యుత్ లాంటి పునరుత్పాదక ఇంధనవనరుల వినియోగాన్ని ప్రోత్సహించాలి. పారిశ్రామిక కాలుష్యాన్ని నియంత్రించడానికి కఠినమైన నిబంధనలు రూపొందించడమేకాదు! వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. నీటి సంరక్షణ పద్ధతులను అవలంబించాలి. కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి. 'చిన్న చిన్న రాళ్లే పెద్ద కొండను చేస్తాయి' అన్నట్లుగా ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేస్తే గొప్ప మార్పును తీసుకురావచ్చు. స్థిరమైన శక్తి వనరులను అభివృద్ధి చేయడం, శక్తి సామర్థ్యాన్ని పెంచడం, సహజ వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగించి మన భూమిని కాపాడుకోవచ్చు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించగలం. 'మనం మారితేనే యుగం మారుతుంది' అని గుర్తుంచుకోవాలి. 'చేయి కలిపితేనే విజయం'. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే స్వచ్ఛమైన శక్తి రంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించగలం. •

# ఆల్కహాల్ మత్తు వదిలేదెలా?


ఎల్. ఉపేందర్

ఆల్కహాల్ సేవించడం అనేది ఆయా దేశాల భిన్న సంస్కృతులు, నియమాలు, అక్కడి ప్రభుత్వాలా పాలసీల మీద ఆధారపడి ఉంటుంది. అందులో భాగంగానే తెలంగాణలో దేశంలోనే అన్ని రాష్ట్రల కంటే కొంత ముందు వరసలో ఉందని చెప్పవచ్చు. పురుషులు దాదాపు 46శాతం సేవిస్తే, మహిళలు 7శాతం సేవిస్తున్నారు. ఈ విషయంలో తగిన ఆలోచనలు, విశ్లేషణలు అవసరం. మానవ జీవితంలో ఆనందాన్ని అన్వేషించడం సహజం. కానీ కొన్ని సందర్భాల్లో, ఈ ఆనందాన్ని తప్పుదారి పట్టే మార్గాల్లో వెతకడం మన ఆరోగ్యానికే కాకుండా సమాజానికీ ముప్పుగా మారుతుంది. అలాంటి వాటిలో ఆల్కహాల్ మద్యం ఒకటి. ఇది ప్రస్తుత సమాజంలో మత్తుకు ప్రధాన పెనుభూతంగా నిలిచింది. అయితే, ప్రశ్న ఏమిటంటే – ఆల్కహాల్ మత్తుకు మందు ఏది? ఇది కేవలం శరీరాన్ని మాత్రమే కాక, మనస్సు, కుటుంబం, ఉద్యోగం, సమాజం ఇలా అన్ని కోణాల్లోనూ ప్రభావితం చేసే సమస్యగా మారింది. దీనికి పరిష్కారం శాస్త్రీయంగా, మానసికంగా, సమాజపరంగా, ప్రభుత్వ ఆలోచనలను వెతకాల్సిన అవసరంఉంది. ఆల్కహాల్ మత్తు అంటే, మద్యం సేవించడం వల్ల ఏర్పడే శారీరక, మానసిక ప్రభావాలు. మద్యం అతిగా సేవించడం వల్ల కేంద్ర నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మేదడలోని న్యూరో ట్రాన్స్ మీటర్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఫలితంగా మానసిక స్థితిలో మార్పులు వస్తాయి. చురుకుదనం తగ్గిపోవడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం తగ్గిపోవడం, స్థిరత్వం లేకపోవడం, దీర్ఘకాలంలో కాలేయం, గుండె, జీర్ణ వ్యవస్థ వంటి అవయవాలు కిడ్నీ, మెదడు వంటి అవయవాలను దెబ్బతీయగలదు. మానసికంగా డిప్రెషన్, ఎంగ్జైటీ వంటి సమస్యలకు కారణం అవుతుంది. చాలామందిమొదట మద్యం తాగడం ని 'ట్రై చేయడం'గా చూస్తారు. ఇది కొన్ని సందర్భాల్లో సరదా, ఒత్తిడి నుంచి రిలీఫ్ అనే మాయా భ్రమతో మొదలవుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా సినిమా, టీవీ మీడియా ప్రభావంవల్ల కూడా మద్యం వైపు ఆకర్షణ పెరుగుతుంది. ఒత్తిడి, డిప్రెషన్, ఉద్యోగ ఒత్తిడి, కుటుంబ సమస్యలు వంటి వాటినుంచి తప్పించుకోవడానికి తాత్కాలిక ఉపశమనం కోసం మద్యం వైపు వెళ్తున్నారు. మత్తు నుంచి బయటపడాలంటే మందు ఏంటి? ఆల్కహాల్ మత్తుకు మందు శారీరకంగా మాత్రమే కాకుండా మానసిక, సామాజిక కోణాల్లోనూ ఉండాలి. కాబట్టి దీన్ని విస్తృతంగా నాలుగు ప్రధాన మార్గాల్లో చూడొచ్చు. స్వీయ అవగాహన అవసరం. ముందుగా, మత్తు వల్ల కలిగే నష్టాన్ని పూర్తిగా గ్రహించాలి. ఇది జీవితాన్ని ఎలా నాశనం చేస్తుందో తెలుసుకోవాలి. ఒకసారి స్పష్టమైన అవగాహన వస్తే, మానసికంగా దాన్ని నివారించేందుకు చొరవ తీసుకోవచ్చు. "నాకు ఇది అవసరమా?' అనే ప్రశ్నను రోజూ అడుగుకుంటూ మద్యం మీద ఆధారపడే అలవాట్లను విడిచిపెట్టడం మొదలు పెట్టాలి. బాధ్యతాయుతంగా చెప్పాలంటే, ఆల్కహాల్ మత్తుకు శరీరంలో సహాయపడే కొన్ని ఔషధాలు ఉన్నాయి. ఇవి డిటాక్స్ ట్రీట్మెంట్ నుంచి బిహేవియరల్ థెరపీవరకు విస్తరించబడ్డాయి. ఉదాహరణకు నాల్ట్రెక్సోన్ ఇది మద్యం తాగాలనే ఆకాంక్షను తగ్గిస్తుంది. ఆకంప్రోసేట్ మానసికంగా మద్యం మీద ఉన్న ఆధారాన్ని తగ్గించేందుకు సహాయపడుతుంది. డిసల్ఫిరామ్ మద్యం తాగిన తర్వాత శరీరంలో అసహన ప్రభావాలను కలిగించే ఔషధం. ఈ మందులను వైద్యుల పర్యవేక్షణలోనే వాడాలి. స్వీయ వైద్యం ప్రమాదకరం. కౌన్సెలింగ్, థెరపీ ఒక వ్యక్తి మత్తునుంచి బయట పడాలంటే, అతని మనస్తత్వాన్ని మార్చడం అత్యవసరం. మానసిక ఆరోగ్య నిపుణుల సహాయంతో కౌన్సెలింగ్ తీసుకోవడం, థెరపీలకు హాజరవడం వలన మత్తుకు పునరాగమనాన్ని అడ్డుకోవచ్చు. సైకోథెరపీ, బిహేవియరల్ థెరపీ, వంటి విధానాలు ఎంతోప్రయోజనకరంగా ఉంటాయి. సమాజ, కుటుంబ మద్దతు వ్యక్తి పునరుద్ధరణలో కుటుంబం, స్నేహితుల పాత్ర ఎంతోకీలకం. వారికి మద్దతుగాఉండటం, విముఖత చూపకుండా సానుకూలంగా సహాయం చేయడం, అతనిలో మార్పురావడానికి ఆత్మవిశ్వాసం నింపడం అవసరం. అలాగే, సమాజస్థాయిలో మత్తు వ్యసనంపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలి. ధ్యానం, యోగా, ఇవి మానసికంగా స్థిరత కలిగించి మత్తు మీద ఉన్న ఆకర్షణను తగ్గిస్తాయి. ఇది మత్తుమీద ఉన్న మక్కువను తగ్గించుతుంది. అవసరమైన సందర్భాల్లో రిహాబిలిటేషన్ సెంటర్లు, డీఅడిక్షన్ సెంటర్ల సహాయం తీసుకోవాలి. ప్రజల మానసిక, ఆరోగ్యస్థితులను బట్టి ప్రభుత్వాల ప్రచారాలు ఉండాలి. కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరగాలి. ఆల్కహాల్ మత్తుకు మందు ఏది?' అనేది కేవలం ఔషధంపైనో, ప్రభుత్వాల పైనో ఉండరాదు. వ్యక్తిగత సంకల్పం, కుటుంబ మద్దతు, వైద్య సహాయం సమాజ కట్టుబాట్లపై ఆధారపడు తుంది. మత్తు నుంచి బయట పడేందుకు శక్తివంతమైన మందు అంటే – అవగాహన, ఆశ, మారాలనే సంకల్పమే. అలాంటి సంకల్పం కలిగినప్పుడు ఎలాంటి మత్తు నుండి అయినా విముక్తి సాధ్యమే. •

# పుస్తకం మస్తిష్క వికాస సాధనం!

బి.మధుపాళి

స్మార్ట్‌ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత, తపన కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. నేటి డిజిటల్ యుగంలో లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకోవాలి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు అని నమ్మాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పని సరిగా సమయం ఇవ్వాలి. వారు ఇతర ఆసక్తిగల అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాల ప్రాధాన్యం, వాటి అపార శక్తి సామర్థ్యాలను ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించేందుకు ప్రతియేటా 23 ఏప్రిల్ రోజున ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం (వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే)" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 2025 వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ దినోత్సవ ఇతివృత్తంగా ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సాహిత్య పాత్ర" అని అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవ వేదికగా విద్య, సాహిత్యం, అవగాహన, సమగ్రాభివృద్ధి సాధనలో పుస్తకాల పాత్ర వెలకట్టలేనిది ప్రచారం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతున్నది. చదువును నమ్మినవాడు ఎన్నటికీ చెడిపోడని, మనం నేర్చుకున్న ప్రతి విషయం మనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యావేత్తలు మాత్రమే సమాజంలో గుర్తింపు, గౌరవాలను పొందుతారని తెలుసుకోవాలి. 'పుస్తకం ఓ నిశ్శబ్ద విజ్ఞాన విస్ఫోటనం' అని గుర్తించిన వారు జీవితంలో ఎత్తు పల్లాలను సునాయాసంగా అధిగమిస్తారు. ప్రముఖుల జీవిత చరిత్రలు చక్కని మార్గాన్ని చూపుతాయి. 'స్వానుభవంతో నేర్చుకున్న వారుఅవివేకులు, ఇతరుల తప్పుడు అనుభవాలతో నేర్చుకున్నవారు వివేకవంతులు" అనే నినాదం విన్నాం. నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే



సూత్రం పాటిస్తూ పుస్తకాలు కొనడానికి, వ్యక్తిగత లైబ్రరీ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది, మెదడు చురుకుగా పనిచేస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేధావుల జీవిత చరిత్రలు మనకు చక్కని మార్గనిర్దేశనం చేస్తూ, ప్రేరణగా నిలుస్తాయి. పుస్తక పఠనంతో విజ్ఞాన సముపార్జన జరిగి సరైన ఉద్యోగం, సమాజంలో గుర్తింపు దొరుకుతాయి. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో పౌర సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను, జీవన సాఫల్య ఫలితాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోయిన యెడల మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒకటి లేదా రెండు గంటలైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏటా వంద వరకు పుస్తకాలు చదివే విధంగా మనజీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి సగటున 10 గంటలు చదివే అలవాటు ఉన్నవారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్తక పఠనానికి అధిక సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదావృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి అలవాటు. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ ముక్క పెట్టి లేదా పేజీ మూల మలిచి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. •

# అమరావతి వార్త

## సిఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రోజకు తగిన గుణపాఠం చెప్తాం : ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్22,ప్రభాతవార్త :** వైసిపి నాయకురాలు ఆర్కే రోజా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పై ఇష్టానుసారం నోరు పారేసుకుంటున్నారని, మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే తగిన గుణపాఠం చెప్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...వైసిపి నేతల మాటలు రోజురోజుకి శృతి మించి పోతున్నాయని, చేసిన అకృత్యాలకు ఈ రోజు మూల్యం చెల్లించుకుంటున్నారని ఒక మహిళ ను నిర్బంధించి, చిత్ర హింసలు పెట్టిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయితే దానిని కూడా అక్రమం, అధర్మం అంటూ మాట్లాడుతూ, ఒక దుర్మార్గమైన వ్యక్తికి మద్దతుగా నిలవటం చూస్తుంటే, మహిళలు రోజాను చూసి అసహ్యించుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్, ఫైబర్ నెట్ కుంభకోణాలు అంటున్న రోజా వైఖరి చూస్తుంటే దొంగే, దొంగా అని అరిచినట్లు ఉంది.వైసిపి నేతలు అధికారంలో ఉన్నప్పుడు పంచభూతాలను సైతం వదలకుండా దోచేసి, నేడు నీతి వాక్యాలు బోధిస్తే నమ్మడానికి ప్రజలుఎవరు సిద్ధంగా లేరు.ఆడుదాం ఆంధ్రా పేరుతో ఆర్కే రోజా చేసిన స్కాం పై త్వరలోనే విచారణ మొదలు కాబో తున్నదని, రోజా జైలుకి వెళ్ళటానికి సిద్దంగా ఉండాలని హెచ్చరించారు.టీడీపీ ఎమ్మెల్యే లను ప్రజలు చెప్పుతీసుకుని కొడతారన్న రోజా వ్యాఖ్యలు ఆమె దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. వైసిపి నేతలు అధికారంలో ఉన్నప్పుడు ఇష్టానుసారం దోచుకుని తింటే, 5ఏళ్ళు కంటికి కనపడకుండా తిరిగారని ఎద్దేవా చేశారు.చంద్రబాబు నాయుడు ఆయన సొంత డబ్బుతో అమరావతిలో ఇంటి నిర్మాణానికి స్థలం కొనుగోలు చేశారని, జగన్ రెడ్డి లాగా ప్రజాధనాన్ని దోచుకొని తిని బెంగుళూరు ప్యాలెస్ లు నిర్మించుకోవడం లేదన్న విషయం రోజా గుర్తు పెట్టుకోవాలి. అవినీతి నేతలతో నిండిపోయిన పార్టీ అవినీతి గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వెళ్ళించటమేనన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవిశ్రాంతం పని చేస్తూ, పెట్టుబడులు తీసుకొని వస్తే, దాని మీద కూడా విషం చిమ్ముతున్నారని, ఇకనైనా ఇటువంటి చిల్లర వ్యాఖ్యలు మానుకోకపోతే, వైసిపి పార్టీ కనుమరుగుకాక తప్పదన్నారు.

## గుంటూరు జిల్లా వాసులకు మూడు రోజుల పాటు వైద్య పరీక్షలు

**గుంటూరు తూర్పు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉపాధ్యాయుల సాధారణ బదిలీల కొరకు వైద్య పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంటూరు సమగ్ర వైద్యశాల నందు 24వతేదీ నుండి 26వతేదీ వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని వైద్యశాల సూపరింటెండెంట్ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఉద్యోగ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల మధ్యలో రావాలన్నారు. ధృవీకరణ పత్రం కోసం రూ.1500లు కౌంటర్ నందు చెల్లించాలని, ఇతర వివరాలకు : 9963766638 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## నగర మేయర్ ఎన్నికకు 28న ప్రత్యేక సమావేశం

### నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం



**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్22,ప్రభాతవార్త :** గుంటూరు నగర మేయర్ ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారు మంగళవారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసియున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి నోటిఫికేషన్ ఉత్తర్వులననుసరించి, రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ ఐ.ఎ.యస్ ఈ నెల 28న ఉదయం 11 గంటలకు మేయర్ ఎన్నిక నిర్వహించాలని, ఈ ఎన్నికకు గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ్ ని ఎన్నికల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వువులు జారీ చేశారు. ఎన్నికల అధికారి వారిచే ఈ నెల 24 లోపు గుంటూరు నగర పాలక సంస్థ కార్పోరేటర్లకు, ఎక్స్ అఫిషియో సభ్యులకు మేయర్ ఎన్నికకు సంబంధించి 28న ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరు కావలసినదిగా, ఫారం 2 నోటీసులు అందించబడతాయి. షెడ్యులు ప్రకారం ఈ నెల 28న ఉదయం 11 గంటలకు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నందు ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్ అధ్యక్షతన జరిగే సమావేశంలో మేయర్ ఎన్నిక జరుగుతుందని ఎలక్షన్ అథారిటీ, సి.డి.యం.ఎ డాక్టర్ పి. సంపత్ ఐ.ఎ.యస్ ఉత్తర్వులు జారీచేశారు.

## ప్రజల దృష్టి మళ్ళించేందుకు చంద్రబాబు యత్నం

- -డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా పీఎస్ఆర్, రాజ్ కేసిరెడ్డిల అరెస్టు
- -ఉర్సు సంస్థకు రూ.3వేల కోట్ల విలువైన భూమి 99 పైసలకు కట్టబెట్టారు
- -రాజధాని నిర్మాణంలో రూ.వేల కోట్ల అవినీతి
- -ఎన్నికల హామీల అమలులో ఘోర వైఫల్యం
- -దేశంలోనే 11 నెలల్లో ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం ఇదే
- -వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు తాజా అరెస్ట్‌ల డ్రామా

**- మండిపడ్డ మాజీ మంత్రి అంబటి రాంబాబు**

**గుంటూరుతూర్పు,ఏప్రిల్22,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరుగుతున్న కూటమి ప్రభుత్వ అవినీతి పాలన నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు, లిక్కర్ స్కాం అంటూ రాజ్ కేసిరెడ్డిలను అరెస్ట్ చేశారని మాజీ మంత్రి, వైయస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ సూట్‌కేస్ కంపెనీ ఉర్సుకు విశాఖలో రూ.3వేల కోట్ల విలువైన భూమిని కారుచౌకగా కట్టబెట్టారని, రాజధాని అమరావతిలో కోట్ల రూపాయల కమిషన్ల విలువైన పనులను కావాల్సిన వారికి కట్టబెట్టి కోట్లాధి రూపాయలు కమీషన్లుగా దండుకుంటున్నారని ఆరోపించారు. వీటిపై ప్రజల్లో జరుగుతున్న చర్చ నుంచి వారి దృష్టిని మళ్ళించేందుకే ఈ తాజా అరెస్ట్‌ల డ్రామాకు చంద్రబాబు తెరతీశారని మండిపడ్డారు. ఇటువంటి దుర్మార్గాలకు చంద్రబాబు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తనకు నచ్చని వారిని ఎవరినైనా సరే అరెస్ట్ చేసేస్తాననే పద్ధతిలో ఈ ప్రభుత్వం నడుస్తోంది. తాజాగా ఐపీఎస్ ఆఫీసర్ పీఎస్ఆర్ ఆంజనేయులును హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఆయన ఏపీలో అనేక చోట్ల పనిచేశారు. నీతి, నిజాయితీ కలిగిన అధికారిగా గుర్తింపు పొందారు. పదోన్నతులతో డీజీపీ స్థాయికి వచ్చారు. డీజీపీ కావాల్సిన అధికారిని ఈ కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసింది. గతంలో ఒక కేసులో ఆనాటి ఇన్వెస్టిగేటీవ్ ఆఫీసర్లుగా ఉన్న ఐపీఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్ గున్నీలపై కూడా ఎదురు కేసులు నమోదు చేశారు. వారిద్దరూ యాంటిసిపేటరీ బెయిల్ తెచ్చుకున్నారు. ఆనాడు ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పీఎస్ఆర్ ఆంజనేయులు పనిచేస్తున్నారు. ఆయన కోర్ట్‌కు వెళ్ళలేదు, యాంటిసిపేటరీ బెయిల్ తెచ్చుకోలేదు. ఈ రోజు హఠాత్తుగా ఆయనను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు.

**డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు సిద్ధహస్తుడు...**

ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను అమలు చేయలేకపోతున్నాను, బడ్జెట్ చూస్తుంటే భయం వేస్తోందంటూ మాట్లాడుతున్నారు. ఆయన మాటలు చూస్తూ చంద్రబాబు అబద్దాల కోరు అని జనం చర్చించుకుంటున్నారు. ఒక్క హామీని కూడా నెరవేర్చని దుర్మార్గమైన పాలన సాగుతోంది. దీనిపై ప్రజల దృష్టిని మళ్ళించేందుకు తాజాగా ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును అరెస్ట్ చేశారు. ఉర్సు అనే కంపెనీకి విశాఖలో మూడు వేల కోట్ల రూపాయల ఆస్తిని కేవలం 99 పైసలకు ఎకరం చొప్పున ఇచ్చేశారు. ఇది దోపిడీ కార్యక్రమం కాదా? ఇది ప్రజలు చర్చించుకోకుండా పీఎస్ఆర్ ఆంజనేయులు, లిక్కర్ స్కాం అంటూ రాజ్ కసిరెడ్డిలను అరెస్ట్ చేసి, దానిపై పెద్ద హంగామా సృష్టిస్తున్నారు. మరోవైపు రాజధాని పేరుతో విపరీతంగా వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకువస్తున్నారు. ఆ సొమ్ముతో కాంట్రాక్ట్‌లకు ఇస్తూ, వారి నుంచి కమిషన్లు దండుకుంటున్నారు. ఈ పనులకు రెండో తేదీన అమరావతిలో రెండోసారి శంకుస్థాపనకు ప్రధానమంత్రిని ఆహ్వానించారు. విపరీతమైన దోపిడీతో రాష్ట్రం సతమతమవుతోంది. లిక్కర్, ఇసుక, మట్టి పేరుతో ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారు. రాష్ట్రంలోని టీడీపీ నాయకులు, చంద్రబాబు, లోకేష్‌లు విపరీతంగా దోచుకుంటూ, ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. కేవలం పదకొండు నెలల్లో ఇంత పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ప్రభుత్వం దేశంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం ఒక్కటే. ఏపీలో లిక్కర్ స్కాం అంటూ హడావుడి చేస్తున్నారు. ప్రభుత్వమే లిక్కర్ అమ్ముతుంటే, దానిలో కుంభకోణం ఎలా జరుగుతుంది. ఒక్క కొత్త డిస్టలరీకి కూడా వైయస్ జగన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. గత ప్రభుత్వం కన్నా తక్కువ రేట్లకే మద్యం విక్రయించాం, బెల్ట్ షాప్‌లను తొలగించాం దీనికి ఎవరైనా లంచాలు ఇస్తారా? పర్మిట్ రూంలు ఎత్తేస్తే లంచాలు ఇస్తారా? అన్ని డిస్టలరీలకు అర్డర్లు ఇచ్చాం. దీనిలో ఏదో స్కాం జరిగిపోయిందంటూ చంద్రబాబు హంగామా చేస్తున్నారు.



**రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు....**

కూటమి ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను ఉపయోగించుకుని తప్పుడు కేసులతో ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రభుత్వాలు శాశ్వతంగా ఉంటాయా? చంద్రబాబే శాశ్వతంగా సీఎంగా ఉంటారా? సీఎంలు మారితే ఎవరిని పడితే వారిని అరెస్ట్ చేయవచ్చా? డీజీపీలుగా పనిచేసిన వారిని కూడా అరెస్ట్‌లు చేయవచ్చా? ఏమిటీ ఈ అన్యాయం? కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ దుర్మార్గాలపై న్యాయస్థానాలు వాతలు పెడుతున్నా వారికి బుద్ధి రావడం లేదు. పోసాని కృష్ణమురళిపై బీఎన్ఎస్ 111 సెక్షన్ పెట్టినందుకు సదరు విచారణాధికారిని కోర్ట్ ఎదుట హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది. ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తి మీద ఎక్స్‌ట్రార్షన్ సెక్షన్ కింద కేసు నమోదు చేస్తే, కోర్ట్ దానిని తీవ్రంగా ఆక్షేపించింది. అవసరమైతే డీజీపీని కోర్ట్‌కు పిలుస్తామని కూడా హెచ్చరించాయి. కలకాలం చంద్రబాబే సీఎంగా ఉండరని గుర్తుంచుకోవాలి. పరిపాలన చేయలేక, కక్షసాధింపులతో పనిచేస్తున్నారు. కూటమి పార్టీలకు ఓటు వేసిన వారు సిగ్గుపడేలా పరిపాలన చేస్తున్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని పాలన చేయాలనుకున్న వారు ఎవరూ మనజాలలేదు. గోరంట్ల మాధవ్ వ్యవహారంలో పదకొండు మంది పోలీస్ అధికారులను సస్పెండ్ చేశారు. ఇది కక్షసాధింపు చర్యలు కావా? నిజంగా పోలీసులు తప్పు చేశారని నిర్ధారిస్తే దీనికి బాధ్యత వహించి హోంమంత్రి రాజీనామా చేయాలి. డీజీపీ నుంచి కిందిస్థాయి అధికారుల వరకు పోలీసులు ఆలోచించాలి. మీ తోటి అధికారులను కక్షసాధింపుల్లో భాగంగా తప్పుడు కేసులతో మీతోనే అరెస్ట్ చేయించింది. ఇదే పద్ధతి కొనసాగితే రేపు ప్రభుత్వాలు మారితే మీమ్మల్ని కూడా అరెస్ట్ చేసేయవచ్చు కదా? ఈ సంప్రదాయం వల్ల ఎవరికి నష్టం జరుగుతోంది? ప్రతి ఐపీఎస్ అధికారి దీనిపై ఆలోచించుకోవాలి.

## హత్య కేసులో నిందితుని అరెస్టు

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** హత్య కేసులో నిందితుడిని టూటౌన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వివరాలను సి.ఐ. హైమారావు విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. బరంపేటకు చెందిన జి.వెంకటేష్‌ను నిందితుడు ఆకుల కిషోర్ ఈ నెల 19వతేదీన ఉద్దేశపూర్వకంగా దాడి చేసి హత్యగావించాడు. 19వతేదీ అర్ధరాత్రి సమయంలో



మృతుడు వెంకటేష్ పై కిషోర్ కర్రపై దాడి చేసి తల పగులకొట్టాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వెంకటేష్ చికిత్స పొందుతూ 20వతేదీన మృతిచెందారు. నిందితుడు కిషోర్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఎస్.ఐ. ప్రియాంక ఆధ్వర్యంలో విజయవాడలో ఉన్న కిషోర్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు సి.ఐ. హైమారావు తెలియజేశారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** యానిమేషన్ సంస్థ మోసం చేయడంతో పట్టణానికి చెందిన గూండా నాగేశ్వరరావు (55) గుండెపోటుతో కనుమూశారు. మంగళవారం స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన యుపిక్స్ పేరుతో యానిమేషన్ కార్యాలయాన్ని కిరణ్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లాతో పాటు నరసరావుపేటకు చెందిన పలువురు కిరణ్‌ను నమ్మి భారీగా పెట్టుబడులు పెట్టారు. మృతుడు నాగేశ్వరరావు ఈ నేపథ్యంలోనే లక్షల రూపాయలను కిరణ్‌ను వ్యాపారం కొరకు అప్పుగా ఇచ్చారు. కొన్నాళ్ళు వడ్డీలను సక్రమంగా చెల్లించిన కిరణ్ గత కొద్ది నెలల నుండి కనిపించడం లేదు. దీంతో తాను లక్షల రూపాయలను పోగొట్టుకున్నాననే మానసిక వేదనతో నాగేశ్వరరావు గుండెపోటుకు గురై మృతిచెందారు.

## పాటదారులను మోసం చేసిన కేసులో నిందితుల అరెస్టు

**రేపల్లె(నిజాంపట్నం), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** పట్టణంలో అనధికారికంగా చీటిపాటలు వేయటమేకాకుండా పాటదారులకు నగదు ఇవ్వకుండా మోసం చేసిన కేసులో నిందితులను అరెస్ట్ చేశామని పట్టణ సిఐ మల్లికార్జునరావు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో



ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ 3వ వార్డుకు చెందిన ఉల్లంగుంట రమణ, ఉల్లంగుంట రత్తయ్యలు అనధికారికంగా చీటిపాటలు వేసేవారన్నారు. చీటిపాటలు వేసి పాటదారులకు సుమారు కోటి 70లక్షల రూపాయలు ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఆయన తెలిపారు. బాధితులలో ఒకరైన వీసం మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. సమావేశంలో ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుని మృతి

**మాచర్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఈ నెల 16వ తేదీన సుమారు 65 సంవత్సరాలున్న వృద్ధుడు అనారోగ్యం కారణంగా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో 108 ద్వారా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అదేరోజు సాయంత్రం మెరుగైన వైద్యం కోసం పోలీసు ఎస్కార్ట్ ద్వారా నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. చికిత్స పొందుతూ 21వ తేదీన మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వృద్ధుని ఆచూకీ తెలిసినవారు పోలీసులను సంప్రదించాలని తెలిపారు.



## కొండపాటూరు తిరునాళ్లలో ఇరువురి మధ్య ఘర్షణ

### ఒకరికి తీవ్రగాయాలు

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాలోని కొండపాటూరు గ్రామంలో పోలేరమ్మ అమ్మవారి తిరుణాల సందర్భంగా జరిగిన మహోత్సవంలో ప్రముఖ దిన పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయునిపై దాడి జరిగింది. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన బసివి రెడ్డి వరదరాజులు పై అదే గ్రామానికి చెందిన కోలాటం శివనాగ ప్రసాద్ దాడి చేసి తీవ్రగాపరిచాడు. ప్రసాద్ వరదరాజులుకు మధ్య ఉన్నపాత కక్షల నేపద్యంలో ఈ దాడి జరిగినట్లుసమాచారం. తిరునాళ్ళలో అదునుచూసి పాత్రికేయునిపై దాడి చేశాడని బాదితుడు తెలిపాడు..ఈ మేరకు క్షతగాత్రుడిని చికిత్సనిమిత్తం బాపట్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.



## సాంఘిక బహిష్కరణపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

సత్తెనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో దళితులను సాంఘిక బహిష్కరణకు గురి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం వివిధ ప్రజా సంఘాల నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ ఇటువంటి దుశ్చర్య జరగడం సిగ్గుచేటన్నారు. ఈ నెల 16న మల్లాం గ్రామానికి చెందిన దళిత యువకుడు పల్లపు సురేష్ అదే గ్రామానికి చెందిన వలిశెట్టి జల్లిబాబు గృహంలో విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పల్లవి సురేష్ మృతిచెందారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిందిపోయి దళిత సామాజిక వర్గం మొత్తాన్ని సాంఘిక బహిష్కరణకు గురి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. సమావేశంలో జొన్నలగడ్డ విజయ్‌కుమార్, వైకాపా నాయకులు కోడిరెక్క దేవదాస్, పెద్దింటి నాగేశ్వరరావు, పోతుల సంగీతరావు, గుంటూరు మాణిక్యరావు పాల్గొన్నారు.

## ఏఎన్యూ పరిధిలో సజావుగా న్యాయశాస్త్రం పరీక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** వర్సిటీ పరిధిలో మంగళవారం నుంచి న్యాయశాస్త్రం కోర్సులైన ఎల్ఎల్ఎమ్ ప్రథమ సెమిస్టర్ (రెగ్యూలర్,సప్లిమెంటరీ) మూడేళ్ళ ఎల్ఎల్‌బి ప్రథమ సెమిస్టర్,ఐదేళ్ళ బిఏ ఎల్ఎల్‌బి ఐదవ సెమిస్టర్ పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయ పరిధిలోని గుంటూరులో రెండు, నరసరావపేటలో ఒకటి,విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఒకటితోపాటు ప్రకాశం జిల్లాలోని ఒక పరీక్షా కేంద్రంలో పరీక్షలు ప్రారంభమయ్యాయి.



పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరిగే తీరును తనిఖీ బృందాలు తనిఖీ చేశాయి.రెండు పరీక్షా కేంద్రాల్లో చూచిరాతకు పాల్పడుతున్నర ఇద్దరు విద్యార్థులను తనిఖీ బృందాలు మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు చేశాయి.విశ్వవిద్యాలయం పిజీ,వృత్తి విద్యా కోర్సుల పరీక్షల సమన్వయకర్త ఆచార్య ఎం.సుబ్బారావు విశ్వవిద్యాలయం పరీక్షా కేంద్రంలో పరీక్షలు జరిగే తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా,పరీక్షల నిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అన్ని చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

## మోటారు సైకిళ్ల దొంగలు అరెస్టు

### -22 ఎలక్ట్రిక్ బైకుల స్వాధీనం

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి డిసిపి కెజివి సరిత పర్యవేక్షణలో సెంట్రల్ ఏసిపి దామోదరరావు అధ్వర్యంలో మాచవరం పోలీస్ స్టేషన్ సిఐ సిహెచ్ ప్రకాష్ తన సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఈ ఎస్ఐ ఆస్పత్రి సమీపంలో రెండు ఎలక్ట్రిక్ బైకులపై ముగ్గురు వ్యక్తులు వెళ్తూ వారిని గమనించి వెనక్కు తిప్పుకొని పారిపోవడానికి యత్నించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు వారి నుండి సుమారు రూ.10లక్షల విలువ చేసే 22 ఎలక్ట్రిక్ బైకులను స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో ఎసిపి దామోదరరావు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతానికి చెందిన షేక్ భాషా, అదే ప్రాంతం ఉండి ప్రాంతానికి చెందిన జక్కంశెట్టి దుర్గాప్రసాద్,విజయవాడ వాంబే కాలనీకి చెందిన సయ్యద్ యూసఫ్‌లను ఈ కేసులో అరెస్ట్ చేసామని వెల్లడించారు. షేక్ భాషా పదో తరగతి వరకు చదువుకొని కొంత కాలం డ్రైవరుగా పనిచేసి అనంతరం ఎలక్ట్రిక్ బైకులను రిపేరు చేయడం నేర్చుకొని మెకానిక్ షాపును ఏర్పాటుతు చేసుకున్నాడు. మెకానిక్‌గా పనిచేయగా వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోక పోవడంతో ఏ విధంగానైనా డబ్బులు సంపాదించాలని తాను నేర్చుకొన్న మెకానిక్ పనితో ఎలక్ట్రికల్ బైకులను చోరీ చేసి వాటిని అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేయాలని నిర్ణయించుకొని పార్క్ చేసి ఉన్న ఎలక్ట్రిక్ బైక్‌లను వైర్‌లు కలిపి దొంగతనం ఏయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో అతనికి అతని మిత్రులు అయిన జక్కంశెట్టి దుర్గాప్రసాద్,సయ్యద్ యూసప్‌లతో కలిసి చోరీలు చేయడం ప్రారంభించారు. 5 నెలల కాలంలో ఏలూరు,తాడేపల్లి గూడెం,రాజమంత్రి,కైకలూరు, తాడేపల్లి,విజయవాడ ప్రాంతాల్లో సుమారు రూ.10 లక్షల విలువైన 22 ఎలక్ట్రికల్ బైకులను చోరీ చేశారు. సాంకేతిక ఆధారాల ఆధారంగా మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ చోరీ కేసులను ఛేధించడంలో కీలకంగా వ్యవహరించిన మాచవరం సిఐ,మాచవరం ఎస్ఐతో పాటు సిబ్బంది రమేష్,ఎమ్.సుభాష్‌కుమార్. తరుణ్‌కుమార్‌లను ఈ సందర్భంగా అభినందించారు.

## కన్నుల పండువగా పోలేరమ్మతల్లి తిరునాళ్ల

- -భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం
- -ప్రత్యేక ఆకర్షణగా భారీ విద్యుత్ ప్రభలు

**కాకుమాను,ఏప్రిల్22,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన స్వయంభూ శ్రీ కొండపాటూరు పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.మంగళవారం వేకువ జాము నుండే వివిధ సుదూర ప్రాంతాల నుండి ఎడ్లు బండ్లు ,ట్రాక్టర్లు,ద్విచక్ర,బస్సులలో భారీగా తరలివచ్చారు.ఆలయ పరిసర ప్రాంతాలాన్ని కూడా కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఈ ఓ బత్తుల.సురేష్ బాబు,ఆలయ కమిటీ చైర్మన్ ముత్తి నేని.అనిల్ కుమార్ లు ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేసినారు .ఆలయం చుట్టూ చలువ పందిళ్ళు,త్రాగు నీరు,ప్రత్యేక క్యూ లైన్ లు ఏర్పాటు చేసినారు.ఆలయం చుట్టూ ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ లో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోతుంది.రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.అమ్మవారి జాతరలో ప్రధాన ఘట్టం అయిన సిరిమాను మహోత్సవం ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన కుంకుమ బండ్లతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి సిడి పెండ్లి కొడుకును ఊరేగింపుగ ఆలయం వద్దకు తీసుకువెళ్ళారు.మేక పోతుకు పూజ ప్రత్యేక పూజలు చేయడంతో సిడిమాను మహోత్సవం ప్రారంభమైనది.సిరిమాను మహోత్సవం లో పాల్గొనేందుకు వెళదిగా భక్తులు పోటీ పడ్డారు.సిరిమాను చివరన ఉన్న బోను కు జీడి కాయలు విసురుతూ అవి తిరిగి తమ వద్దకు చేరుకుంటే మనసులో కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.సిడిమాను ఊరేగింపులో భాగంగా సిరిమాను కు వార్లు పొసేందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రత్యేక ఆకర్షణగా భారీ విద్యుత్ ప్రభలుకొండపాటూరు పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా భారీ విద్యుత్ ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వివిధ ప్రాంతాల నుండి భక్తులు మొక్కుబడులు ప్రభలు కనులకు విందుగా ఏర్పాటు చేశారు.విద్యుత్ ప్రభలను చూసేందుకు భారీగా భక్తులు ఆసక్తి చూపారు.భక్తుల సేవలోఅమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు తమ వంతుగా సేవ అందించేందుకు అనేక మంది ముందుకు వచ్చారు.ప్రధానంగా త్రాగు నీరు,మజ్జిగ,అల్పాహారం దారిపొడవునా జాతరకు వచ్చు భక్తులకు అందజేస్తూ భక్తుల కు తమ వంతుగా సేవలందించారు.పటిష్ట బందోబస్తులక్షలాదిగా హాజరవుతున్న పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళ కు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా భారీగా పోలీసు బందోబస్తు నిర్వహించారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక రోడ్డు మార్గాలను ఏర్పాటు చేశారు.గ్రామంలో ఎటువంటి అసంఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినారు.సీసీ కెమెరాలు,తో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.అందరి సహకారంతో విజయవంతం స్వయంభూ శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి అందరి సహకారంతో నే సాధ్యం అయినట్లు ఆలయ ఈ ఓ బత్తుల సురేష్ బాబు,ఆలయ కమిటీ చైర్మన్ ముత్తినేని.అనిల్ కుమార్ లు తెలిపారు.జాతర సంప్రదాయం గా సక్రమంగా జరిగేందుకు కృషి చేసిన గ్రామ ప్రజలకు ,వివిధ శాఖల అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజారోగ్యానికి సిఎం చంద్రబాబు పెద్ద పీట

## -తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరు తూర్పు,ఏప్రిల్22,ప్రభాతవార్త :** .గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి



సేవలు అందిస్తామని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే నసీర్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదలు అప్పుచేసి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొని అప్పుల పాలైన పేద,మధ్యతరగతి కుటుంబాలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందేందుకు చికిత్స అనంతరం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదిస్తే తగిన ధ్రువీకరణ పత్రాలు తీసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేస్తామని చెప్పారు. ఈ విధంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సుమారు 250 కుటుంబాలు లబ్ధి పొందాయని ఇప్పటి వరకు రూ.1.80 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందించామని వెల్లడించారు. తాజాగా 11 కుటుంబాలకు రూ.26 లక్షలు విలువైన చెక్కులు మంజూరు కావడంతో అర్హులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. సీఎం రిలీఫ్ ద్వారా బాధితులకు కుటుంబానికి ఆర్థిక ఆసరా కల్పిస్తున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో కేవలం ఎనిమిది నెలల కాలంలోనే అనేక వైద్య పరికరాలు, సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. సీఎం చంద్రబాబు, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో మరింత వైద్య సేవలు అందించబోతున్నామని వెల్లడించారు.

## రాఘవ మృతి తీరనిలోటు

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** పట్టణంలోని 17వ వార్డుకు చెందిన టిడిపి యువనాయకుడు రావూరి రాఘవేంద్ర(రాఘవ)మృతి తనను ఎంతగానో బాధించిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. రాఘవ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మంగళవారం రాఘవ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాఘవ అందరితో కలుపుగోలుగా ఉంటూ, అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేవాడన్నారు. మంచి యువ నాయకుడిని కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర వెంట తానికొండ లక్ష్మీనారాయణ, పిన్నమనేని కోటేశ్వరరావు, చిలకా విజయ్, శెట్టి లింగేశ్వరరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, తోడేటి సుబ్బారావు తదితరులున్నారు.



# పార్టీ శ్రేణులకు అండగా ఉంటాం

## -దాడిని ఖండించిన రజని

**యడ్లపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ గ్రామ ఉపసర్పంచ్ శ్రీధర్ దాడిలో గాయపడిన సంఘటన చోటు చేసు కుంది. సంఘటనకు సంబంధించిన విషయం తెల్సుకొని ఆయన ఇంటికి వచ్చి దాడికి సంబంధించి వివరాలను అడిగి తెల్సుకున్నారు మాజీ మంత్రి విడదల రజని. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, సోమవారం రాత్రి కొందరు ప్రణాళికాబద్దంగా దాడి చేసి శ్రీధర్‌ను గాయపర్చారని అరోపించారు. పథకం ప్రకారమే అమరావతి పోలీస్టేషన్‌కు వచ్చేలా చేశారని,



ఉన్నవ గ్రామంలో ఉంటున్న మండెపూడి వాసి సామినేని ధనుంజయరావును తీసుకురావాలని అక్కడి పోలీసులచే కబురు పంపించి, స్టేషన్‌కు రప్పించినట్లు తెలిపారు. స్టేషన్ ఎదుటే 25మంది దుండగులు ముట్టడి చేసి శ్రీధర్‌ను గుర్తించి దాడి చేయడమేగాక, అతని కారు అద్దాలను ధ్వంసం చేశారన్నారు. దాడిలో గాయపడిన శ్రీధర్ అదేరోజు రాత్రి చిలకలూరిపేటలోని ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స పొందటం జరిగిందన్నారు. కేవలం స్దానికంగా జరిగే అక్రమాలపై ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకు ఇలా తమ పార్టీ వారిపై దాడులకు దిగుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి, అలాగే పల్నాడు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కోసం పోరాడతామన్నారు. అమె వెంట మండల వైఎస్‌అర్‌సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంజనేయులు కాలనీలో ఘనంగా ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలు

**మంగళగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మంగళగిరి డాక్టర్ ఆంజనేయ కాలనీ బోరింగ్ పంపు సెంటర్ వద్ద 41 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి... ఈనెల 6వ తేదీ శ్రీరామనవమి



పండుగ రోజు శ్రీ సీతారామ భక్త సమాజం ఏర్పాటు చేసిన చలువ పందిరిలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం తాటి సాంబశివరావు శైలజ దంపతులచే ఘనంగా కళ్యాణ తలంబ్రాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు స్వామివార్లకు ప్రసాదాల వితరణతో పాటు ప్రతి నిత్యం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.. ఈనెల 21వ తేదీ 16 రోజుల పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి 12 గంటలకు మహిళా భక్తులు శ్రీ సీతారాముల వారి పవళింపు సేవ ఉత్సవానికి మల్లెపూలను దండలుగా చేసి చలువ పందిరిలో అందంగా అలంకరించిన ఉయ్యాల లో శ్రీ సీతారాముల వారిని ఉంచి వందలాదిమంది మహిళల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ శ్రీ సీతారాముల వారి పవళింపు సేవ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. అనంతరం వందలాదిమంది మహిళా భక్తులకు ప్రసాదాలను కళ్యాణ కైంకర్యపరులైన తాటి సాంబశివ శైలజా దంపతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీతారామ భక్త సమాజం నిర్వహకులు గుత్తికొండ ధనుంజయరావు విజయ, వంగర పెద్ద లక్ష్మయ్య శివ కళ్యాణి, గద్దె శ్రీమన్నారాయణ జయంతి, తిరువీధుల ఠాగూర్ శేషు లీల, తిరువీదుల అరుణ బాబు సుజాత దంపతులు, దివి మోహన్, తిరువీధుల లక్ష్మీకాంత్, పడవల పెరుమాళ్ళు, లంక రవి, తిరువీదుల సుబ్బు, మురారి, మంద్రు శ్రీను, గుత్తికొండ నాగేశ్వరరావు, బత్తుల గిరి, తిరువీదుల తిరుపతిరావు, వంకల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏయంజి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, ఏప్రిల్22, ప్రభాతవార్త:** ఏయంజి పాఠశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఏయంజి పాఠశాలలో నిర్వహిం చారు. ఏయంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటిమహంతి పర్యవేక్షణలో



వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా ఏయంజి ఎడ్యుకేషనల్ డైరక్టర్ డాక్టర్ రబ్బీపుత్రిన్ పాల్గొన్నారు. ముఖ్యంగా యుకెజి పూర్తిచేసుకొని 1వ తరగతి ప్రైమరి స్కూల్‌కు రాబోతున్న విద్యార్దులు, అదేవిధంగా 5వతరగతి పూర్తిచేసుకొని 6వతరగతి హైస్కూల్‌లోకి చేరబోతున్న విద్యార్దులకు స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం చదువులలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచినటువంటి విద్యార్దిని, విద్యార్దులకు సర్టిఫికెట్స్, జ్ఞాపికలు, మెడల్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కృపాదానం అందచేశారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన విద్యార్దులు జాతీయ, రాష్ట్రస్దాయి పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్న విద్యార్దుల ను, వారి తల్లిదండ్రులను సత్కరించడం జరిగింది. అదేవిధంగా ఐఐటి ఫౌండేషన్‌లో మంచి మార్కులు సాధించనటువంటి విద్యార్దిని, విద్యార్దులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందచేశారు. 10వతరగతి పూర్తిచేసుకొని ఇంటర్‌లో మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్దులకు కూడా జ్ఞాపికలు అందచేశారు. అనంతరం



పాఠశాలకు చెందిన విద్యార్దిని, విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏయంజి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె కృపాదానం, కమ్యునికేషన్ విభాగానికి చెందిన పీటర్, డిఐటిసి ప్రిన్సిపల్ మణిదీపక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ అమ్మవారి తిరుణాలకు భారీగా తరలివచ్చిన భక్తులు

**యడ్లపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైదవోలు గ్రామంలో ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి 42వ తిరుణాల కార్యక్రమం సందర్భంగా మంగళవారం భక్తులు భారీగాతరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కులు ఉన్న భక్తులు అమ్మవారి సన్నిధిలో పొంగళ్ళును పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం జరిగే తిరుణాల కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసే భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని అలయ నిరా ్వహకులు గ్రామ పెద్దలు తెలుపుతున్నారు.



# అగ్ని ప్రమాదంలో వరిగడ్డి దగ్ధం

**యడ్లపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలో అగ్ని ప్రమాదంలో ట్రాక్టర్లోని వరిగడ్డి దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పి వీరాంజనేయులు ఇతర గ్రామంలో వరిగడ్డి కొనుగోలు చేసుకొని వరిగడ్డి ట్రాక్టర్‌తో మంగళవారం యడ్లపాడు నుండి జగ్గాపురం రోడ్డులోకి రావటం జరిగిందని, అయితే అదేమార్గంలో ఎత్తు తక్కువలో ఉన్న విద్యుత్ వైర్లు ట్రకు ్కలోని వరిగడ్డికి రాసుకోని నిప్పులు రాలాయి. దీంతో వరిగడ్డికి మంటలు



అంటుకున్నాయి. ప్రమాదాన్ని గుర్తించిన ట్రాక్టర్ డ్రైవర్ అప్రమత్తమై వాహనాన్ని ఊరికి దూరంగా సమీపంలోని చవటి చెరువు కట్టపైకి తీసుకు వెళ్లి గడ్డిని ట్రక్కునుంచి వేరు చేసి వెంటనే వాహనంతో సహా దూరంగా వెళ్లటం వల్ల వరిగడ్డి మాత్రమే పూర్తిగా దగ్ధమైందని, వరి గడ్డిని 20వేల రూపాయలతో కొనుగోలు చేసి తీసుకు రావటం జరిగిందని బాదిత రైతు తెలిపారు.

# దేవి శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన రావి

**పొన్నూరు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని నిడుబ్రోలుకు చెందిన నన్నపనేని దేవీశంకర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ నిడుబ్రోలు వచ్చి దేవి శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాతృమూర్తి మృతికి గల కారణాలను శంకర్‌ను అడిగి తెలుసుకొన్నారు. రావి వెంకటరమణకు దేవి శంకర్ కుటుంబంతో



అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండడంతో రావి స్వయంగా వచ్చి సానుభూతి తెలిపారు. రావి వచ్చిన విషయం తెలుసుకొన్న నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

# భాజపా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పుట్టినరోజు వేడుకలు

చిలకలూరిపేట,ఏప్రిల్22,ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కుమార్తె దగ్గుబాటి పురంధేశ్వరి పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు అన్నం



శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి అధ్యక్షురాలు పురంధేశ్వరికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డి పుల్లయ్య, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, పోతవరం సుభాని, కళ్యాణదుర్గారావు, అన్నపురెడ్డి లక్ష్మణ్, షేక్ సుభాని, మాచర్ల శ్రీనివాసరావు, గుమ్మా బాలకృష్ణ,నలమాల పేరయ్య, జె రాయుడు, యం అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల వారి 16 రోజుల మహోత్సవానికి హాజరైన జనసేన ఇన్‌చార్జి జిలానీ

**నరసరావుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని బరంపేటలో వేంచేసియున్న శ్రీ సీతారాముల వారి కళ్యాణం 16వ రోజుల



మహోత్సవానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వంగవీటి రంగా సెంటర్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం సంతోషమని జిలానీ తెలిపారు. డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ మార్గంలో జనసైనికులు నడుస్తున్నారని తెలియజేశారు. అన్ని మతాల ఐక్యత కొరకు పార్టీ కృషి చేస్తుందన్నారు. రాములవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా తమ పార్టీ యువత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సయ్యద్ జిలానీ తెలిపారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# కామ్రేడ్ వీఐ లెనిన్‌కు ఘన నివాళి

**పొన్నూరు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** కార్ రిమార్క్స్ ఫెడరిక్ యాంగిల్స్‌లా రచనలను అధ్యయనం చేసి వెనుకబడ్డ సోషలిస్టు విప్లవాన్ని



విజయవంతం చేసి శాస్త్రీయ సోషలిస్టు సమాజాన్ని ఈ భూమిపై మొదట నిర్మించిన వ్యక్తి కామ్రేడ్ వీఐ లెనిన్ అని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. లెనిన్ జయంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లెనిన్ 1870వ సంవత్సరం ఏప్రిల్ 22న రష్యాలోని సింబర్స్క్ పట్టణంలో జన్మించారన్నారు. ప్రపంచంలో మొదట సోషలిస్టు విప్లవాన్ని సాధించినవాడని, దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించిన మహానేత విఐ లెనిన్ అని చెప్పారు. లెనిన్ ఉద్యమ కాలంలో 10సంవత్సరాల కుపైగా ప్రభాస్ జీవితం గడిపారని, 1917లో రష్యాలో సోషలిస్టు విప్లవం విజయవంతం చేసిన గొప్ప విప్లవకారుడని అన్నారు. లెనిన్ ప్రపంచానికి, శ్రామిక వర్గానికి ఒక నినాదం అందించారన్నారు. తొలుత లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, షేక్ ఫక్రుల, బిగ్‌రాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలి

**గుంటూరు విద్య,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీకి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ భాష నాయకత్వంలో మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో వినతిపత్రం అందజేశారు.



ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలపై జిల్లాస్థాయిలో జాయింట ్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ స్పందించి త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌భాష జిల్లా ఉపాధ్యక్షులు విజయబాబు, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగరశాఖ ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు సర్వీస్ అదనపు లోడును 50శాతం రాయితీతో క్రమబద్దీకరించుకోండి : ఈఈ వై ఏడుకొండలు

**చిలకలూరిపేట, ఏప్రిల్22, ప్రభాతవార్త:** గృహ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సర్వీస్ అదనపులోడు చెల్లించుకోవడానికి విద్యుత్‌శాఖ వారు మంచి అవకాశాన్ని కల్పించడం జరిగిందని విద్యుత్‌శాఖ ఈఈ వై ఏడుకొండలు మంగళవారం తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సర్వీస్‌కున్న దానిపై అదనపులోడు వినియోగించుకున్నట్లయితే ఆ లోడును క్రమబద్దీకరించుకోవడానికి 50శాతం రాయితీని పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకొనవలసినదిగా ఆయన కోరారు. ఈ అవకాశం జూన్ 30వ తేదీవరకు మాత్రమే ఉంటుందన్నారు. క్రమబద్దీకరించుకునే వినియోగదారులు మీ దగ్గరలో ఉన్న మీ సేవా కేంద్రంలోకానీ, తహసిల్దార్ కార్యాలయం ప్రక్కనే ఉన్న విద్యుత్‌శాఖ ఈఆర్‌ఓ కార్యాలయంలో కాని చెల్లించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో సిఆర్‌డిఎ సర్కిల్ సీనియర్ గణాంక అధికారి అజయ్‌కుమాం దీనికి సంబందించిన గోడ పత్రికలను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎడిఈ ఆర్ అశోక్‌కుమార్, అసిస్టెంట్ గణాంకశాఖ అధికారి చంద్రశేఖర్,పట్టణ ఎఈలు లావణ్య, భార్గవీలు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**పొన్నూరు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 3గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు. ఎంపిపి భవనం పద్మలీల అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులందరూ ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలని కోరారు. సమావేశానికి ఎంపిటిసీలు, సర్పంచులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

# చలమయ్య కళాశాల్లో మెగా జాబ్ మేళా

**గుంటూరు విద్య,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల్లో ఏప్రిల్ 24వ తేది గురువారం జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల, మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్‌వారి సంయుక్తాధ్వర్యంలో "మెగా జాబ్ మేళా" నిర్వహించబడుతుందని కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల్లో జరిగిన ఓ కార్యక్రమంలో కర్పూరపు సూర్యనారాయణ, విద్యార్థులు, అధ్యాపకులతో కలసి గోడప్రతిని ఆవిష్కరించారు. ఈ జాబ్‌మేళాలో బహుళజాతి సంస్థలు, ఐటి, నాన్ ఐటి, బ్యాంకింగ్ ఫైనాన్స్ మరియు ఫార్మసీకి సంబంధించిన ప్రముఖ కంపెనీలు పాలొ ్గంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు తెలిపారు. ఇంటర్ నుండి పిజి వరకు అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవలసిందిగా తెలిపారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఇండియా సంస్థ ప్రతినిధులు, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వై.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చందవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులతో పదర్శన నిర్వహించిన వ్యవసాయశాఖ సిబ్బంది

**నాదెండ్ల, ఏప్రిల్22, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగుచేస్తూ అంతరపంటలు వేయడం ద్వారా రైతన్నలకు ఆదాయంతోపాటు భూమికి రక్షణపొంది కావల్సి సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూమి ఆరోగ్యంగా ఉంటుందని యూనిట్ ఇన్‌చార్జి సాగి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చందవరం గ్రామంలో మంగళవారం



విద్యార్దులతో కలిపి ప్రకృతి వ్యవసాయంపై ప్రదర్శన వ్యవసాయశాఖ సిబ్బంది నిర్వహించారు. రైతు కేంద్రం వద్ద సమావేశాన్ని నిర్వహించి శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో ప్రతిఒక్క రైతు భూమి విస్తీర్ణం, పంటలు, పాడిపశువుల వివరాలను తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఎఎ కాటమరాజు, ఐసిఆర్‌పిలు, గ్రామ రైతులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

# రీ సర్వే పునః ప్రారంభం

**నిజాంపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మండలంలోని ముత్తుపల్లిలో భూముల రీ సర్వేను పునః ప్రారంభించారు. మంగళవారం ఆర్‌డిఓ రామలక్ష్మీ, తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావులు రైతులతో చర్చలు జరిపారు. సుమారు నెల రోజుల క్రితం మండలంలోని ముత్తుపల్లిలో వ్యవసాయ భూముల రీ



సర్వే ప్రారంభించారు. కొద్ది రోజులు రీ సర్వే జరిగిన అనంతరం 102 ఎకరాలకు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో రీ సర్వే ఆగింది. దీంతో మంగళవారం ఆర్‌డిఓ రామలక్ష్మీ, తహశీల్ధార్ మోర్ల శ్రీనివాసరావులు రైతులతో చర్చలు జరిపారు. క్షేత్ర స్థాయిలో ఎవరున్నారు, వారికి ఉన్న హక్కులను తెలుసుకునేందుకు గ్రౌండ్ ట్రూతింగ్‌కు రైతులు అంగీకారం తెలిపారు. దీంతో రీ సర్వే పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ ఛార్లెస్, ఆర్‌ఐ, విఆర్‌ఓలు వేణు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఏఐ అండ్ ఎంఎల్ విభాగం ఆధ్వర్యంలో, యూజిసి సహకారంతో ఏప్రిల్ 25, 26తేదీల్లో "డేటా సైన్స్ అప్లికేషన్స్" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ నిర్వహించబడుతుంది. ఈ సెమినార్‌లో డేటా సైన్స్, కృత్రిమ మేధ, యంత్ర అభ్యాసం వంటి



ప్రస్తుత ట్రెండ్లను పరిశీలిస్తూ, పరిశ్రమల్లో వినియోగించే పైథాన్ టూల్స్‌పై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు మంగళవారం సెమినార్ బ్రోచర్‌ను విశ్వవిద్యాలయ ఇన్‌చార్జీ విసి కంచర్ల గంగాధరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోరిజిస్ట్రార్ సింహాచలం, రెక్టార్ రత్నషీలా మణి, ఓఎస్డీ రవికుమార్, ప్రిన్సిపాల్ సిద్దయ్య, వైస్‌ప్రిన్సిపాల్స్ చంద్రమౌళి, గోపికృష్ణ, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ .వి.బాలాజీ, ట్రెజరర్ పి.యుగంధర్‌రెడ్డి, సీఎస్ఈ ఏఐఎంఎల్ కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్‌కుమార్, డిఎస్ అండ్ సివై కోఆర్డినేటర్ డాక్టర్ కె.చైతన్య విభాగ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పని చేయాలి

**నిజాంపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులు చేయటంలో జాబ్‌కార్డుదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేయాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ సూచించారు. మంగళవారం మండలంలోని కూచినపూడి తదితర గ్రామాలలో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్‌కార్డుదారులకు



ఇచ్చిన కొలతల ప్రకారం పని చేయాలన్నారు. జాబ్‌కార్డుదారులందరూ పనిముట్లు వెంట తెచ్చుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తాగునీరు, మజ్జిగ తెచ్చుకోవాలన్నారు. ఇంకా ఎవరికైనా జాబ్‌కార్డులేకపోతే ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పోస్టల్ బ్యాంక్ ఎకౌంట్‌ల జిరాక్స్ కాపీలు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చి జాబ్‌కార్డుకు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎ జాఫర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన భూమితోనే ప్రకాశవంతమైన భవిష్యత్

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 22,ప్రభాతవార్త : భూమి మొదట, మిగిలిన వన్నీ తర్వాత అనే విషయాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆలోచించి స్థానికంగా వ్యవహరించండి అంటూ 55వ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాలన్నీ ఏప్రిల్ 22వ తేది నుండి వారం రోజుల పాటు ఒక ఉత్సవం జరుపుకోవడం మంచి విషయమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ధరిత్రీ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పర్యావరణ ప్రేమికులు, ఉద్యమకారులు, మేధావులు మాట్లాడుతూ అన్నారు. అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా "గ్రీన్ హౌస్ ఎఫెక్ట్" అన్న అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చలో పర్యావరణ ఉద్యమకారులు కె.చంద్రశేఖర్, పర్యావరణవేత్త ఎస్.సదాశివమ్, విద్యావేత్త చంద్రయ్య, విశ్లేషకులు వి.వి.రావ్, గుప్తా తదితరులు ప్రసంగించారు.



# పర్యావరణ పరిరక్షణకై బాలభాను విద్యార్థుల ర్యాలీ

**కారంపూడి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ప్రజలను చైతన్యవంతం చేసేదిశగా కారంపూడిలోని బాలభాను విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులను చేతబూని పర్యావరణ పరిరక్షణ నినాదాలతో పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కంఠంరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి ప్రతిఒక్కరూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కొనసాగాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెంచడం ద్వారా వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో విద్యార్థులు తమవంతు పాత్ర పోషించాలని హెచ్ఎం విష్ణుప్రియ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. 55వ గ్లోబల్ ఎర్త్‌డే వేడుకల సందర్భంగా జరిగిన పోటీల్లో విజేతలకు యోగదా ఛారిటబుల్ ట్రస్టు జ్ఞాపికలను అందజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివానంద మాస్టర్, రేఖ, సుబ్బారావు, పార్వతి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంపద తయారీకి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- పారిశుద్ధ్య నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి - జిల్లా పంచాయతీ అధికారి భాస్కరరెడ్డి**

**కారంపూడి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** సంపద సృష్టి కేంద్రాల్లో సంపద తయారీకి అధికారులు



ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి భాస్కరరెడ్డి అన్నారు. మంగళవారం కారంపూడిలోని ఆదినారాయణ కాలనీలో ఉన్న సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు అత్యధిక జనాభా కలిగిన గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. డివిజన్ పంచాయతీ అధికారికి 15 గ్రామాలు, జిల్లా పంచాయతీ అధికారికి 12 గ్రామాలు దత్తతు తీసుకొని మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 526 గ్రామాలు ఉండగా ఇప్పటికి 425 గ్రామాల్లో సంపద కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సంపద కేంద్రాలు వారం రోజుల్లో పూర్తిస్థాయిలో పనిచేయాలని గ్రామాల్లోని తడి, పొడి చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్మూలనకు గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ కసిన్యానాయక్, కార్యదర్శులు రామరాజు, శివకుమార్, రవీంద్ర, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

# ఉచితంగా యోగ, పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ

**మాచర్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత యోగ,



పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ, ప్రాణాయామం, మెడిటేషన్ మానవ జీవనానికి ఎంతో అవసరమన్నారు. ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు సద్వి నియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. మానవసేవయే మాధవసే అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో ఈ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగ, ప్రాణాయామం, మెడిటేషన్ క్లాసులు, ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ క్లాసులు, అలాగే ఉదయం 8 గంటల నుంచి 9.30 గంటల వరకు కంప్యూటర్ క్లాసులుజరుగు తాయన్నారు. సాయం త్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు పాలిటె క్నిక్, ఏపీఆర్‌జేసీ, స్పోకెన్ ఇంగ్లీష్, క్లాసులు ఉంటాయన్నారు. మెడిటేషన్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ తగరతులు ప్రతిరోజూ జరుగుతున్నాయని, నేర్చుకోవాలనే ఆసక్తి కలిగినవవారు 9440006813, 934616 2835 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని గోవిందరెడ్డి తెలిపారు.

# ఘనంగా వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** వాగ్దేవి విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా కాపు సంఘం నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.



ఇంటర్, డిగ్రీ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి పల్నాడు జిల్లాలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఫీజులలో రాయితీ కల్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని తెలియజేశారు. అదే విధంగా స్వచ్ఛంధ సంస్థలలో కీలకమైన పాత్ర పోషిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచారని కార క్రమంలో వక్తలు పేర్కొన్నారు. రాజకీయాలలోనూ క్రియాశీలకంగా ఉంటూ పేదవర్గాల సమస్యల పరిష్కారానికి రాయల శ్రీనివాసరావు ఎంతో కృషి చేస్తున్నారని వక్తలు తెలియజేశారు. సె క్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని రంగాలలో తన సేవలకు సహకారం అందిస్తున్నవారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పిజీ,బిటెక్ ఫలితాలు వెంటనే విడుదల చేయాలి : టిఎన్ఎస్ఎఫ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** పిజీ,బిటెక్ పరీక్షా ఫలితాలను వెంటనే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆలపాటి శివప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బత్తుల హేమంత్‌కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పిజీ మరియు బిటెక్ పరీక్షలు జరిగి రెండు నెలలు గడుసు_న్నా ఫలితాలు రాలేదని వాపోయారు. విద్యార్థులు ఆఖరి సంవత్సరం పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్నారని



ఈ క్రమంలో ఇంకా పరీక్షా ఫలితాలు రాలేదని ఫలితాలు వీలైనంత త్వరగా విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హరీష్, అఖిల్, భాను, విజయ్‌భాస్కర్, ఉదయ్, అనిల్, ఉపేంద్ర, శిరీష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిప్స్ కళాశాల్లో ఏసిజి లాబ్స్ సౌజన్యంతో ఓరల్ డోసెజ్ టెక్నాలజీ వర్చువల్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**గుంటూరు విద్య,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** స్థానిక నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారి చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో ఓరల్ డోసెజ్ టెక్నాలజీ మీద వర్చువల్ ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర పత్రికకు తెలియజేశారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కళాశాల్లోని 3, 4 సంవత్సరం చదువుతున్న బి.ఫార్మసీ విద్యార్థులకు ఏసిజి లాబ్స్, ముంబై వారి సహకారంతో విజయవంతంగా వరు ్చవల్ ఇండస్ట్రీయల్ విజిట్ నిర్వహించబడింది. కార్యక్రమం ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ ప్రోగ్రామ్ ముఖ్యఉద్దేశ్యం విద్యా మరియు పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తొలగిస్తూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆధునిక ఫార్మాస్యూటికల్ ఉత ్పత్తి ప్రక్రియలు మరియు వినూత్నలపై ప్రత్యక్ష అవగాహనను కల్పించడంలో విద్యార్థులకు ఆధునిక ఫార్మాస్యూటికల్ ఉత్పత్తి ప్రక్రియలు మరియు వినూత్నతలపై ప్రత్యక్ష అవగాహనను కల్పించడంలో మైలరాయిగా నిలిచింది. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన అనేక కీలక అంశాలపై విలువైన అవగాహన పొందారు. కార్యక్రమంలో విద్యార్థులకు ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లలో వాడే మిషనరీలు మరియు ఆపరేషన్లపై సమగ్ర అవగాహన, ఔషదాల భద్రత మరియు నాణ్యత కోసం ఉపయోగించే ప్యాకేజింగ్ మెటీరియల్స్ గురించి అవగాహన పశువైద్య క్యాప్సుల్స్ రంగంలో ఏసిజి ల్యాబ్స్ సంస్థ చేసిన వినూత్నతలపై పరిశీలన, గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీసెస్, గుడ్ డాక్యుమెంటేషన్ ప్రాక్టీసెస్ పై లోతైన వివరణ, క్యాప్యూల్స్ మరియు ఇతర ఫార్ములేషన్ల తయారీత దశలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం, నాణ్యత నియంత్రణ విధానాలు మరియు పరిశీలనపై అవగాహన, హార్డ్ క్యాప్యూల్స్ లో వినూత్నతలు, తాజా సాంకేతికతలు, పిరశోధనలపై వివరణ, మరియు ఔషధాల సమర్థవంతమైన ప్యాకెజింగ్ విధానాలపై అవగాహన ఈ వర్చువల్ విజిట్ విద్యార్థులకు విద్యాపరంగా మరియు వృత్తి పరంగా ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని, అంతేకాకుండా పరిశ్రమలో జరుగుతున్న ప్రాక్టికల్ పద్ధతులు మరియు ట్రెండ్‌లపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. కళాశాల యాజమాన్యం అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

# 5 శాతం రాయితీతో పన్ను చెల్లింపుకు 8 రోజులే గడువు

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్22,ప్రభాతవార్త :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (202526) సంబందించిన ఆస్తి పన్నును ముందస్తుగా ఏప్రిల్ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందని, ఇప్పటి వరకు 32,041 మంది ఈ రాయితీని విని యోగించుకొని రూ.24. 50 కోట్లు చెల్లించారని నగర కమిషనర్



పులి శ్రీనివాసులు ఐఎఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఈ నెల 30లోపు ఆస్తి పన్నుని ఏక మొత్తంగా చెల్లిస్తే పన్ను రాయితీ లభిస్తుందని తెలిపారు. అలాగే ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్నుబకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా ఈ నెలాఖరులోపు చెల్లించి పొందవచ్చని తెలిపారు. నగరంలోని ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు. ఆస్తి పన్నుదారులకు సౌలభ్యంగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో 8, సర్కిల్ కార్యాలయంలోని 6 ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు ప్రతి రోజు ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు పని చేసెలా ఏర్పాటు చేశామని తెలిపారు.

# ఉపాధిహామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టాలి : బాపట్ల జిల్లా కలెక్టరు

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం కింద అధికారులు విస్తృతంగా పనులు గుర్తించి, నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ఉపాధి హామీ పథకం



అనుసంధానంతో చేపడుతున్న అభివృద్ధి పనులపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా క్షేత్రస్థాయి అధికారులతోను ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వలసలు పూర్తిగా నివారించాలంటే నిరుపేదలకు జీవనోపాధి చూపాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులు, పంట కాల్వల పూడికతీత, మరమ్మతులు చేయాలని, అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు బాపట్ల జిల్లాలో 50 వేల పని దినాలు దాటేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలకు మించి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిలో 73 లక్షల పని దినాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. నిరుపేదలకు పని కల్పిస్తే జిల్లా జిడిపి పెరుగుతుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. యంత్రాలతో పని చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చుండూరు మండలంలో పనుల పురోగతి లేకపోవడం ఏమిటని సంబంధిత ఎంపీడీవోను కలెక్టర్ నిలదీశారు. కథలు చెప్పడంమాని, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలన్నారు. లక్ష్యాలను 50 చేరుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. యద్దనపూడి, వేమూరు మండలాలలోనూ పురోగతి లేకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగ మాస్టర్లు వేస్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయని, వాటిపై విచారణ అధికారులను నియమిస్తామని, క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తానన్నారు. ఉపాధి హామీ పనులలో అవినీతి, అక్రమాలు జరిగితే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమాలకు తావులేకుండా చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో జిల్లా వ్యాప్తంగా 1.09 లక్షల మొక్కలు ఈ సంవత్సరంలో అధికారులు నాటించాలని కలెక్టర్ చెప్పారు. సూర్యలంక, వాడరేవు, రామాపురం తదితర బీచ్ లు సుందరీకరణ చేసి అహ్లాదాన్ని పంచే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పనులను ఈనెలాఖరులోపు గుర్తించాలని, మే నెలలో ప్రతిపాదనలు, తదుపరి మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జూన్ నెలలో పనులు ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలు వేయాలన్నారు. నాలుగువేల ఇంకుడు గుంతలు నిర్మించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 1,952 ఇంకుడు గుంతలు నిర్మించడం ఏమిటన్నారు. ఉపాధి హామీ పనుల అనుసంధానంపై అధికారులకు కనీసం అవగాహన లేకపోవడం ఏమిటని పలువురిని నిలదీశారు. మీరు పనిచేస్తున్న విధుల పట్ల కనీసం అవగాహన లేకపోతే ఎలా పని చేస్తారు, నిబద్ధతతో పనిచేయాలని ఆయన మందలించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు లక్ష్యం మేరకు నాటాలని ఆయన చెప్పారు. పంట కాల్వలలో నీరు లేనప్పుడే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మీ , ఎంపీడీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# 75 తాళ్ళూరు హైస్కూల్లో విజయవంతంగా ముగిసిన బూత్ క్యాంపు

**పెదకూరపాడు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్లోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో రెండు రోజుల నుంచి జరుగుతున్న బూట్ క్యాంప్ మంగళవారం సాయంత్రం ముగిసింది. ఎలక్ట్రికల్ సర్క్యూట్స్, హై సెక్యూరిటీ డోర్ లాకింగ్ సిస్టం, డిజైనింగ్ ఆఫ్ ఇన్నోవేటివ్ కార్ట్స్, ఇ వేస్ట్ కలెక్షన్ వంటి



అంశాలపై విద్యార్థులు సృజనాత్మకతతో ప్రాజెక్ట్‌లను తయారు చేశారు. రాబోయే కాలంలో టెక్నాలజీ కీలక భూమిక పోషించబోతుందని, ఇన్నోవేటివ్ స్పిరిట్‌తో విద్యార్థులు ముందడుగు వేయాలని అటల్ స్టేట్ ఆఫీసర్, యునిసెఫ్ కన్సల్టెంట్ అయిన సుధర్సన్ అన్నారు. వినూత్నమైన ప్రాజెక్ట్‌లను తయారు చేయడానికి విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచించాలని అటల్ స్టేట్ హబ్ మెంటల్ వెటేష్ అన్నారు. ఈ రెండు రోజుల బూట్ క్యాంప్ విజయవంతంగా ముగిసినందుకు పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ, ఉప విద్యాశాఖ అధికారి ఏసుబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్‌లు అభినందనలు తెలియజేశారు. ఈ క్యాంప్‌లో బృగుబండ, ఆర్.కె.పురం, పిన్నెల్లి, అమరావతి, 75 తాళ్ళూరు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి, అటల్ ల్యాబ్ ఇన్‌ఛార్జి కె.వి.సుబ్బారావు, మెంటర్స్ వేణు, సుజిత, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ల

# ఎస్.ఎన్.హెచ్ స్కూల్ వజ్రోత్సవ వేడుకల లోగో ఆవిష్కరణ

**పత్తిపాడు,ఏప్రిల్22,ప్రభాతవార్త :** పెదనందిపాడు మండలం పాలపర్రు శ్రీ నరసింహ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం స్కూలు ప్రారంభించి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా వజ్రోత్సవాలు కార్యక్రమాన్ని స్కూల్లో 70 సంవత్సరాల నుంచి చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల్లో పలు ప్రాంతాల్లో స్కూల్లో చదివిన




విద్యార్థిని విద్యార్థులు మే నెల 10వ తారీకు వజ్రోత్సవ కార్యక్రమాన్ని జరుపుకోబోతుండగా ముందుగా కార్యక్రమం లోగోను శ్రీ నరసింహ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి ముద్దన శ్రీనివాసరావు, తేళ్ళ ప్రభాకర రావు, జంపని రామారావు, వజ్రోత్సవ వేడుకలకు ఏర్పాటైన కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# వాసు ఆటోమొబైల్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**పత్తిపాడు,ఏప్రిల్22,ప్రభాతవార్త :** నియోజక వర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఆర్టీసీ బస్టాండ్ ఎదురు వాసు ఆటోమొబైల్స్ వారి సౌజన్యంతో మంగళవారం ఉదయం మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. ఈ మంచినీటి చలివేంద్రం ప్రారంభించిన సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసు ఆటోమొబైల్స్ అధినేత బొమ్మగంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి కాలంలో ఈ రీతిగా ప్రజలు దాహార్తిని




తీర్చుటకై గత మూడు సంవత్సరములుగా చలివేంద్రం ప్రారంభించి ప్రజల దాహార్తిని తీర్చటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ కనుక ప్రయాణికులుకి ప్రజల స్పందన బాగుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఫర్టిలైజర్స్ షాపింగ్ ల్లో పనిచేసే కూలీలు , రిక్షా కార్మికులు, ప్రయాణికులు పాల్గొని చలివేంద్రం సేవలను కొనియాడారు.

# వి.రెడ్డిపాలెం గ్రామంలో వరి పంట కోత ప్రయోగం

**రొంపిచర్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో దాళ్వా వరి పంట కోత ప్రయోగం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు శివకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు సాగు చేసిన దాళ్వా వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉందన్నారు. వేసవికాలంలో రైతులు తమ పొలాలను ఖాళీగా ఉండకుండా మెట్ట పైరులైన మినుము, పెసర, నూగు వంటి పంటలు సాగు చేసుకోవాలన్నారు. దీని వలన పంటల



దిగుబడి పెరుగుతుందని, పశువులకు మేత లభ్యమవుతుందన్నారు. భూమిలో మొక్కకు ఉపయోగపడే ఖనిజాల లభ్యత మెరుగవుతుందన్నారు. అనంతరం గ్రామంలో గల రైతు సేవా కేంద్రమును సందర్శించి రైతులకు పంటల సాగుపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజశేఖరరెడ్డి, కోటమ్మ, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలి

**-స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు కాశీ విశ్వనాథం**

**గురజాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్ని ప్రోత్సహించాలని స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీపాతపాటమ్మ అమ్మవారి దేవాలయంలో భక్తులు, వృద్ధులు, అనాధలు,



యాచకులకు స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథం మాట్లాడుతూ దానాల్లో అన్నదానం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కటికల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బండి రవి, కనకం హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలి : ఉద్యమకారులు పిలుపు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** నరసరావుపేట గ్రంథాలయ ఉద్యమం, గ్రంథాలయాల సమస్యల పరిష్కారం అనే అంశాలపై శ్రీనాధ సాహితీ పరిషత్, ఆంధ్ర చైతన్యగ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. స్వర్ణ చిన్నరామిరెడ్డి, వల్లూరి శివప్రసాద్, షేక్.బాజీ, బత్తుల మురళీ, ఈవూరి వెంకటరెడ్డి, వెంకటేష్, చలమారెడ్డి,




కృష్ణయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతర కృషి జరగాలన్నారు. విద్యార్థులకు పుస్తకాల పట్ల మక్కువ పెంపొందించే విధంగా సెమినార్‌లు, సమావేశాలు జరగాలన్నారు. పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయాలలో ఏర్పాటు చేయాలన్నారు. పల్నాడు జిల్లా స్థాయి అడహక్ కమిటీని ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు.

# మార్క్సిజాన్ని,లెనినిజాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

**-సిపియం సీనియర్ నాయకులు పాశం రామారావు**

**గుంటూరుతూర్పు,ఏప్రిల్22,ప్రభాతవార్త :** మార్క్సిజాన్ని, లెనినిజాన్ని నేటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సిపియం సీనియర్ నాయకులు



పాశం రామారావు అన్నారు. మంగళవారం లెనిన్ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ కారల్ మార్క్స కార్మిక వర్గ సిద్ధాంతాన్ని రూపొందించినప్పుడు అది ఈ సమాజానికి పనికి రాదని చెప్పారన్నారు. కాని లెనిన్ రష్యాలో నాటి పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించి నాటి జార్ చక్రవర్తిపై విజయం సాధించి మార్క్సిజం ఒక శాస్త్రీయ సిద్ధాంతం అని నిరూపించాడు. అంతేకాకుండా పెట్టుబడిదారి విధానం సామ్రాజ్యవాద విధానంగా ఎలా రూపొంది అనే అంశాన్ని రచించాడు. నాడు ఉన్న అతి, మిత వాద పోకడలకు వ్యతిరేకంగా ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కి అని, కమ్యూనిస్టు నేటి పరిస్థితుల్లో ఏమి చేయాల్లి అనే గ్రంధాలను రచించాడు. మార్క్స చెప్పిన కార్మిక వర్గ సిద్ధాంతాన్ని రష్యా సమాజానికి అన్వయించి ప్రపంచం మొత్తం రష్యా వైపు చూసే విధంగా పరిపాలను అందించాడు. అదే విధంగా భారతదేశ కాల పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన అవసరం ఏర్పడిరదన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ చరిత్రలో అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేసిన ధీశాలి కౌాలెనిన్ అన్నారు. మార్క్స ప్రతిపాదించిన మార్క్సిజాన్ని రష్యా పరిస్థితులకు అన్వయించి విప్లవాన్ని విజయవంతం చేశారన్నారు. నేటి భారత రాజకీయ పరిస్థితుల్లో మార్క్సిజాన్ని లెనినిజాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. దేశంలో కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పెట్టుబడి దారులకు, పారిశ్రామికాధిపతులకు ప్రజల సొమ్మును కారు చౌకగా కట్టబెడుతున్నారు. రాష్ట్రంలో పి 4 పేరుతో వేల ఎకరాల భూములను 99పైసలకే లీజుకు ఇవ్వడం చూస్తే మార్క్సిజం యెక్క ప్రధాన్యత పెరిగిందన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, పారిశ్రామికులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, వై.కృష్ణకాంత్, కాకుమాను నాగేశ్వరరావు, ఎం.సాంబశివరావు, నికల్సన్, ఖాశింషహీద్,

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు చిరు సత్కారం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని రాఘవేంద్ర బాలకుటీర్ స్కూల్ హాల్లో ప్రొఫెసర్ వెలుగూరి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో సొసైటీలో కమిటీ సభ్యులు, ఇటీవల కూటమి ప్రభుత్వంలో పదవులు పొందిన ఇద్దరు నాయకులకు చిరు సత్కారం చేశారు. పాలకవర్గం తరపున త్రిపురమల్లు



నాగమల్లేశ్వరరావు, శిఖాకొలను రమణ, ఏలూరి పద్మాకర మురళీకృష్ణలను సత్కరించారు. కమిటీలో వారికి పదవులు లభించిన సందర్భంగా వారిని గౌరవించే సంప్రదాయం మంచి పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగూరి సుబ్బారాయుడు, త్రిపురమల్లు నాగమల్లేశ్వరరావు, శిఖాకొలను రమణ, ఏలూరి పద్మాకర మురళీకృష్ణ, దివ్వెల శ్రీనివాసరావు, తవ్వా హరనాథ్, రాఘవేంద్ర బాలకుటిర్ ప్రధానోపాధ్యాయులు గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# 20 వసంతాలు పూర్తి చేసుకున్న కోతుల బొమ్మలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** చెడు వినకు, చెడు అనకు, చెడు కనకు అనే మూడు కోతుల బొమ్మలు పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా న్యాయస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసి నేటికి 20 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్‌కుమార్ తెలియజేశారు. మంగళవారం



న్యాయవాదులు మూడు కోతుల బొమ్మలకు మూడు దండలు వేసి ఆనాటి విషయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# పట్టణంలోని 29వ వార్డు నూతన కమిటీ ఎన్నిక

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని 29వ వార్డు నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఐదవ సారి వార్డు అధ్యక్షునిగా వనమా పవన్‌కుమార్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పార్టీ సీనియర్ నాయకులు



వాసిరెడ్డి రవి పాల్గొన్నారు. కార్యదర్శిగా షేక్.బచ్చే మస్తాన్, కోశాధికారిగా తవ్వా వీరాంజనేయులు ఎంపికయ్యారు. పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, కొత్తమాసు మెహర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి, వార్డు అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తుందని వనమా పవన్‌కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని నూతన కమిటీ తెలియజేసింది.

# 30 వేల మెట్రిక్ టన్నులు అదనపు వరి ధాన్యాం కొనుగోలుకు చర్యలు

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నుండి 30 వేల మెట్రిక్ టన్నులు అదనపు లక్ష్యాలను సాధించడానికి చర్యలుతీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో వరి ధాన్యం కొనుగోలు





చేయడానికి తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ వ్యవ సాయశాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు సంఘాలు ప్రతినిధులు,రైతులు మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ మరియు లేట్ ఖరీఫ్ రబీ సీజన్లుతో కలిపి 1లక్ష 80 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం దిగుబడులు వచ్చాయన్నారు.ప్రభుత్వం జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించ డం జరిగిందన్నారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రైతుల నుండి 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.రాబోయే సీజన్ లో 5204 బి.పి.టి రకం పంటలు సాగు చేసే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులు వరి ధాన్యంలో కొత్త రకాలు పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారుల నుండి సూచనలు సలహాలు తీసుకో వాలని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో ఖరీఫ్,లెట్ ఖరీఫ్ రబీ తో కలిపి 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయవలసి ఉందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా మంత్రులతో కలిసి జిల్లాకు మరో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి అదనపు లక్ష్యాలను ఇవ్వవలసిందిగా కోరతామని ఆయన చెప్పారు. రాబోయే సీజన్ లో డిమాండ్ మేరకు వరి సాగును చేయాలని ఆయన రైతులను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ , జిల్లామార్కెటింగ్ శాఖ అధికారి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

**గుంటూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తుళ్ళూరు మండలం





వెలగపూడి సచివాలయం సమీపం అమరావతి పరిధిలో వివిధ శంకుస్థాపన కార్యక్రమాల్లో మే 2వ తేదిన పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లు మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ,సిఆర్డిఏ అడిషనల్ కమీషనర్ ఎం నవీన్‌కుమార్ లతో కలసి ఎస్.నాగలక్ష్మి,ఎస్పీ సతీష్‌కుమార్,సంయుక్త పరిశీలించారు.హెలిప్యాడ్ నిర్మాణం,ప్రధాని రోడ్డు షో చేసే మార్గాలు,ప్రధాన వేదిక,పబ్లిక్, వివిఐపి,విఐపి గ్యాలరీలు వద్ద ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ పరిశీలించారు.సభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు.ప్రధాని పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సుప్రజా,ఆర్‌డిఓ కె.శ్రీనివాసరావు,ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీనివాసమూర్తి,సీఆర్డీఏ, రెవెన్యూ, మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు.

# నగరంలో పర్యటించిన కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్22,ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, డివిజన్ల వారీగా మెరుగైన పారిశుధ్య పనులు జరిగేలా ప్రజారోగ్య అధికారులు భాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదేశించారు. మంగళవారం కమిషనర్ గోరంట్ల, అరండల్ పేట, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ



ప్రజారోగ్య విభాగానికి అదనపు కార్మికులను, వాహనాలను, చెత్త సేకరణకు పుష్ కాట్స్ ఇచ్చినప్పటికీ ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శుల పర్యవేక్షణ నిరక్ష్యంల్ల వలన ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందదంలేదన్నారు. కార్మికులు తమకు కేటాయించిన ఇళ్లల్లో నూరు శాతం చెత్త సేకరణ చేయాలని, మధ్యాహ్నం సమయంలో అంతర్గత డ్రైన్లను శుభ్రం చేయాలని స్పష్టం చేశారు. ఇక నుండి మధ్యాహ్నం సమయంలో కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని, విధుల్లో నిరక్ష్యంగా ఉండే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ మండల అధక్ష్యలు శ్రీకృష్ణకు పితృ వియోగం

**కర్లపాలెం,ఏప్రిల్22,ప్రభాతవార్త:** జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ తండ్రి పెద్ద నాంచారయ్య మృతి చెందడంతో ఆయన పార్ధివదేహానికి



కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, కర్లపాలెం జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, కర్లపాలెం పంచాయతీ ఉప సర్పంచ్ పఠాన్, యూనిట్ ఇంఛార్జి మద్దిబోయిన బుల్లియ్య, కర్లపాలెం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట దాస్, ఐటిడిపి ఆట్ల బాల శంకర్ రెడ్డి, మండల ఐటిడిపి నెంబర్ మేకల యిర్మీయా, కర్లపాలెం మండల జనసేన ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర, ఇనగంటి కిరణ్, మహిళా మండలి నాయకులు ఇనగంటి సునీత తదితరులు నివాళులు అర్పించారు.

# ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

## -బాపట్లజిల్లా ఎస్పీ తూషార్ డూడి

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు



సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చెరుకుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఐడిపిఎస్ కు చెందిన విద్యార్థులు, నిర్వాహకులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లా ఎస్పీ పాఠశాల విద్యార్థులు, నిర్వాహకులు ఏప్రిల్ 22 తేది వరల్డ్ ఎర్త్ డే పురస్కరించుకొని ప్రజలకు పర్యావరణ స్పృహ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరల్డ్ ఎర్త్ డే ను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వాహకులు కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రజలకు గుర్తు చేసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి పై కాలుష్య సమస్య తీవ్రంగా మారిపోయిందన్నారు. ఇది ప్రకృతికి ఎంతో హాని కలిగిస్తుందన్నారు. భూమిని రక్షించడం మన బాధ్యత ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జీవనశైలిలో మార్పులు తీసుకురావాలన్నారు. పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం నుండి భూమిపై ఉన్న జీవరాసులు, చెట్లు కాపాడుకోవాలన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. వాటి స్థానంలో త్వరగా భూమిలో కలిసిపోయే పదార్థాలతో తయారుచేసే కవర్ లు, సంచులను వినియోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ఏడుకొండలు రెడ్డి, వందన శర్మ, సుభాష్ చంద్ర బోస్, శివ ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రైతులకు వ్యవసాయ యంత్ర పరికరముల పంపిణీ

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా శ్రమ తక్కువగా ఉంటుందని,సమయం వృదా అవ్వదని,ఎక్కువ దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.మంగళవారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024-2025 పథకం ద్వారా వ్యవసాయ యంత్ర పరికరముల పంపిణీ కార్యక్రమం బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు వ్యవసాయ యంత్ర పరికరములను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంత్రీకరణ ద్వార రైతులకు ఎక్కువ సమయం సమయం,డబ్బు ఖర్చు కాకుండా ఎక్కువగ లాభాలు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పిట్లవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్ మరియు మార్కెట్ యార్డ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# డ్రోన్ టెక్నాలజీతో ఉజ్వల భవిత

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త : వరి స్టీలోని ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో యుజిసి స్పాన్సర్ రెండురోజుల జాతీయ వర్క్‌షాప్ అన్ మ్యానెడ్ ఏరియల్ వెహికల్స్ మరియు అడ్వాన్సెస్ మరియు అప్లికేషన్స్



రెండు రోజుల వర్క్‌షాపు ప్రారంభోత్సవ కార్యక్రమం డైక్‌మెన్ ఆడిటోరియంలో ప్రారంభమైంది.ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జ్ విసి ప్రొఫెసర్ గంగాధరరావు ప్రారంభించి మాట్లాడుతూ ఎన్‌విడిఐ టెక్నాలజీనీ వాడి ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ టెక్నాలజీస్ డ్రోన్‌లో ఉపయోగిస్తున్నారని వాటి అన్నింటిమీద అవగాహన పెంచుకొని డ్రోన్ టెక్నాలజీలో అన్ని విభాగాల విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ సాధించారని తెలిపారు.కీనోట్ స్పీకర్‌గా విచ్చేసిన ఏపి డ్రోన్ కార్పొరేషన్ మేనేజర్,గడిమిశెట్టి సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన రాష్ట్రాన్ని డ్రోన్ హబ్‌గా మార్చాలని ఓర్వకల్లు కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటిని నిర్మిస్తున్నామని తెలిపారు.విజయవాడ వరదల విషయంలో డ్రోన్ సేవలను వివిధ రూపాల్లో వినియోగించుకొని త్వరితగతి సేవలందించడం జరిగిందన్నారు.విశిష్ట అతిథులుగా హైదరాబాద్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ పవమాన్ ఏవియేషన్,ఆర్ అండ్ డి సిటిఓ విజయ్ వీరమల్లు మాట్లాడుతూ వర్టికల్ టేక్ ఆఫ్ అండ్ ల్యాండింగ్ (విటిఓఎల్) మరియు ఫిక్స్ వింగ్స్ మీద అవగాహన కలిగించారు. ఎకౌంటబుల్ మేనేజర్ హృషికేశ్ వాడ్కర్ మాట్లాడుతూ డ్రోన్ యొక్క ట్రైనింగ్ మరియు డెమో ఇవ్వడం జరిగింది.వంశీధర్ మజ్జి,సీఈఓ ఏరోమైండ్స్ డ్రోన్ సర్వీసెస్, విజయవాడ మాట్లాడుతూ డ్రోన్ యొక్క ఫ్యూచర్ ట్రెండ్స్ గురించి తెలిపారు.సాయికృష్ణ అనురూప్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి,సీఈఓ ట్రీ.డి.హబ్స్ మాట్లాడుతూ నేను యూనివర్సిటీలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని ఈ స్థితికి ఎదిగానని మీరు కూడా ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు.వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఎం.డి తౌసిఫ్ అహ్మద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ,ట్రెజరర్ డాక్టర్ సిహెచ్ తిరుమలరావు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య రత్న షీలామణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య,అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ,డాక్టర్ డి.చంద్రమౌళి,మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పూర్ణ చంద్రశేఖర్, అధ్యాపకులు డాక్టర్ టి.సుశీల,కొండ శ్రీదేవి,పి.నరేంద్రమోహన్ అతిథి అధ్యాపకులు డాక్టర్ బి.విజయ్‌కుమార్,ప్రణతిరెడ్డి,సాంకేతిక సిబ్బంది కెఆర్ఎస్ఏ రామారావు,ఎల్ సాంబశివరావు, కె.సురేష్,కోడూరు కనకరాజు,విద్యార్థులు పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు.మంగళవారం,స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ



మరియు వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే వివిధ సర్వేలపై ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మనమిత్ర వాట్సాప్ సేవ పోర్టల్ ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని క్లస్టర్లలో ఇంటింటికి వెళ్లి అక్కడ వారితో మనమిత్ర యాప్ ద్వారా కలిగే ప్రయోజనాలు తెలియజేసి, వారికి కరపత్రాలు అందజేయాలని ఆయన అన్నారు. వారి ఫోన్ లో మన మిత్ర యాప్ ను డౌన్లోడ్ చేయించాలన్నారు. అందులో వారిచే హాయ్ అని టైప్ చేయించాలని ఆయన అన్నారు. తరువాత వారి ఫోటోను యాప్ లో అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. ఒకవేళ ప్రజలు వారి యొక్క ఫోటోలను అప్లోడ్ చేయుటకు ఇష్టపడని పక్షంలో వారి ఇంటిని అయినా ఫోటో తీసి అప్లోడ్ చేయాలన్నారు. దాని ద్వారా సర్వే పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.మనమిత్ర యాప్ ద్వారా 210 ప్రభుత్వ సర్వీసులు మే 1 నుండి అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఒక సచివాలయ ప్రాంతం నుండి వేరొక సచివాలయ ప్రాంతానికి వలస వెళ్లిన వారి యొక్క కుటుంబాల సర్వేను పూర్తి చేయాలన్నారు. ఇంటి వద్ద పని కి సంబంధించిన సర్వే పూర్తి అయినదని, అందులో 125 మందిని గుర్తించడమైనదని, వారిలో ప్రభుత్వం చే నిర్వహించబడిన పరీక్షలో 30 మంది అర్హత పొందియున్నారని వారికి త్వరలో పని కల్పన జరుగుతుందని ఆయన తెలిపారు.సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలన్నింటిని ఈనెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. సచివాలయ సర్వీసుల ద్వారా వసూలు చేసిన మొత్తాలను ఎప్పటికప్పుడు బ్యాంకులో డిపాజిట్ చేయాలని, అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 60 సంవత్సరాల వయస్సు నిండిన వారికి క్రొత్తగా సీనియర్ సిటిజన్ కార్డుల కొరకు యాప్ ను అందుబాటులోనికి తీసుకువచ్చిందని, అందులో 60 సంవత్సరాల పైబడిన వారి వివరాలను నమోదు చేసి వారికి కార్డు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి విజయలక్ష్మీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, రేపల్లె డిఎల్డిఓ పద్మ, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, అన్ని మండలాల ఎంపీడీవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఒక్కటే మార్గం : కమిషనర్ ధ్యానచంద్ర


**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఒక్కటే మార్గమని మున్సిపల్ కమీషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర పేర్కొన్నారు. అమరావతి యోగా,ఏరోబిక్స్ అసోసియేషన్‌ల సంయుక్త అధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన వేసవి ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండే యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఆరోగ్యకర జీవితానికి శరీరం,మనస్సు మధ్య సమతౌల్యానికి యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రపంచ మానవాళికి మన దేశం



ఇచ్చిన కానుక యోగా అని, మారుతున్న ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను ఒక భాగంగా చేసుకోవాలన్నారు. యోగాసనాల ద్వారా హైపర్‌టెన్షన్,థైరాయిడ్, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడకుండా నిత్యయవ్వనవంతులుగా ఉండగలుగుతారన్నారు. యోగా సాధన దినచర్యగా మారిన నాడు ఔషధాల వినియోగం ఘననీయంగా తగ్గించగలుగుతామన్నారు. అసోసియేషన్ కార్యదర్శి పివి రమణ మాట్లాడుతూ 2017లో అసోసియేషన్ రిజిష్టర్ అయిన నాటి నుండి ప్రతి ఏటా కొన్ని వేల మందికి ఉచితంగా యోగా శిక్షణను అందిస్తున్నామన్నారు. యోగా శిక్షణలో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రం,జ్ఞాపికను అందిస్తున్నామన్నారు. క్రమం తప్పకుండా శిక్షణకు హాజరయ్యే వారికి ప్రత్యేక బహుమతులను అందిస్తామన్నారు. ఇప్పటి వరకు వేసవి,యోగా డే సందర్భంగా పాల్గొని చక్కటి ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయిలో,జాతీయ స్థాయిలో యోగా కాంపిటీషన్స్‌లో సెలక్ట్ అయి చాలా మంది యోగా సాధనలో పురోభవృద్ధి సాధించారన్నారు. ఉపాధ్యక్షులు మిరియాల వెంకటేశ్వరరావు ప్రొసీడింగ్ ఆఫీసరుగా మాట్లాడుతూ ప్రతి రోజు యోగాసనాలు వేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనారోగ్యాలను నివారించడానికి యోగా ఒక్కటే మార్గమన్నారు. తొలుత కమీషనర్ ధ్యానచంద్ర యోగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలిసి యోగాసనాలను వేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి సిహెచ్ లక్ష్మీపతి,సిఐ దాసరి కాశీ విశ్వనాథ్,అసోసియేషన్ కోశాధికారి ఎ.లావణ్యకుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు పి.ప్రశాంత్‌కుమార్,కె.గాంధీబాబు,రిటైర్డ్ డిసిపి టి.హరికృష్ణ,అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాల్గొన్నారు. యోగా కోచ్ ఎ.సత్యన్నారాయణ యోగా సాధన,ప్రాణాయామం చేయడం వలన కలిగే ఉపయోగాలు గురించి వివరిస్తూ కమీషనర్,విద్యార్థులతో సూర్యనమాస్కారాలు,కొన్ని యోగాసనాలు,ప్రాణాయామం చేయించారు. తదుపరి వాకర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంలో అక్కడున్న వారికి మజ్జిగను పంపిణీ చేశారు.

# ప్రగతిశీల ఎక్సైజ్ విధానాల అమలుకు ప్రశంస

**విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ప్రగతిశీల ఎక్సైజ్ విధానాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించింది. ఆదాయ అవకాశాలకు ఇది ఒక ముందడుగు అని ఐఎస్‌డబ్ల్యుఎఐ సిఇఓ సంజిత్ పాది అన్నారు. యుపిలో సమిష్టి రిటైల్ మోడల్ నుండి ఏపి ప్రైవేటీకరణ, రాజస్థాన్‌లో ప్రీమియం మాల్స్‌లో స్టోర్లు, మధ్యప్రదేశ్‌లో ఒక్క సీసా బిల్లింగ విధానం, హర్యానా, తెలంగాణ, కర్ణాటక, ఒడిశాల ప్రీమియం రిటైల్ ఫార్మట్లు దేశవ్యాప్తంగా మద్యం రిటైల్ వ్యవస్థను పునర్‌నిర్వచిస్తా యన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ప్రగతిశీల ఎక్సైజ్ విధానలు సరిగా



## ఇమామి ప్యూర్‌గ్లో బ్రాండ్ అంబాసిడర్‌గా రాశిఖన్నా

విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : సంపూర్ణ స్కిన్‌కేర్ సొల్యూషన్‌ను మరింత ఆకర్షణీయంగా అందించేలా రాశిఖన్నా తమ ఇమామి ప్యూర్ గ్లో కు బ్రాండ్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారని ఇమామి లిమిటెడ్ వైస్ చైర్మన్ హోల్‌టైం డైరెక్టర్ మోహన్ గొయాంకా తెలిపారు. మార్కెట్లో 8, 15, 25, 50 గ్రాముల ప్యాక్‌ల్లో లభిస్తుందన్నారు.

# హెచ్‌సిఎల్ జిగ్సా 6వ ఎడిషన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** భారతదేశంలో పాఠశాల విద్యార్థులకోసం అతిపెద్ద సమస్య పరిష్కార వేదిక అయిన హెచ్‌సిఎల్ జిగ్సా ఆరవ ఎడిషన్‌ను సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఆవిష్కరణ, విశ్లేషణాత్మకత, సృజనాత్మకత, తార్కిక ఆలోచన ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొడానికి పరిశోధన, విమర్శానాత్మక ఆలోచ కమ్యూనికేషన్తో సహా 21వ శతాబ్దపు కీలక నైపుణ్యాలపై అంచనా వేస్తుందన్నారు. ఆసక్తి కలవారు జూలై 31 లోగా సంబంధిత వెబ్సైట్లో నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు హెచ్‌సిఎల్ యొక్క ఇన్నోవేషన్ ల్యాబ్‌లకు వెళ్లే అవకాశం లభిస్తుందన్నారు.

# ఎస్టీక్యూసీ సర్టిఫికేషన్తో స్మార్ట్ సిసిటివి

**విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ఎస్టీక్యూసి సర్టిపికేషన్ లేని సిసిటివిల విక్రయాలను ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో తాము ఎస్టీక్యూసి సర్టిఫికేషన్ తో కూడిన సిసి టివి అందించడంలో ముందున్నామని స్మార్ట్ సిసిటివి ఎండి సంజీవ్ సెహెగల్ తెలిపారు. కెమేరాలు, నాణ్యత, భద్రత మరియు ఆత్మనిర్భర్ భారత్ చొరవపై స్మార్ష్ నిబద్దతను తెలుపుతుందన్నారు.

# కబ్జాదారుల చెర నుండి అర్చక భూములకు విముక్తి

## - అందరి కష్టాలను గట్టెక్కించే దేవుడికే శఠగోపం పెడుతూ ఇన్నాళ్లూ యథేచ్ఛగా ఆలయ భూముల ఆక్రమణ

రెంటచింతల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: దేవుడి సొమ్మే కదా అని స్వాహా చేసిన కబ్జాదారుల లెక్క తేల్చడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ధూప, దీప, నైవేద్యం దేవాలయాల పరిరక్షణ కోసం దాతలు వితరణ చేసిన భూములను పరిరక్షించడంలో దేవాదాయ శాఖ నిర్లక్ష్యం వహించడంతో మండల పరిధిలో వందల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. దశాబ్దాల తరబడి ఈ తంతు సాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. దేవాదాయ శాఖలో సిబ్బంది కొరత, రెవెన్యూ పోలీసు శాఖల మధ్య సమన్వయ లోపం ఆక్రమణదారులకు కలిసొచ్చింది. రికార్డులను మార్చుకుని ఇప్పటికే పలువురు క్రయవిక్రయాలు సాగించారు. దేవాలయాల నిర్వహణకు దాతలు ఇచ్చిన భూములను కొందరు కబ్జా చేసి ఏళ్ల తరబడి సాగు చేయడమే కాకుండా పట్టాదారు పాసుబుక్కులు పొందారు. కొన్నిచోట్ల లీజుదారుల కబంధహస్తాల్లో భూములు చిక్కుకున్నాయి. దేవుడి మాన్యాలు, ఆస్తులపై పూర్తి నిర్లక్ష్యంతో ఆయా ఆలయాల ఆలనాపాలనా అంతంతమాత్రంగానే కొనసాగింది. అప్పటి రెవెన్యూ దేవాదాయ శాఖలోని కొందరి అధికారుల ఉదాశీనతతో దేవాలయాల భూములు కబ్జాదారల చేతుల్లోకి వెళ్లిపోయాయి. భూములపై నిర్దిష్ట సమాచారం లేకపోవడం, సర్వే నిర్వహించకపోవడంతో కబ్జాదారుల చెర నుంచి విముక్తి చేయలేకపోయింది. ఎట్టకేలకు ప్రభుత్వం కళ్లు తెరచి ఆలయాల భూముల లెక్క తేల్చేందుకు రంగం సిద్ధం చేసింది. కబ్జా కోరల్లో చిక్కుకున్న దేవుని మాన్యం, ఇతర ఆస్తుల స్వాధీన ప్రక్రియ నాలుగేళ్లుగా సాగుతూ వస్తోంది. ఎండోవమెంట్ యాక్ట్ సెక్షన్ 43 మేరకు చట్టబద్ధత నమోదుతో వాటికి సంపూర్ణ భద్రత దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ధూప, దీప, నైవేద్యం పథకం ద్వారా ప్రతినెలా నిధులు విడుదల చేస్తూ ఆలయాలకు పూర్వవైభవం చేకూరేలా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ఆలయాల ఆస్తులు, భూములను ఆదాయపరంగా మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే ఆలయ భూముల అన్యాక్రాంతంపై దృష్టిసారించింది. రికార్డుల పరంగా ఉన్న భూముల వివరాలను సమగ్రంగా సేకరించి కబ్జాకు గురైతే స్వాధీనం చేసుకునేందుకు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు రంగంలోకి దిగారు. ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన దేవాదాయ శాఖ ఆయా ఆలయాలకు రికార్డుల ప్రకారం ఉండాల్సిన భూములు ఎన్ని? ప్రస్తుతం ఆధీనంలో ఉన్న భూమి ఎంత? మిగతాది ఎవరి ఆక్రమణలో ఉంది? ఇలాంటి విషయాలపై పక్కాగా వివరాలు సేకరించింది. మండల పరిధిలో దాదాపు 300 ఎకరాల మాన్యం భూములు ఆక్రమణలో ఉన్నట్లు సమాచారం. కాగా మండలంలోని తుమృకోటలో గల 56 ఎకరాల కబ్జా భూమిని గుర్తించిన అధికారులు అర్చక భూములకు విముక్తి



కలిగించారు. సీతారామస్వామి అర్చకమాన్యం సర్వే నంబర్ 665ఎ/ ఎ612, జానర్ధన స్వామి అర్చకమాన్యం సర్వే నంబర్-616, రామలింగేశ్వరస్వామి అర్చక మాన్యం సర్వే నంబర్ 530లో కబ్జాదారులు సాగుచేసి గత మూడు సంవత్సరాలుగా కౌలు చెల్లించకుండా అనుభవిస్తున్నారు. ఏపీ అర్చక సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి చొరవతో స్పెషల్ డ్రైవ్ చేపట్టి దేవాదాయ శాఖ అధికారి రామిరెడ్డి మంగళవారం అర్చక భూములను ఆక్రమణదారుల నుంచి విడిపించారు. రెవెన్యూ అధికారుల సహాయంతో అన్యాక్రాంతమైన భూములను గుర్తించి స్వాధీనం చేసుకుంటామని, దేవుని మాన్యాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఈఓ రామిరెడ్డి హెచ్చరించారు.

23-4Pg5exJQEMW.qxd:23-4Pg5exJQEMW.qxd 01/01/01 8:38 AM Page 1



# కార్నీతో పుంజుకున్న లిబరల్ పార్టీ

## కెనడా పోల్ సర్వేలో వెల్లడి




**ఒట్టావా, ఏప్రిల్ 22:** దశాబ్దకాలం పాటు కెనడాకు ప్రధానిగా ఉన్న జస్టిన్ ట్రూడోకు సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రధాని పదవితోపాటు, పార్టీ నాయకత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో నూతన ప్రధాన మంత్రి మార్క్ కార్నీ నియమితులయ్యారు. అయితే ట్రూడో నిష్క్రమణ తర్వాత లిబరల్ పార్టీ తిరిగి పుంజుకున్నట్లు పలు ఒపీనియన్ పోల్స్ వెల్లడిస్తున్నాయి. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో మార్క్ కార్నీ తనదైన మార్క్‌ను చూపిస్తున్నారని రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. ట్రూడో నుంచి మార్క్ కార్నీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పార్టీకి ప్రజాబలం క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఏప్రిల్ 28న కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. నెల రోజుల క్రితం ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ కంటే చాలా వెనకబడపోయిన లిబరల్స్ ఎన్నికలకు ముందు తిరిగి పుంజుకోవడంతో ఆ పార్టీ మరోసారి అధికారం చేపట్టే అవకాశం ఉన్నట్లు పోల్స్ పేర్కొంటున్నాయి. తాజాగా విడుదలైన నానోస్ పోల్స్ లిబరల్స్‌కు 43.7 శాతం ప్రజామద్దతు లభించగా.. కన్జర్వేటివ్స్‌కు 36.3 శాతం మద్దతు ఉన్నట్లు వెల్లడించాయి. ఓటింగ్ రోజు వరకు ఈ మద్దతు ఇలాగే ఉంటే 343 మంది సభ్యులున్న కెనడియన్ పార్లమెంట్‌లో లిబరల్ పార్టీ అధిక మెజారిటీతో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనా వేశాయి. కార్నీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కెనడా అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా తమ దేశంపై అమెరికా అధ్యక్షుడు విధించిన టారిఫ్‌లను ధీటుగా ఎదుర్కోవడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. కెనడా అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకొని, తన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించుకోవాల్సిన అవసరం గురించి ప్రజలకు పిలుపునిచ్చారు. కెనడాను తమలో కలుపుకుంటామని అగ్రరాజ్యం చేస్తున్న బెదరింపులను ఎదుర్కోవాలంటే దేశంలో బలమైన పార్టీ అధికారంలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. కెనడా పార్లమెంట్‌లోని 338 స్థానాలకు ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రధాని కార్నీ కెనడా రాజధాని ఒట్టావా నుంచి బరిలోకి దిగుతున్నారు. అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై మార్చి 4 నుంచి అమెరికా 25 శాతం సుంకాలు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే. వలసలు,డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా యుఎస్‌లో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రంప్ ఆ దేశానికి హెచ్చరికలు చేశారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో ఆ దేశంలో జరగనున్న ఎన్నికలు కీలకంగా మారాయి.



## ప్రధాని మోడీ విమానానికి సౌదీ జెట్ విమానాల భద్రత

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం సౌదీ అరేబియా చేరుకున్నారు. సౌదీలో ప్రధాని మోదీకి ఆపూర్వ స్వాగతం లభించింది. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం రెండురోజుల పర్యటన కోసం జెడ్డాలో అడుగుపెట్టారు. ప్రధాని విమానానికి రాయల్ సౌదీ వైమానిక దళానికి చెందిన ఎఫ్ 15 విమానాలు భద్రత కల్పించాయి. మోడీ సౌదీ గగనతలంలోకి ప్రవేశించగానే ఆదేశ రక్షణరంగ అత్యాధునిక జెట్ విమానాలు ప్రధాని మోడీ విమానానికి భద్రతగా వెంట వచ్చాయి. ఇదొక అపూర్వమైన ఘట్టంగా విదేశాంగశాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఈ పర్యటన 40 సంవత్సరాలలో ఒక భారత ప్రధానమంత్రి జెడ్డాకు చేసిన మొదటి పర్యటన. భారతదేశం, సౌదీ అరేబియా మధ్య పెరుగుతున్న సంబంధాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియాను విశ్వసనీయ స్నేహితుడుగా, వ్యూహాత్మక మిత్రదేశంగా అభివర్ణించారు. 2019లో వ్యూహాత్మక భాగస్వామ్య మండలి ఏర్పడినప్పటి నుండి, ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయమైన విస్తరణ జరిగిందని ఆయన అన్నారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్, ప్రధానమంత్రి హిజ్ రాయల్ హైనెస్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు తన రెండు రోజుల సౌదీ అరేబియా పర్యటన గురించి ప్రధాని నరేంద్ర మోదీ ఒక పోస్ట్‌లో తెలియజేశారు. ప్రధానమంత్రి మోదీ తన రెండు రోజుల గల్ఫ్ దేశ పర్యటనలో భాగంగా త్వరలో జెడ్డా చేరుకుంటారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, ప్రజల మధ్య సంబంధాల రంగాలలో రెండు దేశాలు పరస్పరం ప్రయోజనకరమైన, బలమైన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు.

భారతదేశం – సౌదీ అరేబియా కలిసి ముందుకు సాగుతాయని ప్రధాని మోదీ చెప్పినట్లు అరబ్ న్యూస్ తెలిపింది. ఇరు దేశాల ప్రజలకే కాకుండా మొత్తం ప్రపంచం కోసం శాంతి, పురోగతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేస్తారన్నారు.

సౌదీ అరేబియా రక్షణ మార్కెట్‌పై గ్లోబల్‌డేటా సమాచారం ప్రకారం, మధ్యప్రాచ్య ప్రాంతంలో బోయింగ్‌నిర్మిత రక్షణ వేదికల అతిపెద్ద ఆపరేటర్లలో కింగ్‌డమ్ ఒకటి. దాని రాయల్ ఎయిర్ ఫోర్స్‌లో 207 ఎఫ్15 శీతి , 62 ఎఫ్15 ఈగిల్ జెట్ ఫైటర్లు ఉన్నాయి. ప్రధాని మోదీ ఏప్రిల్ 22 – 23 తేదీలలో సౌదీ అరేబియా పర్యటనలో ఉంటారు.

ప్రధానమంత్రి మోదీ, క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ భారతదేశంసౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలి రెండవ సమావేశానికి సహ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాలలో కొత్త అధ్యాయాన్ని జోడిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. సౌదీ అరేబియాతో తన దీర్ఘకాల, చారిత్రక సంబంధాలకు భారతదేశం గొప్ప ప్రాముఖ్యతను ఇస్తుందని బయలుదేరే ముందు ప్రధానమంత్రి మోదీ అన్నారు. రక్షణ, వాణిజ్యం, శక్తి,ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాలలో భాగస్వామ్యం కొత్త ఊపు సాధించింది.

# బోనస్ ఐదువేల డాలర్లు..

## జనాభా పెంపుపై యుఎస్ దృష్టి



**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** దేశంలో జననాల రేటు తగ్గుదలపై అమెరికా ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎక్కువ మంది పిల్లలను కనేలా ప్రోత్సహించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా జన్మనిచ్చిన మహిళకు 5వేల డాలర్ల 'బేబీ బోనస్' వంటి అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నట్లు అమెరికన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. క్షీణిస్తున్న జననాల రేటును అధిగమించేందుకు అవసరమైన ప్రణాళికలకు సంబంధించి వైట్‌హౌస్‌లో ఇటీవల అంతర్గతంగా ఓ కీలక సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. సంతాన సాఫల్యంపై మహిళలకు అవగాహన, బిడ్డల్నికనే కుటుంబాలకు ప్రోత్సాహకాలు చర్చకు వచ్చాయి. ఇందులో భాగంగా బిడ్డకు జన్మనిచ్చే ప్రతి అమెరికన్ మాతృమూర్తికి 'బేబీ బోనస్' కింద 5వేల డాలర్లు, పన్ను మినహాయింపుల వంటి అంశాలు ప్రతిపాదించినట్లు తెలిసింది. వివాహం చేసుకున్న లేదా పిల్లలున్న వారికి ప్రతిష్ఠాత్మక స్కాలర్‌షిప్‌లలో 30 శాతం స్లాట్లు కేటాయించాలనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ వీటిపై కొంత వివాదం నడుస్తున్నట్లు సమాచారం.

ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, బిలియనీర్ ఎలాన్ మస్క్ వంటి నేతలు పాల్గొన్న ఈ సమావేశంలో జనాభా పెరుగుదలపై ప్రణాళికకు సంబంధించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోనప్పటికీ.. దీనిపై అనేకమంది ఆసక్తి కనబరిచినట్లు తెలుస్తోంది. దేశంలో క్షీణిస్తున్న సంతానోత్పత్తిపై పలు సందర్భాల్లో ప్రస్తావించిన వాన్స్ నాగరికత సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎలాన్ మస్క్ కూడా అధిక సంతానానికి మద్దతు తెలుపుతున్న సంగతి తెలిసిందే.

**క్షీణిస్తోన్న జననాల రేటు:** అమెరికాలో 1990ల నుంచి జననాల రేటు క్రమంగా క్షీణిస్తోంది. సిడిసి నివేదిక ప్రకారం 2023లో సంతానోత్పత్తి రేటు 1.62గా ఉంది. రీప్లేస్‌మెంట్ రేటు కంటే చాలా తక్కువ. పెరుగుతున్న జీవన వ్యయం, శ్రామిక రంగంలో మహిళలు భాగస్వామ్యం పెరగడం, సామాజిక విలువల్లో మార్పులు వంటివి ఈ తగ్గుదలకు కారణంగా నిపుణులు పేర్కొంటున్నారు.



## నిన్నుకూడా చంపేస్తాం

### సిద్ధిఖీ తనయుడికి ఇమెయిల్ బెదరింపులు..

**ముంబయి, ఏప్రిల్ 22:** మహారాష్ట్ర మాజీమంత్రి, ఎన్సీపీ నేత బాబాసిద్ధిఖీ హత్య తర్వాత ఇపుడు ఆయన కుమారుడు జీషాన్ సిద్ధిఖీని లారెన్స్ గ్యాంగ్ లక్ష్యంగా చేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు జీషాన్‌కు మెయిల్స్ పంపుతూ బెదిరిస్తున్నారు. జీషాన్ సిద్ధిఖీకి బెదిరింపు మెయిల్స్ వచ్చాయని, నీతండ్రిలాగే నిన్నూ చంపేస్తాం అని అలా కాకూడదంటే రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రతి ఆరుగంటలకు ఒక బెదిరింపు మెయిల్‌ను పంపిస్తున్నారని దీనిపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని ఇక ఈ బెదిరింపులపై జీషాన్‌మాట్లాడుతూ 'డీ' అనే కంపెనీనుంచి ఈ మెయిల్ వచ్చిందని తెలిపారు. గత ఏడాది అక్టోబరులో సిద్ధిఖీ హత్యజరిగింది. తన కుమారుడి ఆఫీసులోనే ఈ హత్యజరిగింది. గుర్తుతెలీని దుండగులు ఆయనపై కాల్పులు జరిపి హత్య చేసారు. ఆరురౌండ్లు కాల్పులు జరపడంతో బాబా సిద్ధిఖీ స్పాట్‌లోనే చనిపోయారు. అదే సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణాసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు రాలేదు. ఈ హత్య తామే చేసామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ వెల్లడించింది. సుమారు 20 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. ప్రధాన షూటర్ అని భావిస్తున్న శివకుమార్ కూడా పోలీసులకు చిక్కాడు. అయితే బిష్ణోయ్‌గ్యాంగ్‌తో తనకు సంబంధం ఉందని విచారణలో అంగీకరించాడు. అన్మోల్ బిష్ణోయ్ ఆదేశాల మేరకే హత్య చేసామని పోలీసుల వద్ద అంగీకరించాడు.

# ఏకకాలంలో ఆరు జంటలకు పెళ్లిళ్లు



**హిస్సార్(హర్యానా), ఏప్రిల్ 22:** హంగు ఆర్బాటాలతో భారీ ఎత్తున జరిగే పెళ్లిళ్లు ఇటీవలి కాలంలో భారీ స్థాయిలోను సంఖ్యాపరంగా కూడా చూస్తున్నాం. 16 రోజుల పెళ్ళిళ్లు కూడా జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో హర్యానాకు చెందిన ఓ కుటుంబం తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాలను ఆనందింపచేస్తోంది. హర్యానాలోని హిసార్ జిల్లాలోని గవాద్ గ్రామంలో ఈ నెల 18, 19వ తేదీల్లో పెళ్లిళ్లు జరిగాయి. మొత్తం 6 పెళ్లిళ్లు జరగ్గా అందులో నలుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. ఇందులో విచిత్రం ఏంటంటే వారంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడం గమనార్హం. ఆ గ్రామానికి చెందిన పూనియా కుటుంబంలోని అన్నాదమ్ముల పిల్లలకు ఒకే మండపంలో రెండు రోజుల్లో ఆరు పెళ్లిళ్లు జరిపించారు. దీంతో గవాద్ గ్రామంలో ప్రత్యేకమైన సందడి నెలకొంది. రాజేష్ పూనియా, అమర్ సింగ్ పూనియా అనే ఇద్దరు అన్నాదమ్ములకు మొత్తంగా ఆరుగురు పిల్లలు ఉన్నారు. ఒక్కొక్కరికీ ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. అయితే వీరిద్దరి అన్నాదమ్ములకు చెందిన ఆరుగురు పిల్లలకు ఒకేసారి పెళ్లిళ్లు చేయాలని వారు నిర్ణయించుకున్నారు. దీంతో డబ్బు, సమయాన్ని కూడా ఆదా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వీరి కుటుంబంలోని ఇద్దరు కుమారుల పెళ్లి ఏప్రిల్ 18వ తేదీన జరగ్గా ఆ తర్వాతి రోజు అంటే ఏప్రిల్ 19వ తేదీన నలుగురు కుమార్తెల వివాహాలు అదే కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఇక పూనియా ఇంట పెళ్లి బాజాలకు ఈ గవాద్ గ్రామం మొత్తం తరలివచ్చింది. పూనియా కుటుంబం చేసిన ఈ కుటుంబ పెళ్లిళ్లపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. తాను కూడా ఇలాగే పెళ్లిళ్లు చేస్తానని గవాద్ గ్రామ నివాసి అయిన రమేష్ హవల్దార్ మీడియాకు వెల్లడించారు. తాము కూడా భవిష్యత్‌లో అలాగే చేస్తామని ఇలా కుటుంబాలు కలిసి వివాహం చేసుకోవడం ద్వారా డబ్బు ఆదా కావడమే కాకుండా, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే సందేశం ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ద్రవ్యోల్బణం తట్టుకోవడానికి, సమయాన్ని ఆదా చేసుకోవడానికి కలిసి నిర్ణయాలు తీసుకోవడం చాలా అవసరం అని రమేష్ హవల్దార్ తెలిపారు. తాము గ్రామంలోని గుడిసెల్లో నివసిస్తున్నామని తమ ఊరికి చెందిన సోదరులు రాజేష్ పూనియా, అమర్ సింగ్ పూనియా తమ ఆరుగురు కుమారులు, కుమార్తెలను ఒకేసారి వివాహం చేశారని స్థానికులు చెబుతున్నారు. రాజేష్ పూనియాకు కవిత, ప్రియాంక అనే ఇద్దరు కుమార్తెలు సందీప్ అనే కుమారుడు ఉన్నాడు. అమర్ సింగ్ పూనియాకు మోనికా, ప్రీతి కుమార్తె, సంజయ్ అనే కుమారుడు ఉండగా వారి పెళ్లిళ్లు ఈనెల 18, 19 తేదీల్లో జరగ్గా ఆ వివాహాలకు ఊరంతా హాజరయ్యారై తమ సంపూర్ణ మద్దతు పలికి కానుకలు ఇచ్చారు.




## జూన్ 30నుంచి మానససరోవర్ యాత్ర

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ఐదేళ్ల విరామం తర్వాత కైలాస మానసరోవర్ యాత్ర ప్రారంభం కానుంది. జూన్ 30న దిల్లీ నుంచి 50 మందితో కూడిన తొలి బృందం కైలాస శిఖర దర్శనానికి వెళతాయని కేంద్రం ప్రకటించింది. ఉత్తరాఖండ్‌లోని పిథోర్‌గఢ్ జిల్లాలో ఉన్న లిపులేక్ పాస్ గుండా యాత్ర కొనసాగుతుందని వెల్లడించాయి. యాత్ర ఏర్పాట్లపై చర్చించేందుకు దిల్లీలో కేంద్ర విదేశాంగ శాఖ, ఉత్తరాఖండ్‌కు చెందిన అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తీర్థయాత్ర నిర్వహణను కుమావ్ మండల్ వికాస్ నిగమ్‌కు అప్పగించాలని నిర్ణయించారు. మొత్తం ఐదు గ్రూపులు కైలాస యాత్రకు వెళతాయని అధికారులు తెలిపారు. ఒక్కో గ్రూపులో 50 మంది ఉంటారని వెల్లడించారు. మొదటి బృందం జూలై 10న లిపులేఖ్ పాస్ ద్వారా చైనాలో ప్రవేశిస్తుంది. చివరి బృందం ఆగస్టు 22న తిరిగి వస్తుంది. దిల్లీనుంచి బయలుదేరినప్రతిబృందం టనక్‌పుర్, ధార్చులాలో ఒక్కొక్క రాత్రి, గుంజీ, నభిదాంగ్‌లో రెండు రాత్రులు బస చేసిన తర్వాత చైనాలోకి ప్రవేశిస్తుంది. కైలాస యాత్ర తర్వాత తిరిగి చైనా నుంచి బయలుదేరి బుండి, చౌకోరి, అల్మోరాలో ఒక రాత్రి బస చేసిన తర్వాత దిల్లీకి చేరుకుంటుంది. మొత్తం యాత్ర పూర్తవడానికి ఒక్కో బృందానికి 22 రోజుల సమయం పడుతుంది. కైలాస మానసరోవర్ యాత్రకు వెళ్లే భక్తులకు దిల్లీతో పాటు ఉత్తరాఖండ్‌లోని గుంజీలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అధికారులు చెప్పారు. ఏటా నిర్వహించే కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు పర్యటనలను కొవిడ్ కారణంగా 2020లో నిలిపివేశారు. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడం వల్ల యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. తాజాగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ చర్యలకు మార్గం సుగమైంది. అయితే, ఈ యాత్రలో పాల్గొనేందుకు వయసు 1870 సంవత్సరాల వరకు ఉండొచ్చు. కానీ ఫిట్‌గాఉంటేనే ఈ యాత్ర చేయాలి. రిజిస్ట్రేషన్లు అధికారిక ఎంఇఎ పోర్టల్ ద్వారా నిర్వహించబడతాయి. ఇక ఈ యాత్ర ప్రాథమికంగా రెండు మార్గాలద్వారా నిర్వహిస్తుంది. వాటిల్లో యాత్రికులు ఏదైనా ఎంచుకోవచ్చు. ఒకటి లిపులేఖ్ పాస్(ఉత్తరాఖండ్), నాథులా పాస్(సిక్కిం). అయితే ఎంచుకున్న మార్గం బట్టి ఖర్చులు ఉంటాయి. లిపులేఖ్ పాస్‌రూట్ అయితే ఒక్కొక్కరికి రూ.1.8 లక్షలురూ.2లక్షలు, నాథు లా పాస్ అయితే రూ.2.2 లక్షల రూ.2.4 లక్షల వరకు ఉండొచ్చు. అయితే మూడో మార్గం నేపాల్ నుంచి ఉంటుంది కానీ, ఖర్చు రూ.3.2 లక్షలు, అంతకంటే ఎక్కువగా ఉంటుంది.




## ఠారెత్తిస్తోన్న ఎండలు

### పలు రాష్ట్రాల్లో వడగాడ్పులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య భారతదేశంలో వీటి ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో దక్షిణ ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియాణా, విదర్భ ప్రాంతాలు ఉన్నాయి. వీటికి ఏప్రిల్ 25 వరకు యెల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్రతో పాటు మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వడగాలులు ప్రభావం ఉంటుందని ఐఎండి తెలిపింది. ఏప్రిల్ 25 వరకు వేడి, ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని వివరించింది. అయితే, ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మణిపుర్, మేఘాలయ్, నాగాలాండ్, త్రిపుర, మిజోరంలో భారీ వర్షాలు పడనున్నట్లు తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో బలమైన ఎదురుగాలు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ పిడుగుల పడే ఛాన్స్ ఉందని చెప్పింది. వర్షాలు పడుతాయట. మరోవైపు ఇటీవలే వ్యవసాయ రంగానికి తీపి కబురు చెప్పింది భారత వాతావరణ శాఖ ఐఎండీ. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలం అంటే జూన్ నుంచి సెప్టెంబరు నెలల్లో దేశ వ్యాప్తంగా సాధారణానికి మించి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి వానలు పడే అవకాశంఉందని ప్రటించింది. 1971 నుంచి 2020వరకు ఉన్న గణాంకాలను పరిశీలిస్తే దేశవ్యాప్తంగా దీర్ఘకాలంలో సగటున 87 సెంటీమీటర్ల వర్షం కురుస్తోందని, ఇప్పుడు అందులో 105 దాకా ర్షాలు పడొచ్చని అంచనా వేసింది. అలాగే సాధారణానికి మించి, అధిక వర్షపాత అంచనాలను కలిపి చూస్తే 56.మంచి వర్షాలకు అవకాశం ఉందని చెప్పింది. అలానే ఈ ఏడాదిలో ఎల్‌నినో ఏర్పడే పరిస్థితులు లేవని వివరించింది. డిసెంబరుమార్చి మధ్య హిమాలయాలు, యూరో ఏసియా ప్రాంతంలో మంచు తక్కువగా ఉందని, ఇవన్నీ మంచి వర్షాలు కురవడానికి శుభపరిణామాలని ఐఎండి వివరించింది. అలాగే ఈశాన్యరాష్ట్రాలు, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్, తమిళనాడు, బీహార్‌లలో సాధారణం కంటే తక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. మిగిలిన అన్ని ప్రాంతాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువ వానలు కురిసే వీలుందని వివరించింది.


# అంబర్‌కోటను సందర్శించిన జెడివాన్స్ ఫ్యామిలీ

**జైపూర్, ఏప్రిల్ 22:** నాలుగురోజుల పర్యటనలో భాగంగా అమెరికా ఉపాధ్యక్షుడు జెడావాన్స్ కుటుంబంతో సహా సోమవారంనుంచి భారత్‌లో పర్యటిస్తున్నారు. మంగళవారం వాన్స్ దంపతులు తమ కుమారులు ఇవాన్ వివేక్, కుమార్తె మీరాబెల్‌లతో జయపురలోని అంబర్‌కోటను సందర్శించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, డిప్యూటీ సీఎం దియాకుమార్ వారికి స్వాగతం పలికారు. చంద, పుష్ప అనే ఏనుగులతో వారికి ప్రత్యేక ఆహ్వానాన్ని ఏర్పాటు చేసారు. కోటలోప్రదర్శించిన పలు రాజస్థానీ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను వీక్షిస్తూ వాన్స్ కుటుంబం కోటను సందర్శించారు. అనంతరం ఆయన రాష్ట్రగవర్నర్ హరిబావు కిషన్‌రావ్ బగాడేతో సమావేశం మధ్యాహ్నం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రసంగించనున్నట్లు సమాచారం. సోమవారం ఢిల్లీ చేరుకున్న వాన్స్ దంపతులు ప్రధాని మోడీని కలిసారు. ఆయనతో విందు అనంతరం సోమవారం రాత్రికే జయపురలోని



విలాసవంతమైన రాంబాగ్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్నారు. 23వ తేదీ ఉదయం వాన్స్ కుటుంబం ఆగ్రాకు వెళుతుంది. అక్కడ తాజ్ మహల్‌ను భారతీయ కళలకు సంబంధించి శిల్పాగ్రామ్‌ను సందర్శిస్తారు. అదేరోజు మధ్యాహ్నం తర్వాత మళ్లీ వారు జయపురకు వెళతారు. 24న జయపురనుంచి బయలుదేరి అమెరికాకు వెళతారు.

# పార్లమెంటే సుప్రీం: ధన్‌ఖడ్ వ్యాఖ్యల దుమారం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించలేదంటూ ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అంతేకాకుండా మంగళవారం మరోసారి ఆయన సంచలన వ్యాఖ్యలుచేసారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. ఎమర్జెన్సీని విధించిన ప్రధాని అయినా సరే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం, రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్‌కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. పార్లమెంటేసుప్రీం అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడాధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలోప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందన్నారు. రాష్ట్ర గవర్నర్‌పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని గడువు ఇస్తూ ఇటీవల తీర్పునిచ్చింది. దీనిపై ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రజాస్వామ్యం అనేది ప్రజలకోసం మాత్రమే. అది ఎన్నికైన ప్రతినిధులకు రక్షణ కల్పించే ఓ భాండాగారం అని ధన్‌ఖడ్ మరోసారి తెగేసి చెప్పారు. రాజ్యాంగం ఎలా ఉండాలో నిర్ణయించడంలో ఎన్నికైన ప్రతినిధులే అంతిమ యజమానులు. పార్లమెంట్‌కంటే ఎక్కువ అధికారం ఉన్న వ్యవస్థ గురించి మన రాజ్యాంగంలో లేదు. కనుక మనం దేశంలో పార్లమెంటే సుప్రీం అని ధనఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసి మరోసారి విపక్షాలకు అస్త్రం అందించారు. మరో అడుగు ముందుకేసి రాజ్యాంగ అధికారిగా తాను మాట్లాడే ప్రతిమాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ స్పష్టం చేసారు. సుప్రీంకోర్టుపై తానుచేసిన వ్యాఖ్యలకు విమర్శించిన వారిపై ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించ కూడదని న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థపరిధిలోకి తలదూర్చకూడదని అలా జరిగితే అది రాజ్యాంగ విరుద్ధం అవుతుందని ధన్‌ఖడ్ అన్నారు.

## ఓం ప్రకాష్ హత్య కేసులో సంచలన నిజాలు

### హత్య కోసం గూగూల్‌లో శోధించిన భార్య పల్లవి



భార్య పల్లవితో కర్నాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్(ఫైల్)

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కర్నాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్ దారుణ హత్యలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓం ప్రకాష్‌ను హత్య చేసిన ఆయన సతీమణి పల్లవి ఇందుకోసం గూగుల్‌లో శోధించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక మనిషిని చంపాలంటే ఒంటిపై ఏ ఏ భాగాలలో కత్తితో పొడవాలి, ఒంట్లోని ఏ ఏ భాగాల్లో గల నరాలను, రక్త నాళాలను తెంపాలి…? రక్తస్రావం ఆగకుండా వుండాలంటే? ఎలా ఎలాంటి ఆయుధం వాడాలి? అనే విషయాలను పల్లవి గూగుల్‌లో శోధించినట్లు ఈ కేసును విచారిస్తున్న బెంగళూరు పోలీసుల విచారణలో తేలింది. ఆదివారం తెల్లవారుజామున ఓం ప్రకాష్ బెంగళూరు లోని హెచ్‌ఆర్‌ఎస్ లేఅవుట్‌లోని తన నివాసంలో హత్యకు గురవడం తెలిసిందే. మొదట అనుమానాస్పద మృతిగా భావించిన పోలీసులు ఆనక ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, తన భర్తను చంపాక కొందరి ఫోన్లకు ఓం ప్రకాష్ భార్య పల్లవి పంపిన సందేశాల ఆధారంగా ఆమె స్వయంగా ఈ దారుణానికి ఒడిగట్టిందని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ దారుణంలో పల్లవికి కూతురు కృతి కూడా సహకరించిందని తేలింది. దీనిపై మరిన్ని విషయాలను వెలికి తీసేందుకు ఆదివారం నాడే తల్లి, కూతుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారించగా కొత్త విషయాలు వెలుగు చూశాయి. కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్న పల్లవికి ఇంట్లోనే వైద్యం అందిస్తున్నారు. అయితే దీనిని ఆమె హౌస్ అరెస్టుగా భావించి భర్తపై అనుమానాలు పెంచుకుంది. ఇదే సమయంలో ఉత్తర కన్నడ జిల్లా దండేలి వద్ద ఓం ప్రకాష్‌కు వున్న 17 ఎకరాల భూమిని తన సోదరి సరిత, కుమారుడు కార్తికేష్ పేరిట బదలాయించాలని ఆయన నిర్ణయించడం పల్లవికి నచ్చలేదు. దీంతో పాటు ఓం ప్రకాష్ తన ఇంట్లో కంటే సోదరి సరిత, కుమారుడు కార్తికేష్ వద్ద ఎక్కువగా వుండేవారు. ఇది కూడా పల్లవికి నచ్చలేదు. ఈ కారణాల వల్ల పల్లవి తన భర్త ఓం ప్రకాష్‌ను హత్య చేసేందుకు నిర్ణయించుకుంది. ఇందుకు తన కుమార్తె కృతి సహాయాన్ని తీసుకుంది. ఇద్దరు కలిసి ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమ యంలో పథకం ప్రకారం ఓం ప్రకాష్‌తో మొదట గొడవపడి ఆ తరువాత కళ్లలో కారం చల్లి, అనంతరం తాడుతో బంధించి, కత్తితో, బీరు బాటిల్‌తో ఒంటిపై ఇష్టాను సారం పొడిచి చంపేశారు. భర్తను చంపాక పల్లవి ఈ విషయాన్ని కొందరు ఐపిఎస్ అధికారుల భార్యలకు ఫోన్‌లో మెసేజ్‌లు పంపడంతో ఈ విషయం బయటకు వచ్చింది. దీంతో ఓం ప్రకాష్‌ను ఆయన భారన్య పల్లవి హత్య చేసిందని పోలీసులకు బలమైన సాక్ష్యం లభించింది. ఈ కేసులో ఓం ప్రకాష్ భార్యను పోలీసులు కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం 14రోజుల రిమాండు విధించడంతో జైలుకు తరలించారు. కుమార్తె కృతిని ఇంకా విచారిస్తున్నారు. మరోవైపు ఓం ప్రకాష్ భౌతిక కాయానికి సోమవారం సాయంత్రం బెంగళూరులో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి, ఆయన కుమారుడు కార్తికేష్ తండ్రికి అంత్యక్రియలు జరిపారు.

23-4Pg6exHMNWJQE.qxd:23-4Pg6exHMNWJQE.qxd 01/01/01 9:53 AM Page 1



# ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం మీడియా

## - ఈ ఏడాది మెరిట్ సాధించిన జర్నలిస్టుల పిల్లలకు రూ.2 లక్షలు ఆర్థిక సహాయం

## - జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం మీడియా అని సమాజంను ముందుకు తీసుకెళ్ళే మార్గదర్శకులుగా పాత్రికేయులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. జడ్పీ సమావేశభవనంలో మంగళవారం చిత్తూరు జిల్లా ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాల్గవ మహాసభలు జరిగాయి. ఈ సమావేశానికి హాజరైన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మాట్లాడుతూ మీడియా వృత్తి మహోన్నతమైనదని, కార్గిల్ యుద్ధం లాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి పాత్రికేయులు వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజం పట్ల అవగాహన కలిగి, ప్రేమతో సేవలు అందిస్తున్నారన్నారు. పాత్రికేయులు సమాజంను ముందుకు నడిపించడానికి మార్గర్శకులుగా వుండాలన్నారు. ఈ ఏడాది మెరిట్ సాధించిన జర్నలిస్టుల పిల్లలకు తన వంతు సహాయంగా 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వార్తలు ప్రచురించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేలా వార్తా ప్రసారాలు వుంటే ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం జర్నలిస్టులకు గృహ నిర్మాణం, హెల్త్ కార్డులను సమకూర్చనుందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒత్తిడి లేకుండా పూర్తి స్వేచ్ఛతో పని చేయాలని, కచ్చితమైన సమాచారంతో వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. సామాన్య ప్రజానీకం సమాచారం కోసం వార్త పత్రికలు, న్యూస్ ఛానల్స్ ఆశ్రయిస్తుంటారని, పూర్తి సమాచారంతో వార్తలను ప్రసారం చేయాలన్నారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకువచ్చి పరిష్కారం చూపేలా వార్తలు వుండాలన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి వుందని, ఎద్దైనా సమస్యలు వుంటే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ సమాజంలో జరిగే వాస్తవాలను ప్రచురించడం ద్వారా పాత్రికేయ విలువలు పెరుగుతాయని, నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి సిఎం దృష్టికి తీసుకెళ్తామని, భయం, పక్షపాతం లేకుండా కులం, మతం, పార్టీలకు అతీతంగా వార్తలు ప్రచురించే స్వేచ్ఛ పత్రికారంగానికి వుండాలన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ సమాజంలో మేల్కొలపడంతో పత్రికారంగం ముందుండాలని, సమాజంలోని వాస్తవ పరిస్థితులను ప్రజలను వివరించి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల సిఎం నారా చంద్రబాబునాయుడు బాధ్యతతో వ్యవహరిస్తున్నారని, పాత్రికేయ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న సంస్కరణలు రానున్న రెండు దశాబ్దాల కాలం వరకు పాత్రికేయులకు రక్షణ కవచంగా పని చేయనుందన్నారు. పాత్రికేయులను సమాజం గొప్ప దృష్టితో చూస్తుందన్నారు. వ్యవస్థలు గాడితప్పే సమయంలో మీడియా వ్యవస్థ దారిలో పెట్టిన సందర్భాలు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తన సొంత నిధులతో 400 మంది పాత్రికేయుల హెల్త్ ఇన్సురెన్స్‌కు సంబంధించి రూ.5.20 లక్షలు చెక్కును పాత్రికేయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు వెంకటరావ్, జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, జిల్లా ఎపిడబ్ల్యుఎఫ్ నాయకులు, పెద్ద ఎత్తున విలేకరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎపిడబ్ల్యుజెఎఫ్ నాల్గవ మహాసభలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

# కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటుపరం చేస్తోంది

## - కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ధ్వజం

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలిందని, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగదారులపై బాదుడు కార్యక్రమం చేస్తుందని, వైసీపీ ప్రభుత్వం కంటే ఎక్కువ అప్పులు చేస్తోందని మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. వైకాపా, టిడిపిలు రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయని, రెండు పార్టీలు దొందూ దొందే అన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జగన్ అర చేతిలో వైకుంఠం చూపిస్తే..చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందన్నారు, వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మధ్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా తయారు చేసి వెళ్లి పోయిందన్నారు. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది చంద్రబాబు ప్రభుత్వం పని తీరు ఉందన్నారు. మండలానికి నాలుగు మద్యం షాపులు నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారైందన్నారు. పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయన్నారు. అప్పుల విషయంలో కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది అని చెప్పారు. బాదుడు కార్యక్రమం భారీగా సాగుతోంది అని, సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం మోపిందని ఆయన ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు అని, యువతను నమ్మించి మోసగించడం జరిగింది అన్నారు. వైద్య విద్యను అమ్మకానికి పెట్టింది అని, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్య విద్యను లేకుండా చేసింది అని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్ర సచివాలయం విషయంలో డబ్బు దుర్వినియోగం జరుగుతోంది అని, కేవలం రూ.616 కోట్లతో తెలంగాణా రాష్ట్ర సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించారు కానీ ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక సచివాలయానికి రూ.1151 కోట్లు ఖర్చు చేశారు. మళ్ళీ రూ.4689 కోట్లు అప్పు తెచ్చి పర్మినెంట్ బిల్డింగ్ అంటూ ఇప్పుడు నిర్మాణాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోడీ రాజధాని అమరావతికి శంఖు స్థాపన చేశారు. మళ్ళీ 2025 మే 2న శంఖు స్థాపన చేయబోతున్నారు అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర యువజన హామీలపై ప్రధాని మోడీ స్పందించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ దాదా గాంధీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, జిల్లా ఓ.బి.సి. చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, సేవాదళ్ నాయకులు హరి రాయల్, సీనియర్ నాయకులు కొండారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి

**తిరుపతి,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక విప్లవం తరువాత అభివృద్ధి ,సంపద సృష్టి కారణంగా వర్ణాలు పెరగడానికి వాతావరణంలో 50శాతం కార్బన్ వ్యర్థాలు పెరిగాయని టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా వివిధ దేశాలు తీసుకుంటున్న జాగ్రత్తలు వివరించారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యతను గుర్తుచేస్తుందని ఆయన వివరించారు.మంగళవారం తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం పరిశోధన అభివృద్ధి ,సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ భూదినోత్సవం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి అధ్యక్షత వహించగా ప్రకృతిని కాపాడుకుందాం,భూమికి పునరుజ్జీవం ఇవ్వమని పిలుపునిచ్చారు. ఈ విప్లవంలో మనం కూడా బాధ్యత తీసుకుని పాటించడానికి సంకల్పం చేద్దామన్నారు. ప్రకృతిలో జీవరాశులన్నీ భూమిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి ఉన్నాయన్నారు.భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం వర్సిటీ ఆవరణలో వేప,మామడి,చింత, ఉసిరి, రాగిచెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజినీ,సైన్స్‌సిటీ సిఇఒ కేశినేని వెంకటేశ్వర్లు, సేవ్ సోయిల్ ఎన్‌జిఒ ప్రతినిధి దామోదరంనాయుడు, పి.మార్కండేయులురెడ్డి, విజయకుమార్‌నాయుడు, ఆచార్య ఆర్.రమణమూర్తి, ఆచార్య ఆర్.ఉష, సభ్యులు,విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆంధ్ర ఛాలెంజ్ 2కె 25 పోస్టర్లు ఆవిష్కరించారు.

# నాపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారు

## - అనంతపురంలో బోరుగడ్డ అనిల్ వ్యాఖ్యలు

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** పోలీసులు తప్పుడు కేసు పెట్టారని, నేనెలాంటి దొంగ సర్టిఫికెట్లు పెట్టలేదు అని, నేను తప్పు చేయలేదని న్యాయస్థానంలో నిరూపించుకుంటానని వైసిపి నేత బోరుగడ్డ అనిల్ వ్యాఖ్యానించారు. ఒక చర్చ్ వివాదంలో అనంతపురం సీఐని బెదిరించిన కేసులో బోరుగడ్డ అనిల్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి అనంతపురం మూడవ పోలీస్ స్టేషన్‌కు విచారణ నిమిత్తం పిటి వారెంట్‌పై ఇక్కడికి పోలీసులు తరలించారు. అనంతపురం కోర్టులో విచారణను ఈనెల 30కి వాయిదా వేస్తూ అప్పటివరకు బోరుగడ్డ అనిల్‌ను అనంతపురం జిల్లాలోనే ఉంచాలని జడ్జి ఆదేశించినట్లు సమాచారం. అందులో భాగంగా కోర్టు విచారణ ముగించుకొని బయటికి వచ్చిన సమయంలో బోరుగడ్డ అనిల్‌తో మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా నేను 30 కేజీల బరువు తగ్గాను అని, నేను ఎలాంటి దొంగ సర్టిఫికెట్స్ పెట్టలేదు అని, గుంటూరు డాక్టర్ రాఘవ శర్మ నే సర్టిఫికెట్స్ ఖచ్చితంగా ఇచ్చాడు అన్నారు. పోలీసుల అనవసరంగా తప్పుడు కేసులు పెట్టారని, సర్టిఫికెట్స్ విషయంలో న్యాయస్థానాలపై నమ్మకం ఉంది అని, కోర్టు లను ఆశ్రయిస్తానని ఆయన వెల్లడించారు. గుంటూరు డాక్టర్ రాఘవ శర్మ సర్టిఫికెట్లు ఇచ్చిన విషయంపై అవసరమైతే సీసీ కెమెరాల ఫొటోస్, గూగుల్ టేకౌట్స్ తిస్తాం అని బోరుగడ్డ అనిల్ వెల్లడించారు .

# యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పై వీగిన అవిశ్వాసం

**రమాకుమారిఅనకాపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు వైసీపీ భంగపాటుకు గురైంది. రెండూ కూడా అవిశ్వాస తీర్మానానికి సంబంధించినవి కావడం విశేషం. విశాఖ మహానగర మేయర్ పై కూటమి కార్పోరేటర్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం, దీనికి వైసీపీ కార్పోరేటర్లు దుమ్మా కొట్టడం, ఎట్టకేలకు కూటమి నాయకులు విజయం సాధించడం తెలిసిందే. కానీ ఎలమంచిలి లో మాత్రం సీన్ రివర్స్. ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పై వైసీపీకి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. మంగళవారం ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానం కు వైసీపీ కౌన్సిలర్లు మూకుమ్మడిగా దుమ్మా కొట్టడంతో అవిశ్వాసం వీగిపోయింది. ఎందుకు అవిశ్వాసం పెట్టినట్లు ? ఎందుకు దుమ్మా కొట్టారో తెలియదు కానీ రెండు సార్లు వైసీపీ భంగపాటు కు గురైంది. మున్సిపాలిటీలో గతంలో జరిగిన ఎన్నికల్లో 25 కౌన్సిల్ మెంబర్లకు 23 వైసిపి, 1 టిడిపి 1 ఇండిపెండెంట్ గెలుచుకున్నారు. అప్పుడు ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా పిల్లా రమాకుమారిని ఎన్నుకున్నారు. అయితే ఇటీవల మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి బిజెపి లోకి చేరడంతో. మార్చి 27న వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు,

అర్రేపు గుప్త ఆధ్వర్యంలో 18 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి మున్సిపల్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ లకు చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఏప్రిల్ 22న అవిశ్వాసానికి సమయం ఇచ్చారు. అయితే అవిశ్వాసంలో 17 మంది కౌన్సిలర్లు ఎటువైపు ఉంటే వారిదే గెలుపు, ఈలోగా క్యాంప్ రాజకీయాలు జరగడంతో వైసీపీకి 10 మంది కౌన్సిలర్లే మిగిలారు. దీనిపై 22 మంగళవారం ఆర్డీవో, ప్రిసైడింగ్ ఆఫీసర్ వివి రమణ ఆధ్వర్యంలో అవిశ్వాసానికి సమావేశం ఏర్పాటు చేయగా, 10.30 వరకూ చూసిన ఆర్డీవో వివి రమణ ఎవరు రాకపోవడంతో అవిశ్వాసానికి అవసరమైన కోరం రాలేదని 12 గంటలకు వాయిదా వేశారు. 12 గంటలకు కూడా ఎవరు రాకపోవడంతో అవిశ్వాస వీగిందని యధావిధిగా చైర్ పర్సన్ రమాకుమారి కొనసాగుతారని ప్రిసైడింగ్ ఆఫీసర్ వివి రమణ, కమిషనర్ ప్రసాద్ రాజు ప్రకటించారు.

# అధునాతన సౌకర్యాలతో సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం

## - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,ఏప్రిల్22.ప్రభాతవార్తప్రతినిధి:** అధునాతన సౌకర్యాలతో నూతన సంక్షేమ హాస్టళ్లు నిర్మించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి డోలా సమీక్షా సమావేశం నిర్వహించారు. హాస్టళ్ల మరమ్మతులు, కొత్త హాస్టళ్ల నిర్మాణంపై అధికారులతో చర్చించారు, డిజైన్లు పరిశీలించి చర్చించి పలు డిజైన్లు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.అధునాతన సౌకర్యాలతో హాస్టళ్ల భవనాలు నిర్మించాలి. కొత్తగా నిర్మించే ప్రతి హాస్టల్లో రీడింగ్ రూమ్, జిమ్, ఎయిర్ వెంటిలేషన్ తప్పనిసరిగా ఉండాలి. ఈ ఏడాది నవంబర్ లోపు హాస్టళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. ఎం నాయక్, ఏపీ, ఎస్. ఐడిసి ఎండీ దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం సచివాలయంలోనే మన్య డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కుల ధ్రువీకరణ పత్రాల అప్పీల్లపై హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా స్థాయి స్క్రూటీని కమిటీలో సహేతుకంగా, సమగ్రమైన, నిష్పక్షపాత విచారణ చేయాలన్నారు. తప్పుడు ధ్రువీకరణాలు పత్రాలు జారీచేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# రైలు కిందపడి వ్యక్తి మృతి

**బిట్రగుంట (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని తలమంచి కొడవలూరు రైల్వే స్టేషన్ ల మధ్య కె ఎమ్ నెం 186/సి13-సి14 పోస్టుల మధ్య మూడవ లైన్ లో మంగళవారం సుమారు 40-45 సంవత్సరాలు వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి రైలు క్రింద పడి మృతి చెందారని కావలి జిఆర్పి ఎస్ఐ రమాదేవి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి పింక్, పసుపు రంగు నిలువు చారలు కలిగిన నిండు చేతుల చొక్కా, సిమెంట్ రంగు లుంగీ, మహా సిమెంట్ కంపెనీ పసుపు రంగు టి షర్ట్ ధరించి ఉన్నారన్నారు.

# సిఎం చంద్రబాబును కలిసిన బిజెపి సీనియర్ నేత విష్ణు వర్ధన్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్.విష్ణు వర్ధన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును మంగళవారం ఢిల్లీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 20 సంవత్సరాల విశిష్ట సేవలను విశ్లేషించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆయనకు బహూకరించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో ప్రతినిధులతో మాట్లాడిన విష్ణు వర్ధన్‌రెడ్డి మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటనలో భాగంగా దాదాపు రూ.50 వేల కోట్ల నిధులతో ప్రారంభం కాబోతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో శుభసూచకమై ఉంటాయి. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ప్రజల స్వప్న నగరంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి పట్టుదలతో పాటు, ప్రధానమంత్రి మోదీ గారి సహకారం కూడా కీలకంగా ఉంది అని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవల ప్రవేశపెట్టిన పి4 పథకం పేదల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ పథకం ధనవంతుల సహకారంతో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించబడిందని పేర్కొన్నారు. ఇది పేదరిక నిర్మూలనలో గేమ్ ఛేంజర్ అవుతుందని అభిప్రాయపడ్డారు.

# కూటమి ప్రభుత్వం కుళ్లు రాజకీయాలు చేస్తోంది

## - మాజీ మంత్రి రోజా



**విజయ వాడ, ఏప్రిల్22 ,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వం కుళ్ళు రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి ఆర్కె రోజా ఆరోపించారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్‌పై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా కూటమి ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి అరెస్టులకు పాల్పడుతున్నారని ఆమె మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఖిడర్టీ డైవర్షన్ పాలిటిక్స్‌ఖిగా అభివర్ణించిన రోజా, ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టిన చంద్రబాబు, ఇప్పటివరకు దాన్ని ఎందుకు అమలు చేయలేదు? ఆ సంతకం చిత్తు కాగితంతో సమానమా?" అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. హామీలు నెరవేర్చలేని నిస్సహాయతతోనే, ఎదురుదాడి చేసేందుకు, భయభ్రాంతులకు గురిచేసేందుకు వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇలాంటి వాటికి ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో ఉంటే, గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపిస్తున్న ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లపై విచారణ జరిపించాలని రోజా సవాల్ విసిరారు. అమరావతి టెండర్ల వ్యయాన్ని రూ.36 వేల కోట్ల నుంచి రూ.77 వేల కోట్లకు ఎందుకు పెంచారని నిలదీశారు. ఇది కేవలం దోపిడీకి సిద్ధమవ్వడమేనని, దీనిపై ప్రధాని మోదీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు రాష్ట్రాన్ని ఏటీఎంలా వాడుకుంటున్నారని స్వయంగా ప్రధాని అన్న మాటలను ఆమె గుర్తు చేశారు. టీటీడీ గోశాలలో వందలాది ఆవులు, శ్రీకూర్మంలో తాబేళ్లు చనిపోయిన ఘటనలపై పవన్ కళ్యాణ్ మౌనం వహించడాన్ని రోజా తప్పుబట్టారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్, ఈ ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేవలం చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడటమే పవన్ పని అని, ప్రజా సమస్యలను పట్టించుకోరని విమర్శించారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణాలు తగ్గిస్తే, టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు వాటిని పెంచుతూ లంచాలు దండుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డిపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మద్యం పాలసీతో ముడిపెట్టి కేసులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకుని, ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని రోజా హితవు పలికారు. అక్రమ కేసులతో వైసీపీ నేతల స్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఆమె హెచ్చరించారు.

# బొంతవారిపాలెంలోతాగునీటికి కటకట

## ఎమ్మెల్యేకి చెప్పినా ఒక్క రోజే సరఫరా

**వలేటివారిపాలెం (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త** :మండలంలోని బొంతవారిపాలెంకు గత నెలరోజులుగా రక్షితనీరు అందడం లేదు. ఆర్‌డబ్లుఎస్ ఇంజనీర్ అసమర్థత, కాంట్రాక్టర్ల, ఉన్నతాధికారులు అశ్రద్ధ, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం తదితర కారణాల వలన ప్రజలు తాగునీటికి నానా తంటాలు పడుతున్నారు.చుండి-చెర్లోపాలెం రక్షిత పథకం పనిచేయనందున తమ గ్రామానికి నీరు రావడం లేదని గ్రామస్తులు లబోదిబో అంటున్నారు.దీంతో రక్షితనీటికి నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి పలువురు గ్రామస్తులు తీసుకెళ్లారు. ఆయన చొరవతో ఒక్క రోజు మాత్రమే నీటి సరఫరా జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఆ తరువాత మామూలే అయింది.వేసవిలో తాగునీటి సౌకర్యం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు.తగిన చర్యలు తీసుకొని రక్షితనీటిని నిరంతరం సరఫరా మండలంలోని బొంతవారిపాలెం గ్రామ రక్షిత నీటికోసం 10ఏళ్ల కిందట రూ.10లక్షలు వెచ్చించి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు.ఇది ఉత్సవ విగ్రహంగానే మిగిలిపోయింది. ఈ గ్రామాన్ని చుండి-చెర్లోపాలెం రక్షితపథకానికి అనుసంధానం చేశారు.పైప్‌లైన్‌ను నేరుగా ఇంటింటికి అమర్చారు.ఈ పథకం సైతం అరకొరగా సాగుతుంది. తరచూ మోటార్లు పాడైపోవడం, విద్యుత్ సరఫరాలోపించడం, పైప్‌లైన్ లీకేజి కావడం తదితర కారణాల వలన సక్రమంగా నీరు రావడం లేదు.దీంతో స్థానికంగా బోర్,మోటారుతో మరొక పథకం ఏర్పాటు చేశారు.ఈ రెండు పథకాల ద్వారా ప్రజలు కాలం గడుపుకుంటున్నారు.తాజాగా చుండి -చెర్లోపాలెం పథకం పూర్తిగా నిలిచిపోయింది. భూగర్భజలాల సామర్థ్యం అడుగుంటిపోవడంతో స్థానిక పథకం పూర్తిస్థాయిలో చాలడంలేదు.పైగా ఇది కొత్త కాలనీకి దూరంగా ఉంది.కూలీనాలీ చేసుకునే జనం తాగునీటికి గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుందని సాదం వెంకటేశ్వర్లు, పెరుగు నాగేంద్రరావు, పెరుగు హరికృష్ణ తదితరులు వివరించారు. ఈవిషయం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినట్లు పలువురు తెలిపారు.అయినా ఒక్క రోజే సరఫరా చేశారని, ఆ తరువాత మామూలైందని ఆయన తెలిపారు.పలు సభలు సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే వేసవిలో తాగునీటి అమలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులుకు సూచిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు.ప్రభుత్వం తాగునీటి కోసం లక్షలాదిరూపాయలు వెచ్చిస్తుంటే స్థానిక అధికారుల అశ్రద్ధ,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయం నిర్వీర్యం అవుతుంది. గత 26 రోజులుగా రక్షిత నీటి సరఫరా పూర్తి నిలిచి పోయింది.అంతకు ముందు అప్పుడప్పుడు అరకొరగా వస్తుండేది. దీంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు.

### తగ్గని రాహుకేతుదోష నివారణ పూజలు - మంగళవారం అయినా రద్దీ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.మంగళవారం ఆలయం భక్తులతో కిట కిటలాడింది.మంగళవారం అయినా భక్తుల సంఖ్య తగ్గటం లేదు.ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలకు రద్దీ తగ్గటం లేదు. మంగళవారం అయినా 4వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. ఓ వైపు ఎండలు దడపుట్టిస్తున్నా లెక్క చేయక హాజరయ్యారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు మంగళవారం కూడా సుమారు 20వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆలయంలో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు.

# ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత లోపించింది - మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ నిర్ణయాలలో పారదర్శకత లోపించిందని మాజీ సీఎం జగన్ విమర్శించారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు పెరిగిపోయాయని, వ్యవస్థలను దిగజార్చుతున్నారని ఆరోపించారు. విశాఖపట్నంలో సుమారు రూ. 3 వేల కోట్ల విలువైన భూమిని ఎలాంటి గుర్తింపు లేని సంస్థకు కేవలం ఒక్క రూపాయికే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా, లులూ గ్రూపునకు రూ.2,000 కోట్ల విలువైన భూమిని అప్పగించారని మండిపడ్డారు. ఎంపీ మిథున్ రెడ్డిని, పెద్దిరెడ్డి కుటుంబాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని, లేనిపోని ఆరోపణలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కీలక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి అరెస్టులు, ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మద్యం విధానం విప్లవాత్మకమైనదని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీని పూర్తిగా పక్కనపెట్టారని, రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాల కింద గత ఏడాది రూ. 3,900 కోట్లు బకాయి పెట్టారని, ఈ ఏడాది కూడా చెల్లింపులు జరగడం లేదని తెలిపారు. పెన్షన్ల సంఖ్యను తగ్గించారని, కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. తాము గతంలో సంక్షేమ పథకాలకు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడానికి బటన్ నొక్కామని, ఇప్పుడెందుకు అలా చేయడం లేదని జగన్ ప్రశ్నించారు. బటన్ నొక్కితే డబ్బులు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళతాయని, మధ్యలో దోచుకోవడానికి ఏమీ ఉండదనే ఉద్దేశంతోనే చంద్రబాబు బటన్ నొక్కడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయం తగ్గిపోతుండగా, ప్రభుత్వ పెద్దల జేబులు నిండుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పీఏసీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని జగన్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, ప్రభుత్వ వైఫల్యాలను, అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వైసీపీకి మీడియా బలం తక్కువగా ఉన్నందున... సోషల్ మీడియాను, ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ను ఒక ఆయుధంగా వాడుకోవాలనే విషయంపై కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో కాంగ్రెస్‌ను వీడినప్పుడు కూడా ఇలాంటి దుష్ప్రచారాలు ఎదుర్కొన్నామని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరని, ప్రజల అంతిమ తీర్పును ఎవరూ మార్చలేరని ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలోనే నాయకులు ఎదుగుతారని, ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

రాజధాని అమరావతిలో నిర్మాణ పనుల అంచనాలను భారీగా పెంచి, ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. గతంలో రూ. 36 వేల కోట్లుగా ఉన్న పనుల అంచనాలను, సిమెంట్, స్టీల్ ధరలు పెరిగాయనే సాకుతో ఇప్పుడు రూ. 77 వేల కోట్లకు పెంచారని జగన్ ఆరోపించారు. జ్యుడీషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ వంటి పారదర్శక విధానాలను తొలగించి, మొబిలైజేషన్ అడ్వాన్సులను తిరిగి తీసుకురావడం ద్వారా దోపిడీకి ఆస్కారం కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని, తమ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను లక్ష్యంగా చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఆయన ఖండించారు. ఇది కక్ష సాధింపు రాజకీయాలకు పరాకాష్ఠ అని అన్నారు.

# ఉపాధ్యాయురాలిపై విద్యార్థిని దాడి

## ఫోన్ తీసుకొని ఇవ్వలేదని కళాశాల గ్రౌండ్‌లో చెప్పుతో కొట్టిన విద్యార్థిని

**తగరపువలస ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మానవ సంబంధాలను సెల్ఫోన్ నాశనం చేస్తుంది. విద్యార్థిని విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసై విచక్షణ మరచిపోతున్నారు. సెల్ ఫోన్ లేకపోతే ఉండలేమన్న పరిస్థితుల్లో విద్యార్థులు దిగజారి పోతున్నారు. ఇందుకు నిదర్శనమే భీమునిపట్నం మండలం దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం

జరిగిన సంఘటనలో ఎన్సీసీ టీచర్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలను అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థిని చెప్పుతో కొట్టడం చాలా బాధాకరమైన విషయం. సెల్ ఫోన్ మాట్లాడుతూ పెద్దగా అరుస్తుందని కళాశాలలో పనిచేస్తున్న ఎన్సీసి టీచర్ ఆ విద్యార్థిని మందలించడానికి సెల్ ఫోన్ లాక్కుంది.

# చిన్నారుల పై పిచ్చి కుక్క దాడి

## -పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసి చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరుకార్పోరేషన్,ఏప్రిల్22,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని ఏటి అగ్రహారం శ్రీరామ్ నగర్ లో ఒక పిచ్చి కుక్క వీధుల్లో ఆడుకుంటున్న చిన్నారులపై దాడి చేసింది. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గల్లా మాధవి వెంటనే స్థానిక పార్టీ నేతలను అప్రమత్తం చేసి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుటాహుటిన ఎమ్మెల్యే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రి సూపరిండెంట్ తో మాట్లాడి చిన్నారులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. చిన్నారులను పరామర్శించి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో పిచ్చికుక్కలు సంచరిస్తున్న కూడా అధికారులు ఏమి చేస్తున్నారని చరవాణిలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల పై మండి పడ్డారు. వెంటనే ఈ కుక్కలను నియంత్రించి, ప్రజలను రక్షించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు .

# బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించండి: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేవిధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. వచ్చే నెల 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరిగే శ్రీ భావదేవుని బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. దేవాలయానికి, ఉత్సవాలకు పూర్వ వైభవం వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. గత పాలకుల హయాంలో దేవాలయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. దేవాలయం పాలనను గాడిలో పెట్టేవిధంగా అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. అవసరమైతే జిల్లాలోని వివిధ దేవాలయాల నుండి అర్చకులను, సిబ్బందిని డిప్యూటేషన్‌పై ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఉత్సవాలలో ఎలాంటి వెలితి కన్పించడానికి వీలులేదన్నారు. స్వామివారికి జరుగాల్సిన కైంకర్యాలన్నీ సక్రమంగా జరిగితేనే లోకం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు అందజేశారు. తప్పకుండా ఉత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నరేంద్రకుమార్‌ను కార్యనిర్వహణాధికారి కోరారు.

# పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన పల్నాడుజిల్లా ఎస్పీ

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 1,2 పట్టణ పోలీస్‌స్టేషన్ లలో తనిఖీలు జరిగాయి. ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలన్నారు. దొంగతనం కేసుల్లో రికవరీపై దృష్టి సారించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో ప్రజలకు చేరువ కావాలన్నారు. మహిళలు స్టేషన్‌కు వస్తే మహిళా కానిస్టేబుల్‌తో వివరాలు తీసుకొని రశీదు ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు, ఫోక్సో కేసుల విచారణను వేగవంతం చేయాలన్నారు. రౌడీషీటర్లపై నిరంతర నిఘా ఉండాలని సూచించారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు వెంట డిఎస్పీ కె.నాగేశ్వరరావు, సి.ఐ.లు ఎం.వి.చరణ్, ఎం.హైమారావు, ఎస్.ఐ.లు వంశీకృష్ణ, ప్రియాంక, అశోక్‌బాబు లు ఉన్నారు.



# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు కళాకారులు వినతిపత్రం అందజేత

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు మంగళవారం కళాకారులు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో భజనల నిర్వహణకు, సంగీత విభాగం పాట కచేరీలకు తాము హాజరౌతుంటామని తెలిపారు. నరసరావుపేట సాంస్కృతిక విభాగానికి చెందిన తాము బలహీన వర్గాలవారికి చెందినవారమన్నారు. ఇళ్ళ స్థలాల కొరకు ఇళ్ళు కట్టించుకునేవారికి ప్రభుత్వం సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ తప్పకుండా కళాకారులను ఆదుకుంటామన్నారు. స్థలాలు ఉన్నవారికి ఇల్లు కట్టించే విధంగా సహకరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# గురజాల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాసరావు



**గురజాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో మంగళవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షునిగా చీతిరాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కత్తి చలమరాజు, ఉప సహాయ కార్యదర్శిగా లింగరాజు ఎన్నికయ్యారు. వీరికి పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తు గడువు ఏప్రిల్ 25వ తేది వరకు పొడిగింపు

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తు గడువు ఏప్రిల్ 25వ తేది వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రక్షణ శాఖ వివిధ దళాల రిక్రూట్మెంట్‌లో నూతనంగా ప్రవేశాపెట్టిన అగ్ని పథకంలో భాగంగా ఆర్మీ నందు ఉద్యోగాల ప్రకటన జారీ అయిందని ఆయన అన్నారు. అగ్ని జనరల్ డ్యూటీ, అగ్ని వీర్ టెక్నికల్, అగ్ని వీర్ ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ కీపర్ టెక్నికల్ అగ్నివీర్ ట్రేడేస్మేన్ విభాగాలలో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నా యని అర్హులైన యువత నుండి ఆన్‌లైన్ ద్వారా



దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆయన తెలిపారు. వ్రాత పరీక్షను ఆన్‌లైన్ ద్వారా జూన్‌నెలలో నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆసక్తిగల యువకులు ఏప్రిల్ 25వ తేది లోపు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జాయిన్ ఇండియన్‌ఆర్మీ.నిక్.ఇన్ వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని యువత తమ భవితకు మార్గం సులభం చేసుకోవా లన్నారు. కేవలం ప్రతిభ, మార్కుల ప్రాధాన్యత మేరకే నియామకం జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తుల మాటలు వినవద్దని ఆయన కోరారు.

# ప్రజల సమస్యలేకే ప్రాధాన్యం

## -బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** ప్రజల మధ్య పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే తాను పని చేస్తున్నానని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మంగళవారం మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమములో భాగంగా బాపట్ల పట్టణంలోని 3వ వార్డులో పర్యటించి, ప్రజల సమస్యలను



స్వయంగా తెలుసుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారుమురుగు నీటి కాలువలు డ్రైనేజీ వ్యవస్థ కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని, తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మరియు వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

# డీ సిల్టింగ్ పనులు నిరంతరం జరుగుతూ ఉండాలి : విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** నగరంలో డీ సిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు నిరంతరం జరుగుతూ ఉండాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. మంగళవారం తన పర్యటనలో భాగంగా ఒన్‌టౌన్, డ్రైన్ వీధి, సుబ్బరామయ్య వీధి, నెహ్రూ రోడ్డు, బాబూ రాజేంద్రప్రసాద్ రోడ్, గాంధీజీ మహిళా కళాశాల అన్న క్యాంటీన్, యంజి రోడ్డు, ఈట్ స్ట్రీట్ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీ సిల్టింగ్ పనులను నిరంతరం చేస్తూ, శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రెయిన్ వీధి, వన్‌టౌన్‌లోని డ్రైన్‌ను పరిశీలించి అక్కడున్న ఫ్లోటింగ్ వ్యర్థాలు, డీ సిల్టింగ్ పనులను శరవేగంగా పూర్తి చేయాలన్నారు. గాంధీజీ మహిళా కళాశాల వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహార నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి, వాడుక నీటి సరఫరా వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు ఎప్పటికప్పుడు తమ తమ అన్న క్యాంటీన్‌లను పరిశీలిస్తూ ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎంజి రోడ్డు, ఈట్ స్ట్రీట్‌ను పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. నిత్యం ఆహారం సేవించడానికి రద్దీగా ఉండే ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ ఎంతో ముఖ్యమని అందుకనుగుణంగా అధికారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన వాతావరణం ప్రజలకు కల్పించాలన్నారు. పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సురేఖ, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల గొంతు ఎండుతుంటే కనిపించడం లేదా

**-వారం రోజులుగా నీటి సరఫరా లేకుంటే ఏం చేస్తున్నారు ?**
**-మునిసపల్ సిబ్బందిపై తూర్పుఎమ్మెల్యే నసీర్ ఫైర్**
**-బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే**

**గుంటూరుతూర్పు,ఏప్రిల్22,ప్రభాతవార్త :** వారం రోజులుగా నీళ్ల లేక కాలనీలవాసులు గొంతెండుతుంటే కనీసం మానవత్వం చూపించలేకపోయారా ? మాకు ఒక్క ఫోన్ వస్తే పరుగులు పెడుతూ వచ్చాం. ఇక్కడ 50 మంది వరకు మా వద్దకు వచ్చి నీళ్ల లేవయ్యా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చూస్తే నాకే గుండె తరుక్కుపోతోంది. మీకు చలనం కలగడం లేదా ? అంటూ



మునిసిపల్ అధికారులపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఫైర్ అయ్యారు. దీనికి కారకులపై వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం రాత్రి మద్దిరాల కాలనీవాసులు తమకు మంచినీరు సరిగా అందడం లేదని ఎమ్మెల్యే నసీర్ కు ఫోన్ కాల్ ద్వారా సమాచారమిచ్చారు. దీంతో మంగళవారం ఉదయాన్నే ఎమ్మెల్యే నసీర్ కాలనీకి చేరుకుని స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అయ్యా.. మాకు వారం రోజులుగా నీళ్లు రావడం లేదని చెప్పడంతో వెంటనే దీనిపై విచారణ చేశారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే మంచినీటి సరఫరాలో అంతరాయానికి కారణమని గుర్తించి సంబంధిత వాల్ ఆపరేటర్లు విశాలాక్షి, ఫైన్ వేల్ లపై వెంటనే సస్పెండ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డుల్లో బైక్ పై పర్యటఉదయాన్నే టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ గడ్డిపాడు, మంగళ దాస్ నగర్, గణేష్ నగర్, రాజగోపాల్ నగర్ ప్రాంతాల్లో బైక్ పై పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మంచినీటి సరఫరా, పారిశుధ్యం వంటి సేవలపై ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సత్వరమే పరిష్కరించదగిన సమస్యలను గుర్తించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఫరాన్ రిహానా , క్లస్టర్ వేల్పూరి కిరణ్ , చట్టు కనకారావు, పల్లె పోగు రమేష్, ఖాసీం బాబు, చాట్ల విజయబాబు, ఖాసీం వలి, సాంబశివరావు, ఇమ్రాన్, నూర్, సాయి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా కేంద్ర కార్యాలయంలో కమిటీ సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి విడదల రజిని


**చిలకలూరిపేట,ఏప్రిల్22,ప్రభాతవార్త:** తాడేపల్లి వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటి సమావేశాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ వైద్యఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్ఆర్‌సిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటి సభ్యురాలు మరియు చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త విడదల రజిని పాల్గొన్నారు.



# నాడు డాక్టర్...నేడు ఐపీఎస్

**- డాక్టర్ గా సేవలు అందిస్తూనే ఐపీఎస్‌కు ఎంపిక - నేటి యువతకు ఆదర్శమైన పెండెం ప్రత్యూష్**

సత్తెనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మొన్నటి వరకు ఆయన డాక్టర్ వంటిపైన తెల్లకోటు...మెడలో సెతస్కోప్ రోగుల నాడి,...గుండె లోతులు పరీక్షించి రోగాలు తగ్గిస్తూ వారి ప్రాణాలు కాపాడుతుండేవాడు... అయితే ఇప్పుడు ఐపీఎస్ డ్రస్సు మారింది...ఒంటిపైన తెల్లకోటు బదులు ఖాకి డ్రస్..చేతిలో లాఠీ వచ్చింది. సమాజంలో ఎవరినైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తన లాఠీతో శస్త్ర చికిత్సలు చేసి సత్ప్రవర్తన



కలిగిన పౌరుడుగా మార్చేందుకు సిద్ధమవుతున్నాడు. అతను మరెవరో కాదు పల్నాడు జిల్లా సత్తెనపల్లి కి చెందిన పెండెం ప్రత్యూష్....పట్టణంలోని రైల్వేగేటు వద్ద అంబేద్కర్‌నగర్‌లో నివసిస్తున్న పెండెం బాబురావు - పద్మల రెండవ కుమారుడు ప్రత్యూష్...తండ్రి వృత్తి రీత్యా న్యాయవాది, రాజకీయ నాయకుడు, మాతృమూర్తి పద్మా గృహిణి..తొలుత 2021-22లో మెడికల్ సైన్స్ ఆప్షన్‌గా తీసుకొని సివిల్స్ రాశాడు. ప్రిలిమినరీ పాస్ అయినప్పటికీ మెయిన్స్ ఆగింది. అయితే అప్పటికే గుంటూరు మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేయడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో వైద్యసేవలు అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో 2023-24 ఆంత్రోపాలజీ ఆప్షన్‌గా తీసుకొని ఓ పక్క వైద్యసేవలు అందిస్తూనే మరో పక్క సివిల్స్ ప్రిపేర్ అవుతూ ఈసారి 797 ర్యాంక్‌తో ఐపీఎస్ సాధించాడు.

**నేటి యువతకు ఆదర్శమైన పెండెం ప్రత్యూష్....**

కృషి పట్టుదల సాధించాలని తపన ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మరో మారు నిరూపించాడు. పెండెం ప్రత్యూష్..తొలి ప్రయత్నంలో సివిల్స్ రానప్పటికీ ఎంబీబీసీ సీటు సాధించి వైద్యసేవలు అందిస్తూనే మరొక పక్కా సివిల్స్ సాధించాలని పట్టుదలతో చదివి రెండో ప్రయత్నంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. పది, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర చదువులలో ఫెయిల్ అయితే వైరాగ్యంలోకి వెళ్ళటం, ఆత్మహత్యలు చేసుకుంటున్న యువతకు ఈ యువకుడు ఎంతో ఆదర్శం...రోగులకు వైద్యం చేస్తూనే మరొక పక్క ఖాళీ సమయంలో అనుకున్న లక్ష్యం కోసం పుస్తకాలతో కుస్తీ పడుతుండేవాడు. ఇందుకు వారి తల్లిదండ్రులు సహకారంతో ముందుకెళ్తూ అనుకున్న లక్ష్యం సాధించారు.

**అభినందించిన పలువురు న్యాయవాదులు ....**

తోటి న్యాయవాది పెండెం బాబురావు కుమారుడు ప్రత్యూష్ 797 ర్యాంక్‌తో ఐపీఎస్ సాధించడంతో మంగళవారం సాయంత్రం పలువురు న్యాయవాదులు ప్రత్యూష్ ఇంటికెళ్ళి అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు, ఏపీపీ బగ్గి నరసింహారావు, న్యాయవాదులు చిట్టా విజయభాస్కరరెడ్డి, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, షేక్.జానీ ఖాజావలి, సూరే వీరయ్య, రాజవరపు శివ నాగేశ్వరరావు, లక్ష్మణ్, బగ్గి పవన్‌కుమార్, శెట్టి ఆనంద్, పలువురు ఉన్నారు.

# సెంట్రల్ జిఎస్టీ నూతన కమీషనర్‌గా సుజిత్ మల్లిక్

**గుంటూరు విద్య,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** ఐదు జిల్లాల పరిధి మేరకు (పశ్చిమ గోదావరి నుండి నెల్లూరు వరకు) విస్తరించి ఉన్న సెంట్రల్ జిఎస్టీ గుంటూరు కమీషనరేట్‌కు నూతన కమీషనర్‌గా సుజిత మల్లిక్ మంగళవారం గుంటూరు కన్నావారితోట లోని జీఎస్టీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన భువనేశ్వర్ నుంచి గుంటూరుకు ప్రమోషన్‌పై వచ్చారు. సుజిత మల్లిక్ రూర్కెలాలోని ఆర్ఈసి (ప్రస్తుతం ఎన్ఐటి) నుండి బిఈ (మెకానికల్ ఇంజనీరింగ్)ను 1997-2001సంవత్సరాల్లోపూర్తి చేశారు. ఒడిశ్శాలోని అంగుల్ లో నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్‌లో పనిచేశారు. ఆయన 2007లో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) లో చేరారు. నేషనల్ అకాడమి ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్ అండ్ నార్కొటిక్ ్స (నాసెన్), ఫరీదాబాదులో ప్రొబేషన్ ట్రెనింగ్ పూర్తిచేసిన అనంతరం ఆయన మొదటి పోస్టింగ్ కోల్‌కత్తఆలోని ఎయిర్ కార్గో కాంప్లెక్స్, ఎన్ఎస్సీబిఐ ఎయిర్‌పోర్టులో అసిస్టెంట్ కమీషనర్‌గా చేరారు. అక్కడ ఆయన ఇంపోర్టు, ఎక్స్ పోర్టు, ఎస్ఐబి, డ్రాబ్యాక్ వంటి విభాలను చూశారు. తర్వాత కోల్‌కత్తాలోని కస్టమ్స్ హౌస్‌లో అసిస్టెంట్ కమీషనర్ (పర్సనల్ అండ్ విజిలెన్స్) గా పనిచేశారు. ఆ తర్వాత కోల్‌కతా సర్వీస్ టాక్స్ విభాగంలో డిప్యూటీ కమీషనర్‌గా పనిచేశారు. అనంతరం కోల్‌కత్తా-2 సెంట్రల్ ఎక్సైజ్ కమీషనరేట్‌లో పనిచేశారు. డిజిసిఈఐ, కోల్‌కత్తా లో డిప్యూటీ డైరెక్టర్‌గా వ్యవహరించారు. 2017లో జాయింట్ కమీషనర్‌గా పదోన్నతి పొంది పశ్చిమ బెంగాల్లోని సిలిగురి కస్టమ్స్‌లో పనిచేశారు. జీఎస్టీ అమలుకు ముందు నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లతో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లోని ల్యాండ్ కస్టమ్స్ స్టేషన్‌ల కంప్యూటరైజేషన్‌లో ఆయన ప్రముఖపాత్ర పోషించారు. 2019నుంచి 2022వరకు ఒడిస్సా ప్రభుత్వంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో జాయింట్ సెక్రటరీగా డిప్యూటేషన్‌పై పనిచేశారు. ఒడిశా ఐటి పాలసీ, ఎలక్ట్రానిక్స్ పాలసీ, బిపిఓ పాలసీ రూపకల్పనలో చురుగ్గా పాల్గొన్నారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్, కస్టమ్స్‌కు (సిబిఐసి) తిరిగి వచ్చిన అనంతరం, ఆయన భువనేశ్వర్ జోన్‌లో జీఎస్టీ కస్టమ్స్ విభాగాల్లో పనిచేశారు. వివిధ విభాగాల్లో సేవలందిస్తూనే ఆయన సైబర్ లా అండ్ సైబర్ ఫోరెన్సిక్ పీజీ డిప్లొమా పొందారు. అంతేకాక, వరల్డ్ కస్టమ్స్ ఆర్గనైజేషన్ ద్వారా అక్రమ వన్యప్రాణుల వాణిజ్యంలో నిపుణునిగా గుర్తింపు పొందారు.



# విద్యార్థులు పోటీ తత్త్వం అలవర్చుకోవాలి

**కర్లపాలెం,ఏప్రిల్22,ప్రభాతవార్త:** విద్యార్థులు బాల్యం నుండే పోటీ తత్త్వం అలవర్చుకోవాలని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు అన్నారు. కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి రామకృష్ణ



మిషన్ సహకారంతో కర్లపాలెం భార్గవి హైస్కూలు లో జాగృతి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిభకనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు ,భార్గవి స్కూల్ చైర్మన్ పేరాల వెంకట సురేష్ ,ప్రిన్సిపాల్ బాపట్ల లక్ష్మి , సమితి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆలపాటి సాంబశివరావు, రావి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు

# ఎంపి చిన్నిపై మాజీ ఎంపి నాని ఆరోపణలు అర్థరాహిత్యం : తెదేపా బిసి నాయకులు

**ఎ కొండూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిత్య శ్రామికుడిగా అహర్నిశలు పనిచేస్తున్న విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)పై మాజీ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) చేసిన ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని, తిరువూరు నియోజకవర్గ టిడిపి బిసి దళ అధ్యక్షుడు చల్లారి గణేష్ ప్రధాన కార్యదర్శి హుస్సేన్ బాబు మంగళవారం మీడియా సమావేశంలో తీవ్రంగా ఖండించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ ఎంపిగా వైసిపి నుండి పోటీ చేసి ఓడిపోయిన నాని రాజకీయాల నుండి తప్పుకుంటున్నానని ప్రకటించి నేడు ప్రజాక్షేత్రంగా రియల్ హీరోగా ప్రజా మద్దతుతో అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిచిన చిన్నిపై అసత్య ఆరోపణలు చేయడం చిన్నిపై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని విశ్వాసాన్ని చూసి మాజీ ఎంపి నాని జీర్ణించుకోలేక పోతున్నారని వీరు విమర్శించారు. విశాఖను ఐటి హబ్‌గా మార్చాలని సిఎం చంద్రబాబు ఆలోచనలను తప్పుదారి పట్టించేందుకు ఎంపి చిన్నిపై జగన్ డైరెక్షన్‌లో మాజీ ఎంపి నాని రాష్ట్ర అభివృద్ధికి అవరోధంగా కుటిల యత్నాలు చేస్తున్నారని ఈ కుటిల ప్రయత్నాలను చూస్తు ఊరుకోమని వీటిని ప్రజా క్షేత్రంలో బిసి దళం తిప్పి కొడతామని వీరు అన్నారు. ఎ కొండూరు మండలంలో కిడ్నీ రోగులకు రూ.10వేలు మందులు ఇంకా ఇతర పేదలకు ఆర్థిక సాయం ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రజా సేవ ద్వారా అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేసిన చిన్నిపై తప్పుడు ఆరోపణలు చేయడం మాజీ ఎంపి నాని మానుకోవాలని లేని పక్షంలో బిసి దళం ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెబుతారని గణేష్ హుస్సేన్ హెచ్చరించారు.

# విద్యార్థులకు వేసవి శెలవుల జాగ్రత్తలు

**తిరువూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** తిరువూరు శాంతినగర్ ఏరియాలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేసవి శెలవుల్లో చెరువుల వద్దకు వెళ్లవద్దని సెల్‌ఫోన్ ఎక్కువగా ఉపయోగించవద్దని అలాగే లైబ్రరీకి వెళ్లి



చదువుకోవాలని ఎండల్లో తిరగరాదని శాంతినగర్ మహిళా పోలీస్ విజయలక్ష్మి జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్, టీచర్ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కతాకు ప్లే ఆఫ్స్ ఆశలు



## 3 గెలుపులు 5 ఓటములు అయినా ఛాన్స్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025 ప్లేఆఫ్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) భారీ అంచనాలు పెట్టుకుంది. దాదాపు అన్ని జట్ల మధ్య ప్లేఆఫ్స్ రేసు చాలా హోరాహోరీగా సాగుతోంది. ప్రతి జట్టు తమ స్థానాన్ని పదిలపరుచుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కెకెఆర్ ఇప్పటికే 8 మ్యాచ్‌లు ఆడి అందులో 5 ఓటములు మూటగట్టుకున్నా ఇంకా ప్లే ఆఫ్ ఆశలు సజీవంగానే ఉన్నాయి. దీనికి అర్హత సాధించాలంటే మిగిలిన 6 మ్యాచ్‌లలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చాలి. ఇందులో కనీసం 5 విజయాలు సాధించడంతో పాటు, తమ నెట్ రన్ రేట్‌ను కూడా మెరుగు పరచుకోవాలి. దీంతో పాటు, ఇతర జట్ల ఫలితాలు కూడా కెకెఆర్ ప్లే ఆఫ్స్ అవకాశాలను ప్రభావితం చేస్తాయి. ఇప్పటికే టోర్నమెంట్‌లో సగం మ్యాచ్‌లు ముగిసిన సంగతి తెలిసిందే. తాజా ఓటమితో కెకెఆర్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 7వ స్థానంలో ఉంది. కేకఆర్ ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 3 విజయాలు, 5 ఓటములతో 6 పాయింట్లు సాధించింది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ 12 పాయింట్లు సాధించి పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లు 10 పాయింట్లతో కెకెఆర్ కంటే ముందున్నాయి. ముంబై ఇండియన్స్ కూడా 8 పాయింట్లతో కెకెఆర్ కంటే కొంచెం మెరుగైన స్థానంలో ఉంది.

రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లు కూడా కెకెఆర్‌తో పోటీ పడుతున్నప్పటికీ, ఆ జట్ల స్థానాలు కూడా అంత ఆశాజనకంగా లేవు. ఈ పరిస్థితుల్లో కెకెఆర్ మిగిలినమ్యాచ్‌లలో తనసత్తాను చాటాల్సి ఉంటుంది. కోల్‌కతా ఇంకా ఆరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లన్నీ కెకెఆర్‌కు చాలా కీలకం. ప్రతి మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారానే కోల్‌కతా ప్లేఆఫ్స్ రేసులో నిలవగలదు. ప్రత్యర్థుల బలాబలాలను బట్టి కెకెఆర్ తమ వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే మిగిలిన ఆరు మ్యాచ్‌లలో తప్పక గెలవాల్సిందే. సాధారణంగా, ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడానికి ఒక జట్టుకు కనీసం 16 పాయింట్లు (8 విజయాలు) అవసరం. కెకెఆర్ ఇప్పటికే 8 మ్యాచ్‌లలో 3 విజయాలు సాధించింది. ఈ ప్రకారం మిగిలిన 6 మ్యాచ్‌లలో కనీసం 5 మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది. ఒకవేళ కెకెఆర్ 4 మ్యాచ్‌లు గెలిస్తే, అవకాశాలు గణనీయంగా తగ్గిపోతాయి.

అయితే, కొద్దిగా అవకాశం కూడా ఉంటుంది. అది ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. కెకెఆర్ ప్లేఆఫ్స్ అవకాశాలు కేవలం ఆ జట్టు ప్రదర్శనపై మాత్రమే ఆధారపడి ఉండవు. పాయింట్ల పట్టికలో ముందున్న ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లు తమ మిగిలిన మ్యాచ్‌లలో ఎలా రాణిస్తాయనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. ఈ జట్లు కొన్ని మ్యాచ్‌లలో ఓడిపోతే, కేకేఆర్‌కు ప్లేఆఫ్స్‌కు చేరుకునే అవకాశం పెరుగుతుంది. అలాగే, ముంబై ఇండియన్స్ వంటి ఇతర జట్లు కూడా తక్కువ మ్యాచ్‌లు గెలిస్తే కేకేఆర్‌కు లాభం చేకూరుతుంది. ఇవన్నీ జరిగితేనే నిస్సందేహంగా కోల్‌కతా ప్లేఆఫ్స్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకుంటుంది..




జస్ప్రీత్ బుమ్రా



స్మృతి మంధన

## బుమ్రాకు అరుదైన గౌరవం

### క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్‌కు ఎంపిక

### మహిళల్లో స్మృతికి దక్కిన అవార్డు

**న్యూఢిల్లీ:** టీమిండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రాకు అరుదైన గౌరవం దక్కింది. 2024 సంవత్సరానికి గాను విజ్డెన్ మెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డుకు ఎంపిక కాగా, విజ్డెన్ ఉమెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డుకు భారత్ స్టార్ బ్యాటర్ స్మృతి మంధనకు లభించింది. ఇక గత ఏడాది ఫార్మాట్లకు అతీతంగా అత్యుత్తమ ప్రదర్శన కనపరచినందుకు గాను బుమ్రాకు ఈ గౌరవం దక్కింది. 2024లో బుమ్రా మూడు ఫార్మాట్లలో 86 వికెట్లు (21 మ్యాచ్‌ల్లో 13 సగటున) తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. అంతేకాకుండా గత ఏడాది బుమ్రా టెస్టుల్లో విశేషంగా రాణించి అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఫలితంగా అతను ఐసిసి క్రికెటర్ ఆఫ్ ద ఇయర్, ఐసిసి టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్, బిసిసిఐ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు గెలుచుకున్నాడు. అలాగే గత ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతంగా రాణించిన బుమ్రా భారత్‌కు టైటిల్‌ను అందించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఈ మెగా టోర్నీలో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డుతో పాటు, రెండు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. తాజాగా విజ్డెన్ మెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డు గెలవడంతో బుమ్రా భారత్ దిగ్గజ క్రికెటర్ల సరసన చేరాడు. గతంలో విరాట్ కోహ్లి, వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండూల్కర్ మాత్రమే ఈ అవార్డును గెలుచుకున్నారు. వీరిలో కోహ్లి అత్యధికంగా 3 సార్లు ఈ అవార్డును గెలుచుకోగా, సెహ్వాగ్ 2, సచిన్ ఓసారి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. కాగా 2024 సంవత్సరానికి గాను విజ్డెన్ ఉమెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డును భారత్ స్టార్ స్మృతి మందాన దక్కించుకుంది. స్మృతి గత ఏడాది మూడు ఫార్మాట్లలో విశేషంగా రాణించి రికార్డు స్థాయిలో 1,659 పరుగులు చేసింది. మహిళల క్రికెట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో ఇన్ని పరుగులు ఎవరూ చేయలేదు. గత ఏడాది స్మృతి నాలుగు వన్డే శతకాలు, ఓ టెస్ట్ సెంచరీ సాధించింది.

## ఇండియా బ్యాడ్మింటన్ టీముకు..

## సాత్విక్-చిరాగ్ జోడీ దూరం




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక సుదిర్మన్ కప్ ఫైనల్స్ టోర్న మెంట్ ముంగిట ఇండియా బ్యాడ్మింటన్ టీముకు షాక్ తగిలింది. భారత్ డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయి రాజ్- చిరాగ్ శెట్టి అనారోగ్యం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) ప్రకటించింది. ఈ నెల 27 నుంచి మే 4 వరకు చైనా లోని షియామెన్లో జరగనున్న ఈ మిక్స్‌డ్ టీమ్ ఛాంపియన్‌షిప్ ఇండియా అవకాశాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారింది. అయితే సాత్విక్- చిరాగ్ స్థానంలో జట్టులో ఎవ్వరినీ చేర్చలేదని బాయ్ తెలిపింది. దాంతో హరిహరణ్-రూబన్ కుమార్ జోడీ మెన్స్ డబుల్స్‌లో ప్రాతినిధ్యం వహించనుంది. కాగా, గాయాల కారణంగా ఇప్పటికే విమెన్స్ జంట పుల్లెలగాయత్రి-ట్రీసా జాలీ ఈ టోర్నీకి దూరంగా ఉంటోంది. ఓవరాల్ వరల్డ్ ర్యాంక్‌తో ఈ టోర్నీకి క్వాలిఫైఅయిన ఇండియా కఠినమైన గ్రూప్-డిలో మాజీ చాంపియన్ ఇండోనేసియా, రెండు సార్లు రన్నరప్ డెన్మార్క్, బలమైన ఇంగ్లండ్‌తో బరిలోకి దిగనుంది.

## మొక్కుబడిగా పాకిస్థాన్ సూపర్ లీగ్

### చెప్పుకోదగ్గ ప్రదర్శనే కరువు




**న్యూఢిల్లీ:** భారత్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)కు పోటీగా దాయాది పాక్ తమ దేశంలో నిర్వహిస్తున్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్) మొక్కుబడిగా సాగుతోంది. ఈ లీగ్‌లో ఇప్పటి వరకూ చెప్పుకో దగ్గ ఒక్క మ్యాచ్ ప్రదర్శన కూడా లేకపోవడం విశేషం. ఆటగాళ్ల మెరుపులు, విధ్వంశాలు లేకుండానే దాయాది లీగ్ చప్పగా జరుగుతోంది. లీగ్ సీజన్‌లో ఊహించని దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు క్రికెట్‌ను ప్రాణంగా ప్రేమించే పాకిస్థాన్ అభిమానులు ఇప్పుడు స్టేడియాలకు రావడం లేదు. పేషావర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య జరిగిన 11వ మ్యాచ్‌కు కరాచీలోని నేషనల్ స్టేడియం పూర్తిగా ఖాళీగా దర్శనమిచ్చింది. మైదానంలో అభిమానుల కంటే భద్రతా సిబ్బంది ఎక్కువగా ఉండటం గమనార్హం. పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు క్రీడకు దూరమవుతున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నెల 11న మొదలైన పిఎస్ఎల్ ఇప్పటికి 11 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇందులో కేవలం ఒకే ఒక మ్యాచ్ ఒకింత ఆసక్తికరంగా సాగింది. ఈ నెల 12న జరిగిన సీజన్ మూడో మ్యాచ్‌లో ముల్తాన్ సుల్తాన నిర్దేశించిన 235 పరుగుల భారీ లక్ష్యాన్ని కరాచీ కింగ్స్ ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు మహ్మద్ రిజ్వాన్, జేమ్స్ విన్స్ ఇద్దరూ తలో సెంచరీ నమోదు చేశారు. ఈనెల 14న జరిగిన సీజన్ ఐదో మ్యాచ్ కూడా కాస్త ఫర్వాలేదనిపించినప్పటికీ ఆ మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఆ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇస్లామాబాద్ యునైటెడ్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ సూపర్ సెంచరీతో మెరిశాడు. అనంతరం పెషావర్ జల్మీ 244 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ 141పరుగలకే కుప్పకూలింది. ఈ రెండు మినహా మిగిలిన 8 మ్యాచ్‌లను చూసేందుకు అభిమానులు సైతం కరువయ్యారు.

## రాజస్థాన్ రాయల్స్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 సీజన్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం రేపుతోంది. రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య ఈ నెల 19న జరిగిన జరిగిన మ్యాచ్‌లో ఆర్ఆర్ 2 పరుగుల తేడాతో ఓడిపోయింది. కాగా ఈ మ్యాచ్ ఫిక్సైంది అంటూ ఆరోపణలు వస్తున్నాయి. రాజస్థాన్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సిఎ) తాత్కాలిక కన్వీనర్ జైదీప్ బిహాని ఆరోపించారు. విజయం ఖాయమనుకున్న మ్యాచ్‌లో ఆర్ఆర్ ఎలా ఓడిపోయిందంటూ ప్రశ్నించారు. వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్‌సిఎకు రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ విలువ ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీని ఐదోసారి పొడిగించారన్నారు. ఆర్‌సిఎ ఆధ్వర్యంలో జరిగే అన్ని మ్యాచ్‌లు ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహిస్తున్నాం. అయితే ఐపిఎల్‌కు వచ్చే సరికి జిల్లా పరిషత్ బాధ్యతలు తీసుకుంటుందని, ఐపిఎల్ నిర్వహణ కోసం ఆర్‌సిఎకు మాత్రమే బిసిసిఐ లేఖ పంపించిందన్నారు. కానీ సవాయి మాన్సింగ్ స్టేడియం నుంచి మాకు ఎంఒయూ లేదని రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ చెబుతోంది. ఎంఒయూ లేకపోతేనేం ప్రతీ మ్యాచ్‌కు జిల్లా పరిషత్‌కు రెంట్ చెల్లిస్తున్నారు కదా అని జైదీప్ ప్రశ్నించారు.


## వాణిజ్యం

## అమెజాన్, వాల్‌మార్ట్ కోసం భారత్‌పై అమెరికా ఒత్తిడి!




**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** దేశీయంగా దాదాపు 125 బిలియన్ డాలర్ల ఈకామర్స్ మార్కెట్లో తమ సంస్థల పట్టు పెంచేందుకు భారత్ పై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ విషయాన్ని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఓ కథనంలో పేర్కొంది. న్యూదిల్లీపై దాదాపు 26శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ చర్చలో ఇ-కామర్స్ అంశం కూడా వచ్చింది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కోసం విస్తృతస్థాయిలో జరుగుతున్న సదస్సుల్లో ఇ-కామర్స్ రంగంలోని అన్ని సంస్థలకు సమాన అవకాశాలు, పరిస్థితులు కల్పించే అంశంపై చర్చ జరిగింది. తాజాగా భారత్ పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ చర్చలపై స్పందిస్తూ, ఇరుపక్షాల ప్రయోజనాలను కాపాడేలా చెప్పుకోదగ్గ పురోగతి సాధించాం. ఇంధన, రక్షణ, వ్యూహాత్మక టెక్నాలజీల రంగంలో సహకా రాన్ని బలోపేతం చేసు కొంటాం అని పేర్కొన్నారు. వాల్‌మార్ట్ అధినేత మెక్‌మిలన్ కొన్నాళ్ల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా భారత్‌లో ఇ-కామర్స్ కంపెనీలకు ప్రభుత్వం విధించిన నిబంధనలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. భారత్‌లో ఫ్లిప్‌కార్ట్ యాజమాన్యం వాల్‌మార్ట్ చేతిలో ఉన్న విషయం తెలి సిందే. భారత్‌లో ప్రైస్‌ఓపెన్ విధానం అమలు చేయాలని ఒత్తిడి చేస్తోంది. దీంతో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలు దేశీయ రిటైల్ దిగ్గజమైన రిలయన్స్‌తో పోటీపడాలని బలంగా భావిస్తున్నారు. భారత్‌లో విదేశీ ఇ-కామర్స్ సంస్థలు కేవలం ఇతరులు తయారు చేసిన వస్తువులను కస్టమర్లకు విక్రయించడా నికే వినియోగించాలన్న నిబంధన ఉంది. అదే భారత్‌కు చెందిన కంపెనీలు తయారుచేసిన వస్తువులు సొంత ప్లాట్‌ఫామ్‌ల్లో విక్రయించుకొనే అవకాశం ఉంది. దీనిని టారీఫేతర అడ్డంకిగా అమెరికా ఆరోపిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పరిమితిని కూడా ఇలానేపోలుస్తుంది. 2006 నుంచి భారత్ దేశీయ మార్కెట్లను తమ కంపెనీలకు తెరిపించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. కానీ, దీనికి తీవ్ర ప్రతిఘటనను ఎదు ర్కొంటోంది. ఇక దీనికితోడు భారత్‌లోని విదేశీ ఇ- కామర్స్ వేదికలు తరచూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ తనిఖీలకు లక్ష్యంగా మారుతున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి.

## మైనర్లకు ఆర్‌బిఐ గుడ్‌న్యూస్..




**ముంబై, ఏప్రిల్ 22:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని అన్ని బ్యాంకులకు ఒక ముఖ్యమైన ఆర్డర్ జారీ చేసింది. దీంతో ఇప్పుడు 10 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు సొంతంగా సేవింగ్స్ అకౌంట్ అండ్ ఫిక్స్డ్ డిపాజిట్‌ను ఓపెన్ చేయవచ్చు అలాగే అతను/ఆమె తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి సహాయం లేకుండానే అకౌంట్ స్వయంగా మెయింటేన్ చేయవచ్చు. ఇంతకుముందు పిల్లలకి ఇలాంటి అకౌంట్ తెరవడానికి తల్లిదండ్రులు, చట్టపరమైన సంరక్షకుడు అవసరం, కానీ ఇప్పుడు 10 సంవత్సరాల వయస్సు తర్వాత సొంతంగా బ్యాంకుల్లో అకౌంట్ ఇంకా ఎఫ్డీలు తీసుకోవచ్చు. దీనికి సంబంధించి అన్ని వాణిజ్య బ్యాంకులు అలాగే సహకార బ్యాంకులకు ఒక సర్క్యులర్ జారీ చేయడం ద్వారా ఆర్‌బిఐ ఈ సమాచారాన్ని అందించింది. ఏ వయసు వారైనా తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ద్వారా అకౌంట్ తెరవవచ్చని, కానీ 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే వాళ్లే స్వయంగా అకౌంట్ ఓపెన్ చేయవచ్చని అందులో పేర్కొంది. అంతేకాదు అతను/ఆమె తల్లిని సంరక్షకురాలిగా చేయడం ద్వారా కూడా అకౌంట్ తెరవవచ్చు. పిల్లల వయస్సు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే అతను/ఆమె సొంతంగా సేవింగ్స్ ఇంకా టర్మ్ డిపాజిట్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు, నిర్వహించవచ్చు. ..అలాగే పిల్లలు ఎంత డబ్బు జమ చేయాలో, ఎంత వరకు విత్ డ్రా చేసుకోవచ్చో బ్యాంకులు నిర్ణయిస్తాయి. ఇదంతా బ్యాంకు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానంపై ఆధారపడి ఉంటుంది. ఈ మైనర్లకు 18 సంవత్సరాలు నిండిన తరువాత బ్యాంకు మళ్ళీ అతను/ఆమె నుండి కొత్తగా సంతకం అండ్ అకౌంట్ మెయింటెనెన్స్ పద్ధతిని తీసుకుంటుంది. పిల్లలకు ఇంటర్నెట్ బ్యాంకింగ్, తిగిలీ/డెబిట్ కార్డ్, చెక్ బుక్ వంటి సౌకర్యాలు ఇవ్వాలా వద్దా అనేది బ్యాంకులు సొంతంగా నిర్ణయించుకోవచ్చు.

## మహీంద్రా ఆటోకు కొత్త చీఫ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** మహీంద్రా ఆటో తన కొత్త అధ్యక్షుడిగా ఆర్ వేలుసామిని నియమిస్తున్నట్లు ప్రకటిం చింది. ప్రస్తుతం ఆటోమోటివ్ టెక్నాలజీ అండ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడిగా ఉన్న వేలుసామి, వీజయ్ నక్రా స్థానంలో తన కొత్త పదవిని చేపడతారు. 1996లో మహీంద్రా అండ్ మహీంద్రాలో చేరిన వేలుసామి, వివిధ స్థాయిలలో కీలక పదవులను చేపట్టారు. ఐసిఇ వాహ నాలు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కూడా ఆయన ప్రధాన పాత్ర పోషిం చారు. మహీంద్రా ఆటో అధ్యక్షుడిగా వేలుసామి లాభ,నష్టాలు, డెలివరీతో సహా కంపెనీ ఆటోమో టివ్ కార్యకలాపాలకు పూర్తి బాధ్యత ఉంటుంది. వ్యవసాయ పరికరాల రంగానికి ప్రస్తుత అధ్యక్షుడు హేమంత్ సిక్కాను దాని బోర్డు మహీంద్రా లాజి స్టిక్స్ లిమిటెడ్ మేనే జింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒగా నియమించింది. మునుపటి సిఇఒ రామ్ స్వామినాథన్ పదవీ విరమణ చేసి కొత్త వృత్తిపరమైన అవకాశాలను అన్వేషిస్తున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14